Issued on 17-10-1957

VOL. V
No. 7



25th July, 1957
(Thursday)

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Part II—PROCEEDINGS OTHER THAN QUESTIONS AND ANSWERS

CONTENTS

NOTE: *At the commencement of the speech denotes confirmation from the Member not received in time.

PRINTED BY AJANTA PRINTERS, SECUNDERABAD
FOR THE DIRECTOR, GOVERNMENT PRINTING PRESS
ANDHRA PRADESH, HYDERABAD.

1957

There shall be no debate on such a statement at the time it is made."

POSTPONEMENT OF 'JAMABANDI' WORK FOR 1366 F.

మిస్టర్ స్పీకర్: శ్రీ యం. రాజేశ్వరరావుగారు 74 వ రూలు క్రింద ఒక మోషన్ తెచ్చారు. దాని పాఠమిది.

"I beg to draw the attention of the hon. Minister for Land Revenue to a matter of urgent public importance, namely, postponement of 'Jamabandi' work for 1366 Fasli in several taluks in the Andhra areas of the State as a result of resignation or dismissal of, or refusal to work by a number of Village Officers in the said taluks as appearing from the Press Reports during the last four or five days, arising out of their demand for enhanced emoluments; and the concern of the House as also that of the public over the situation created thereby."

దీనిని గురించి రెవిన్యూమినిస్టరుగారిని స్టేటుమెంటు చేయవలసిందని కోరుతున్నాను.

రివిన్యూ మంత్రి (శ్రీ కె. వెంకటరావు): గౌరవసభ్యులు తమయొక్క తీర్మానములో వ్రాసిన కారణములచేత యీ జమాబందీ పోస్ట్‌పోను కాలేదు. జరిగినటువంటి విషయమిది. గవర్నమెంటువారు రెండు కారణములచేత యీజమాబందీని పోస్ట్‌పోను చేయవలసిందని ఇదివరకే ఆర్డర్లు వేశారు. ఆ కారణము లివి: 1. కొన్ని ఫారములు గ్రామఉద్యోగులకు సకాలములో సప్లయి కాక పోవడము, 2. క్రొత్తగా పన్నులు వేయడంవల్ల ఎకౌంట్సులో కావలసినటువంటి మార్పులు సకాలంలో జరుగకపోవడం. ఈ రెండుకారణములవల్ల జమాబందీని జులై నెలాఖరువరకు పోస్టుపోను చేయవలసిందని కలక్టర్లకు యిదివరకే ఆదేశ మిచ్చాము. అందువలన వారుచెప్పిన కారణాలు సరయినవి కావు. నిర్ణయింప బడిన ప్రకారము జులై నెలాఖరుకు జమాబందీలు జరుగవలసిఉన్నది. కాని యిప్పటికి వచ్చినటువంటి సంజాయిషీ ప్రకారం కొన్నిచోట్ల జమాబందీ జరుగు తున్నది. కొన్నిచోట్ల జరగడంలేదు. ప్రస్తుతం అనిర్ణయంగా ఉన్నదని చెప్ప వలసివస్తున్నది. కొన్నిచోట్ల గ్రామ ఉద్యోగస్థులు జమాబందికి వెళ్ళలేదు. మాకు వచ్చిన ఇన్‌ఫర్మేషను ప్రకారం ఎక్కడా కూడా మొత్తముగా వెళ్ళనటు వంటి ప్రదేశములేదు. కొన్నిచోట్ల జమాబంది పూర్తయినది. కొన్నిచోట్ల ప్రస్తుతం అమలు జరుగుతున్నది. ఇది రాష్ట్రములో ఉన్న పరిస్థితి. జులై నెల ఆఖరు అయేదాకా అసలు జమాబంది పూర్తయినదా, లేదా, ఎక్కడ పూర్తి యినది? ఎక్కడ పూర్తికాలేదు అనేటటువంటి విషయం పూర్తిగా నిర్ణయించ

డానికి వీలుండదు. 30-6-57 తేదీన నెల్లూరులో సమావేశమైన గ్రామోద్యోగులు రెండు నిర్ణయాలు తీసుకొన్నారు. జమాబందీకి వెళ్ళవద్దని, వారికి వేతనాలు తాత్కాలికంగా వృద్ధిచేయకపోతే జులై నెలాఖరుకు రాజీనామాలు యివ్వవలసినదని వారు నిర్ణయాలు తీసుకొన్నారు. నేను మొన్న మాట్లాడినప్పుడు ఇప్పుడున్న శాలరీస్ గురించి, ఎలవెన్సులను గురించి మనవిచేసినాను. అవి వారికి అందచేయబడుతున్నాయి. ఎలవెన్సులను గురించి మొన్న వివరాలు చెప్పలేదు. ఆ ఎలవెన్సులు ఇవి :

"Educational concessions as in the case of non-gazetted officers, i.e. full-fee concession upto and inclusive of Form III, and half-fee concession from Form IV to Form VI.

(2) Medical concessions as in the case of non-gazetted officers, namely, free medical aid when admitted to Government medical institutions, including free accommodation, nursing and medical advice, free X-Ray treatment and free surgical treatment as also exemption from payment of diet charges and the entire cost of special and expensive drugs administered to them."

వీటిని ఎంతవరకు వారు ఉపయోగించుకొన్నారు, ఎంత ఉపకారము వీటన్నిటివల్ల జరిగినది అనేవిషయమునుగూర్చి విలేజ్ఆఫీసర్సు దగ్గరనుంచే స్టేట్‌మెంట్సు తెచ్చుకొని రాష్ట్రము మొత్తంమీద సంజాయిషీ పంపించవలసినదని - ఇంకొకరకంగా తెలుసుకొనడం కష్టంకనుక - ఒకఆర్డర్ కూడా వెళ్ళినది. ఇంకొకవిషయం యీ సందర్భంలో నేను మనవిచేయదలచుకున్నాను. తెలంగాణాలో ఉన్నటువంటి గ్రామోద్యోగస్థులకు ఇటువంటి సౌకర్యాలులేవు. జీతములవిషయమై వారు శాంతముగా రిజల్యూషన్సును పాస్ చేశారు, ప్రభుత్వానికి తెలియపరచారు. ఇటువంటి పద్ధతిమీద వారు వ్యవహారము చేస్తున్నందుకు ప్రథమ పారితోషికంగా ప్రభుత్వంవారుఇక్కడలేనటువంటి మెడికల్, ఎడ్యుకేషనల్ కన్సెషన్సును తెలంగాణాలో ఉన్నటువంటి ఉద్యోగస్తులకు తర్వలో ఇచ్చేటటువంటి విషయమై ప్రభుత్వము ఆలోచన చేయబోతున్నది. తరువాత ఇంకొకపనికూడా చేయవలసివచ్చినది. ఎప్పుడైతే వారు నెల్లూరులో తీర్మానము చేశారో, పత్రికలలో మేము రాజీనామాలు ఇస్తామని బెదిరింపులు, జమాబందీలకు వెళ్ళమని బెదిరింపులు చేయడంవల్ల ప్రభుత్వంవారు కలెక్టర్లందరకూ కూడా ఉత్తరువులిచ్చారు. అలాంటిపనికనుక ఎవరైనాచేస్తే ఇప్పుడున్నటివంటి న్యాయశాస్త్రంప్రకారం వారిమీద తగుచర్య తీసుకొనవలసినదనిన్నీ, ఎవరైతే జమాబందికి రారో వారిని డిస్మిస్ చేయవలసిందనిన్నీ, ఎవరైతే రాజీనామాలిస్తారో వాటిని అంగీకరించవలసినదనిన్నీ

ప్రభుత్వం ఇదివరకే ఉత్తర్వులు జారీచేసినది. ఇంతవరకు ప్రభుత్వానికి వచ్చిన సంజాయిషీ ప్రకారం ఒక విజయవాడ తాలూకాలో మాత్రమే ఇంతవరకు డిస్మిసల్సు జరిగాయి. కొన్నిచోట్ల జమాబందీకి రానివాళ్ళకు నోటీసులివ్వడం వగైరా చర్యలు జరుగుతున్నాయి. ఈ సందర్భంలో ఒక సంగతికూడా గుర్తులో పెట్టుకోవలసియున్నది. విలేజ్ ఆఫీసర్సు ఆక్టుక్రింద ఎవరైనా ఉద్యోగస్తులను డిస్మిస్‌చేస్తే వారు మొట్టమొదట కలక్టరుకు, రెండవతడవ బోర్డుఆఫ్ రెవిన్యూకు అపీలు చేసుకోచ్చు, బోర్డు ఆఫ్ రెవిన్యూ ఇచ్చిన తీర్పు తుదినిర్ణయం. ప్రభుత్వానికి కూడా అపీలు లేదు. కోర్టుకు వెళ్లే అవకాశంలేదు. కాని రాజీనామా ఇచ్చినవారు స్వయముగా ఇచ్చినవారు గనుక దానికి తగు చర్యలేదు. రాజీనామా ఇచ్చిన రోజునుంచి అది అమలులోకి వస్తుంది. అందువల్ల వారియొక్క స్థానాలలో ఇంకొకరిని ఏర్పాటు చేయవలసినటువంటి అవసరం ఏర్పడుతున్నది. యీ పరిస్థితిలో ఇంకా ఎక్కువ మార్పులు రాకపోయినట్లయితే, జులై నెలాఖరుకు పరిస్థితులు యీ రకంగానే ఉన్నట్లయితే క్రమశిక్షణకు విరుద్ధంగా ఎవరైనా విలేజ్‌ఆఫీసర్సు ఉన్నట్లయితే ప్రభుత్వం ఆ సందర్భాన్ని ఎదుర్కొనడానికి సంసిద్ధముగా ఉన్నదని మనవిచేస్తున్నాను. నిన్ననే నోటీసిచ్చాము. ఆ నోటీసు ప్రకారం 1942వ సం. లో గవర్నమెంటు విలేజాఫీసర్సు ఎసోసియేషనుకు ఇచ్చిన రికగ్నిషను కాన్సిలు చేయబడింది. వారికి నోటీసివ్వడం జరిగింది. ఎక్కడైనా కాళీలు ఏర్పడినట్లయితే ఇంకొకరిని ఆ ఉద్యోగములలో ఏర్పాటు చేయడానికి ఇప్పటికి వచ్చిన రిపోర్టులవల్ల చాలమంది సిద్ధంగాఉన్నట్లు తెలుస్తున్నది. మా దగ్గర జనమున్నారు. మీ అనుజ్ఞ ఇచ్చినట్లయితే వాటిలో క్రొత్తవారిని ఏర్పాటు చేసి మేము జమాబందీ చేసుకుంటామని కలెక్టర్లు వ్రాస్తున్నారు. దానిపైకూడా ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. ఇంకొక విషయంకూడా మనవి చేస్తున్నాను. ఇంకా తీవ్రమయిన పరిస్థితివచ్చి ప్రభుత్వంయొక్క కార్యకలపాలకు అడ్డుతగిలి ఎమర్జెన్సీ ఏర్పడినట్లయితే గవర్నమెంటువారికి రాజ్యాంగ చట్టము క్రిందున్నటువంటి పూర్ణమైన అధికారాలను వినియోగించుకుని దానికి తగినటునంటి శాసనము తీసుకువచ్చి తమముందర సకాలములో పెట్టవలసిన అవసరమున్నట్లయితే శాసనసభవారు ఆమోదంతో ఆక్టును ఎమండు చేయడానికికూడా ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని మనవిచేస్తున్నాను. మొట్టమొదటినుంచి ప్రభుత్వం యీ విషయంలో ఉదాసీనత వహించలేదు. ఎదో రకంగా యీ సమస్యను పరిష్కారం చేద్దామని ఎంత ఆదుర్దా చూపినా కొంతమంది అరాజక శక్తులయొక్క ప్రోత్సాహంవల్ల చాలవరకు ఈ సంగతులు తెలియనటువంటి గ్రామోద్యోగులు కొంతమంది దీనిలో పాల్గొంటున్నట్లు తెలుస్తున్నది. అదిచిన్నవారు చేస్తున్నప్పటికి వయసు వచ్చినవారు అనుభవ

మున్నవారు, దేశంలో రాజ్యాంగం ఎలానడుస్తున్నదో తెలిసినట్టివారు, బుద్ధి పూర్వకంగాచేసే ఇటువంటి చర్యలపై ఎవరికి సానుభూతుండవలసిన అవసరం లేదు. రాజ్యాంగం నడవాలి. పరిపాలన నడవాలి. గ్రామోద్యోగులుతమయొక్క విధ్యుక్తధర్మాలను నెరవేరుస్తూ వారికున్న కష్టాలను చెప్పుకోవాలెగాని ప్రభుత్వముయొక్క విధానానికి, పరిపాలనకు అడ్డువచ్చేటటువంటిరీతిగా ఉన్నట్లయితే ఈ రాజ్యాంగం ఎన్నాళ్లోసాగదు. అట్టివారిపై ప్రభుత్వం సానుభూతిచూపదు. ప్రభుత్వంకు ఉన్నటువంటి సర్వశక్తిని, అధికారాన్ని వినియోగించి ఈ రాజ్యంలో ప్రభుత్వంయొక్క పరిపాలన కొనసాగి తీరవలెనని చూస్తుంది.

వాళ్ళకు కష్టాలు ఉన్నాయనేసంగతి తెలుసును. నేను మొన్ననే ఈ విషయం గురించి మనవిచేశాను. ఆ కష్టాలను గురించి మనం ఆలోచించవలసి యున్నది. దాన్ని గురించి ఆలోచిస్తామని వారికి మాట ఇచ్చాము. ఆ మాట ప్రకారం ప్రభుత్వము ఒక కమిటీని నిర్ణయించి, వారికి కొన్ని విషయాలు సూచించి రెండు నెలలలోపుగా విచారణ పూర్తిచేసి తీసుకోవలసిన చర్య తీసుకొంటామని నేను వారికి జూన్ 3వ తారీఖునే చెప్పాను. ఊరికే రెండు నెలలు పోగొట్టారు. ఇప్పుడు ఈ కమిటీ అమలులోకి వచ్చినప్పటినుంచి రెండు నెలల లోపుగా సమగ్రమైన విచారణ చేస్తామని మనవి చేస్తున్నాను. ఇప్పుడు ప్రభుత్వమువారు ఏ references, తోటి ఒక కమిటీవేశారో, అవి చదువుతాను.

Terms of reference :

" 1. To examine the present system of Revenue Administration at the village level and to suggest measures for simplification of various accounts and registers required to be maintained by village officers, and of their correspondence with the higher revenue authorities with a view to lighten their work-load ;

2. To examine the present pattern and scales of village establishment in regard to various classes of village officers and village servants and recommend how best they could be reorganised, having due regard to changes and improvements recommended under item (1) above ;

3. To consider the present methods of recruitment of the various classes of village officers and village servants and their conditions of service and suggest measures for their reform ;

4. To examine the adequacy of the present emoluments and allowances drawn by the various classes of village officers and village servants and recommend to what extent, if any, they would require revision, having regard to the changes in the revenue administration as may be recommended under the above items."

ఈ కమిటీలో ఈ క్రింద పేర్కొనబడినవారు ఉన్నారు :

Sri K. Anantharaman, I. C. S., Member, Board of Revenue.	Chairman
Sri Gottipati Brahmayya, Krishna District, M.L.A.	Member
Sri L. Lakshman Dass, M.L.A.	,,
Sri Kalluru Subba Rao, M.L.A.	,,
Sri Y. Tirupathi Reddi, Village Munsiff, Yadavada, President, Village Officers Association, Kurnool.	,,
Sri Brahmaraju Lakshminarayana Murthi, President, Kurnams Association, Ballipadu, West Godavari Dirstrict.	,,
Sri G. Ramamurthi, Assistant Secretary, Board of Revenue. వీరు దీనికి కార్యదర్శిగాను, మెంబరుగాను ఉంటారు.)	

ఎప్పుడైన గనుక ఏదైనా emergency ఏర్పడి చెప్పవలసిన విషయం ఏమైనా ఉంటే నా అంతట నేనే చెప్పుతాను.

Mr. Speaker : Let us proceed to the next item on the agenda.

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

Notification issued in G. O. Ms. No. 1484 *L.A. dated* 23-10-'56

The Minister for Local Administration (Sri K. Brahmananda Reddi) : Sir, I beg to lay on the Table of the House, under sub-section (3) of section 3-A of the Madras District Boards Act, 1920 (Madras Act XIV of 1920), a copy of the notification issued in G. O. Ms. No. 1484 L.A. dated 23-10-1956.

Mr. Speaker : Papers laid on the Table of the House.

BUSINESS OF THE HOUSE

శ్రీ కె. ఎల్. నరసింహారావు (ఎల్లందు-జనరల్) : అధ్యక్షా, నాదొక adjournment motion ఉండాలి.

మిస్టర్ స్పీకర్ : వచ్చినవి వస్తాయి. High court లో ఒక లాయరు గారు లేచి అన్నారట "ఏమండీ, మూడురోజులైంది నేను petition ఇచ్చి, it has not seen the light of the day" అని. అందుకు జడ్జిగారు జవాబు ఇస్తూ "నీవు senior member గనుక comtempt of court క్రింద దీనిని తీసుకో లేదు నేను. ఊరుకో అట్లా అడగకూడదు. High court లో వచ్చేవి వస్తాయి".

అని అన్నారట. అట్లాగె మనంకూడ ఒక convention పెట్టుకొన్నాము. వచ్చినవన్నీ నేను చూస్తాను. అందుచేత సభ్యులు నాదిరాలేదు, నాదిరాలేదు అని అనకుండా వుండవలెనని కోరుతున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) : ఈ Table మీద పెట్టిన notification లో "Draksharamam Municipality, West Godavari" అని ఉన్నది. ద్రాక్షారామం West Godavari లో ఉన్నదా అండి ?

మిస్టర్ స్పీకర్ : కాదు, East Godavari అని ఉండాలి. అది పొరపాటుగా పడింది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అవునండి. అది East Godavari District లో ఉంది. Notification body లో సరిగ్గానే వున్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : మంత్రిగారు Table మీద పెట్టినటువంటి G. O. 23 October 1956 న అచ్చు అయింది. ఇప్పుడు మనము తొమ్మిదినెలల తరువాత ఉన్నాము. ఈలోగా శాసనసభ సమావేశము కాకపోతే అడగడానికి అవకాశం లేదు. గనుక 'G. O. లో ఎప్పుడో పెట్టాము' అనేది ప్రధానంకాదు. ఎప్పుడో Secretariat లో జ్ఞాపకం వచ్చినప్పుడు శాసనసభలో పెట్టడము, లేకపోతే ఊరుకోవడం జరుగుతుంది. కనుక దీనివిషయంలో తమరు కాస్త ఆలోచించి తగినఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : వీలైనంతవరకు next meeting పెడితే శాసనసభ్యులకు ఎక్కువ సహాయంగా ఉంటుంది. గనుక ఆ విధంగా చేయవలెనని మంత్రులకు మనవిచేస్తున్నాను.

BUDGET — DEMANDS FOR GRANTS

DEMAND No. XXIV - Welfare of Scheduled Tribes, Castes, etc., — Rs. 2,19,81,600

DEMAND No. XXV - Other Miscellaneous Departments — Rs. 93,24,700

Sri D. Gopal Rao (Jaggampeta): Mr. Speaker, Sir, Tribal Welfare is inter-connected with the Forests and as such, it is but necessary that I should draw my references to the administration of forests also, when we talk about the welfare of the Tribes. If we really want to consider the welfare of Tribal people, it is but necessary that persons with missionary spirit should be on the spot to get these things going, but not wait for later days for sanction. The

result is the Tribal people are such shy and timid people that they do not have any faith in promises that are being held out for sanctions that are to come. If we really want to enlist the confidence of the Tribal people, it is but necessary that a person with full sanctions, with a team of self-less workers should be on the spot and be able to give the benefits to them. I will tell you one instance. If the tribesmen want a co-operative society, probably, the Deputy Registrar will be approached and the Deputy Registrar, in turn, will write to the Registrar and obtain the Registrar's sanction, and by that time months and months elapse and the faith of the tribesmen, who are naturally timid, is shaken up. Our object is that the Plan that has been before us should be a success. It is our ambition to see that the entire hill-tribes are benefited by this. I would request the Government to call a halt somewhere and just make four villages self-sufficient. From that the neighbouring villages will take a lesson and more work can be turned out.

Here, I cannot but mention that the agriculture is also inter - connected with the welfare of these tribesmen. As such small rivulets which are just flowing and going abegging and the waters of which are not used anywhere are finding their place into the sea. All these small rivulets should be just dammed, and under it lots of Grow More Food Schemes can really be undertaken. I am just referring to one instance of Addathigala. There is a valley called Bobbilivari valley.

If that stream that is flowing between the two hillocks is utilized by constructing a bund - it may cost the Government about Rs. 50,000 or Rs. 60,000, the food production will increase by not less than 6000 bags in the first year and more than 12,000 bags in the next and following years. So, Sir, these small investments would certainly create a lot of faith in the hillsmen and by more contact the hillsmen may become plains-men and it will be to their benefit. Hillsmen by nature are timid and they would not like to associate with the plainsmen because of old methods of cultivation, etc. All these things can certainly be minimised if there is inter-mixture between tribesmen and plains-men.

Then, Sir, I have seen many places where the highest officials visited some of the reserved areas, and invariably the highest official was the Forester or the Forest Guard or the Revenue Inspector. If we really want to know the welfare of these tribesmen and get to know their habits, we must live with them ; we must have a man of missionary zeal who would sanction schemes and do the works on the spot so that the tribes-men could have more faith in the governmental operations. We have ambitious schemes, and unless the contractor as well as the highest official of the Government inculcate in them that he is a part of the missionary work that we are doing, these

schemes can never be a success. We have been seeing what colossal money has been wasted in the formation of the so-called roads; and very often extra grants also are sanctioned simply because the road works have got to be done in the forests and hills and in that name more money is spent. I am sorry to make this remark. We have before us a very good report of Mr. Malayappan and I wonder how many of us have read that report; it is an exhaustive report written by a team of experts who had studied the problems of tribesmen from every angle and seen their difficulties also. I do not think that report has at least been discussed or placed before this House. If even copies are circulated, I am sure it will be a great benefit to those who would like to play their part in the uplift of hill tribes. Sir, in this connection I cannot but mention one instance. We are doing so much in the name of education, and most of these Koya boys and others are begging in the streets of Kakinada and they are not able to get a place where they could stay and live. The other day I happened to come across two intelligent boys brought by the Deputy Registrar of Kakinada—

Sri M. Pallam Raju (Kakinada): I question the statement of the hon. Member that they are begging in the streets of Kakinada, because in Kakinada there are choultries and about 250 students are housed in them.

Sri D. Gopala Rao: Which choultry, I would like to know?

Sri M. Pallam Raju: There are about 8 choultries in all in Kakinada and about 250 students are provided there.

Sri D. Gopala Rao: Sir, I do not want to challenge the statement made by my hon. Friend.

But, I had to come to the rescue of these boys and it was at the instance of the Deputy Registrar that I provided lodging and boarding to these boys, and my friend can verify. And that is beside the point.

These boys who are very intelligent can certainly be put in the proper atmosphere; and unless some plainsmen also more or less adopt these boys when, once in a way or so, they could go round and visit the families and get to know more, real uplift of tribesmen may not be possible.

Then, Sir, many cattle farms are being started and there is one at Chintapalli; the objective is very laudable, in that we bring in better breed to acclimatise in those areas and see that the cattle wealth of these places is developed. But, if one were really to see the condition in which these animals came and the condition in which

they are now, in spite of the natural grass that is plentily available in those areas, one will be surprised to see that they are a source of menace to others. Sir, my idea in saying all these is not to just criticise, but to give constructive ideas so that with the help of the people and with the co-operation and co-ordination of Government help we can do quite a lot for the uplift of the tribesmen. I would therefore strongly suggest that instead of spreading our uplift programmes all over the place, it is much better we take some key villages and improve them in all respects so that they may serve as examples to others. Only then we will be able to make the tribesmen to cast off their natural timidity and fear. Thank you, Sir.

Sri P. Anthony Reddy (Anantapur): Mr. Speaker, Sir, I feel that any amount of money spent on social welfare in our country can never be adequate. Therefore, our Harijan Members who were rather dis-satisfied with the inadequate provision in the budget under this Demand are really justified. Sir, in our country social problems are many and priority goes for Harijan and Girijan uplift and it is followed by the uplift of all backward classes; then comes the problem of child-delinquents, destitute women and the beggar problem. But, today, Sir, I wish to talk only on the first point, i. e. Harijan and Girijan problem.

In our country, the great curse, as the Father of our Nation, Gandhiji said, is untouchability. Sir, untouchability is something which is abhorrent to human nature itself. We rather touch a dog or donkey, but we, people, feel that to touch a human-being like ourselves is something not be done. If a man touches a Harijan - mala or madiga, he feels he is tainted and to wash away that taint he must go home and have a good wash. Such a custom has never existed anywhere in the world, nor at any time in the history of the world. Therefore, we must do something to abolish this untouchability. Unfortunately, right persons are not taken to do this work; a person who has to do social work must be one who is fully convinced of the social evil and who is determined to do something to root out that evil. If we just see the persons that are recruited by the Social Welfare Department, we find that no consideration is given to their social ideals or social background. People are taken at random, probably by a Collector of a district who may be a very orthodox person; and only such people are asked to look after the welfare of Harijans and Girijans and so on. Do we think, Sir, that people who have no convictions of their own and who probably have no ideals of their own, will do real justice to this social problem? Therefore, Sir, I would advise our Minister for Social Welfare to consider that hereafter at least, when persons are recruited - whether as Inspectors or District Social Welfare Officers, people with proper social convictions and right type of persons are selected to do this important work of social welfare.

Another important thing I would like to point out to the Government is that any work of social uplift should also include the economic uplift of the downtrodden castes. For instance, there are Harijans and Girijans; I do not know much about Girijans; Harijans are very poor, and if they are really in the lower rungs of our social order, it is because of their poverty. No doubt, the Government are taking the right step in giving all educational facilities to these people. But I feel that is not enough, because by giving educational facilities we are only tackling a fringe of the problem. If this untouchability and other social evils should disappear, the earning capacity of the Harijans should be improved. In that connection, I fear the Government are not tackling the problem in the right method. For instance, the Government may give some grants for construction of houses etc. But these things will not help to raise their social status. If anything should be done to them, the Government must see that their earning capacity is increased. Once the earning capacity is increased, they will be independent of other castes. Then probably it may lead to the abolition of untouchability in our country.

Another thing that is being done by the department is 'separatism'— separatism in the matter of hostels, houses or huts, and so on. Separate hostels for Harijans will not solve the problem of untouchability, but rather it will encourage or recognise this untouchability. What the Government should do is: they must start hostels for boys of all castes—castes and non-castes; and the Government may fix 50 or 60 percent for Harijan boys, 20 or 25 per cent for Backward Classes and 10 or 15 per cent for other castes. If such hostels are started, I am sure the stinge or some sort of disgust that goes with Harijan boys, will disappear and it will ultimately lead to the abolition of untouchability. In this connection, I may bring to the notice of the Government that Mission Schools in the State admit boys of all castes; without any restriction of caste or creed, they admit Harijans, Backward Classes pupils and also caste pupils; and all are treated equally without any distinction. That is what our friend Shri Kalluru Subba Rao is doing in his Sevamandir at Hindupur; the same principle is adopted there; Harijans, Mohamadens, Christians, Brahmins—all are admitted and all are treated in the same way. After a few months, the Brahmin and Harijan boys do not think that they belong to different castes, they feel they are one and the same. If this principle is adopted in the hostels started by the Government, especially by the Social Welfare Department, I am sure the Government will be taking the right step for abolishing untouchability.

I would also like to bring to the notice of Government that people are suddenly changing their caste in order to become eligible for the preference shown to backward classes. For example, a *kapu* is a forward class man, but if he says he is a *kondakapu* immediately

he becomes a backward class man ; Baliga community is a forward class, but if anyone says that he is *Ediga baliga,* he becomes eligible for all the concessions; the same is the case in regard to Brahmins and Viswa-brahmins or Nayee-brahmins. This is only making the people misuse their rights ; the Government must completely overhaul this Backward Classes List in order to ensure that such mistakes are avoided hereafter.

Lastly, Sir, I would like to draw the attention of the Government to a very important concession made by the previous Andhra Government. When I was a Member of the Andhra Assembly, I had represented to the Chief Minister, the Deputy Chief Minister and the Governor that the treatment meted out to Harijan Christians was not proper. A *mala* or *madiga* may become a Christian and according to law immediately he is treated as *non-untouchable.* But actually he is not a touchable; he lives in the Harijan cheri and intermarries with Harijans, but still he is deprived of the concessions that are being given to the Hindu Harijans. Dr. Gopala Reddi when he was President of the Andhra Pradesh Congress Committee visited various vIllages in Guntur and Krishna districts, and he actually found that the distinction between Christian mala and Non-Christian Hindu mala was nil ; he saw with his own eyes that a Christian mala will not take water from a Christian madiga well, just as Hindu malas and madigas do. Having realised this fact, when the Backward Classes Commission visited Andhra under the chairmanship of Shri Kakasaheb Kalelkar, he was one of those who represented the case of the Hariljan Christians to the Commission and requested that they should be treated, at least for the purpose of Government aid, on a par with Hindu Harijans ; and true to his own conviction, just as a preacher should practise his own preaching, Dr. Gopala Reddy, when he was Minister for Education as well as Chief Ministsr of the Andhra State, on the advice of the then Deputy Chief Minister Sri N. Sanjeeva Reddi, did something to extend educational concessions to Harijan Christians also. Now, I implore on the Hon. Minister for Social Welfare that he should extend the same privileges to Harijan Christians living in Telangana also. In Telangana area, Harijan Christians are not treated on a par with Hindu Harijans. I request the Hon. Minister for Social Welfare to extend the same privilege to Harijan Christians in Telangana area also and that from the current year itself. Thank you, Sir.

Srimati Masooma Begum (Pathargatti) : Mr. Speaker, Sir, political consciousness and enthusiasm to improve social conditions in the State have to a great extent helped in the programme of social service organisation. Education, health, care of children - all fall under the category of social service and for a Welfare State these are very imortant. Our Government has recognised the importance of

social service in the implementation of our Five-Year Plans which embody the hopes and aspirations of the nation and the success of which depends not only on every social service organisation, but also on every social service worker. No Government can function, or for that matter no social service organisation can function, unless each worker has a sense of civic duty and performs it with efficiency. The spirit of social service and sense of civic duty is an important factor in the implementation of any plan. In the past, social service had very little to do with the administration of the State, but it is not so now. The Central Government has created an autonomous Board known as the Central Social Welfare Board with a view to help social organisations with funds and to help the Government to implement its plans. Among the Asian countries, India and Japan are the only two countries which are fortunate to have these Welfare Boards for Women and Children. One hon. Lady Member has laid stress on equal pay for equal work and I fully support her statement. The Indian Consititution has given equal rights to women - but, I am afraid man-made laws are easily flexible, and women are denied some of the rights that they should have. I am sure, if equal rights and equal opportunities and responsibilities are given to them, women can fulfil their duties better and more conscienciously than men. And I would like to quote here what Gandhiji had said :

> "Woman is the companion of man gifted with equal mental capacity; she has a right to participate in the very minute details of all activities of man and she has an equal right of freedom."

Sir, I would also like to say a word about the complaint made against Gramsevikas. An hon. Lady Member has said that Organisers boss over the Gramsevikas. Gramsevikas are meant to work in the villages and in the centres while the Organisers are the supervisory staff and they are not paid workers.

Gramsevikas are paid and as such they have a certain duty to perform; but some times they resent the supervision of the Organisers. Unless the Organisers and the Gramsevikas work in harmony, no work would be done efficiently.

Now, if I may say, Sir, lastly a word about Harijans, there is no barrier and no caste restrictions. Government is doing everything to raise their standard and is doing everything in their power for these people. You have been guided by an able young Minister; you are in the prime of your struggle; you should try to deserve and earn posts and not take them as granted. Education alone will help to remove all barriers and it must be admitted that all facilities in this direction have been provided. If there has been any wastage, the

responsibility for it rests not only on the Department but on every individual. To inculcate a sense of civic duty should be our aim so as to build up a perfect State.

One point that an hon. member has just raised is about the beggar problem of the State. I would like the hon. Minister to take this up seriously in the next Five-Year Plan. The beggar problem has been a menace and we have been trying to eradicate it; but I am afraid no constructive work has so far been done although we have passed five years of the First Five-Year Plan. I hope, the hon. Minister will see that during the next Five Year Plan something really constructive is done to eradicate this evil.

Thank you, Sir.

**Smt. Kusum Gajapathi Raju (Gajapathinagaram - General)* : Mr. Speaker, Sir' "Imitation", it is said, is the sincerest form of flattery and, I think, the Andhra Govenment must be among the sincerest admirers of the United States, State Department. The Andhra Government in its relations with the Scheduled Tribes adopts the same kind of superior condescension indulged in by the State Department people with the under-developed countries.

The Congress Government here would like to export its culture to these Scheduled Tribes. Out of the 66 lakhs or thereabouts sanctioned or proposed in this Budget for the development and welfare of Scheduled Tribes and other backward classes, the major part of it is spent on the salaries of the various officials concerned. These officials are supposed to export the civilisation in general to the Tribes and the civilisation takes the form of petty officials and contractors, a kind of privileged class, among the Scheduled Tribes, and the destruction of their time-honoured, great, sound, healthy, democratic traditions. The culture exported to these people is of a rather unique kind. Casteism and regionalism seem to be the mainstay of the political attitude of our Government here. We are great believers— I mean, the Andhra Government — in continuing the pomp and the vulgar show that the British indulged in to stress their superiority over us, the so-called 'Native Indians.' We, in our turn, seem to want to continue the same traditions, stressing our superiority over the Scheduled Tribes. It would certainly be a sad state of affairs if casteism, regionalism and this desire for pomp and show, were to become the mainstay of their culture also and their young men and women would think of nothing but the petty officials and contractors as the only way to get to that stage of show. The Scheduled Tribes should be possibly trying to save themselves from this rule which more often than not is misrule. The Government have done absolutely nothing to help them ; but there are private agencies that are run on altruistic motives. There are schools and hospitals which try to

alleviate the lot of the people. I would suggest that the Government should channalise their resources through these Agencies and help to work out some system whereby they can help the tribal area.

There is a general complaint of housing shortage and shortage of roads. Means of communication are practically non-existent. If all these are done, it may help to export some of our civilisation to these people and not that civilisation which is based on casteism and regionalism.

Above all, I would suggest that the Government should try and take steps to prevent their own officials from exploiting these people and making their already difficult life still more difficult for them.

శ్రీమతి ఎ. కమలాదేవి : అధ్యక్షా ! గత రెండు రోజులుగా యీ సోషలు వెల్ఫేరు డిమాండుపై చర్చలు జరుగుతున్నాయి. హరిజనాభివృద్ధికి, స్త్రీ జనాభివృద్ధికి, పిల్లల అభివృద్ధికి ఏర్పాటు చేయబడిన కేంద్రాలు యీ శాఖలో చేరివున్నాయి. ఒక పంచవర్ష ప్రణాళిక ముగిసింది. రెండవ పంచవర్ష ప్రణాళికలో దాదాపు ఒక సంవత్సరం ముగిసినది. అయితే గ్రామాలలో ప్రజలకు భూములు యివ్వడం, హాస్టల్సు పెట్టడం, విద్యాసౌకర్యాలు కల్గించడం యివి ముఖ్యంగా హరిజనులకు, వెనుకబడిన జాతులకు ఉద్దేశించ బడినవి. వెనుకబడిన జాతులంటే ఒక్క హరిజనులే కాకుండా అన్నికులాలలోను వెనుకపడినవారున్నారని నా ఉద్దేశ్యము. అయితే హరిజనులు చాలా వెనుకబడినారని వారిని గ్రామంనుండి వేరుగా వుంచడంలో అంటరానితనం వుంది కాబట్టి వారిని అభివృద్ధిలోకి తేవాలని ప్రభుత్వంయొక్క ఉద్దేశ్యం. ఈనాడు ప్రభుత్వం హరిజనులకు ఇండ్ల స్థలాలిస్తున్నది. ఒకవైపున వారిని ప్రజానీకంలో ఒకే level లోకి అందరినీ తీసుకరావాలనే యీశాఖ స్థాపించబడిందంటున్నారు. అటువంటప్పుడు వారికిచ్చే యిండ్లస్థలాలు గ్రామానికి దగ్గరలో వున్నాయా, దూరంలో వున్నాయా అని చూస్తే వారికి దూరంగా యివ్వడంవల్ల గ్రామానికి దూరంగా తీసుకుపోతున్నామని మరచిపోకూడదు. అందుచేత దూరంగా హరిజనులకు భూములు, యిండ్లస్థలాలు యిస్తున్నారంటే యింకా వారిని దూరంగా వుంచి అంటరానితనాన్ని అట్లాగే వుంచుతున్నామన్నమాట. ప్రత్యేకంగా హరిజనులకు బావులను త్రవ్వించడంలో ఉద్దేశ్యం ఏమిటి ? గ్రామంలో బావులకు బోర్డులు తగిలిస్తారు. "అందరూ యీభావిలోని నీళ్లు త్రాగవచ్చును" అని. ఎవరో మంత్రిగారు సంచారం చేసినప్పుడు హరిజనులను నీరు త్రాగనిస్తారు. వారు పోయినతరువాత ఆబోర్డుమాత్రం బోర్డుగానే వుంటుంది. కాని ఎవరూ ఆ బావిదగ్గరకు నీళ్ళకు పోరు.

సాంఘిక సంక్షేమ; కార్మికశాఖామంత్రి (శ్రీ డి. సంజీవయ్య): అవన్నీ చెప్పానండి నా ఉపన్యాసంలో.

శ్రీమతి ఎ. కమలాదేవి: మీరు ఉపన్యాసంలో చాలా చేస్తాం అని చెప్పారు. గత 5 సంవత్సరాలుగా వున్న మంత్రి యువకులు, వారేమీ చెప్పక పోయినా మీరు హరిజనులపైన చాలాదయ ప్రకటిస్తూ ప్రతిపక్షంవారికంటె, హరిజనులకంటె ఎక్కువ విషయాలే చెప్పారు. కాని చెప్పడం వరకే కాదు.

శ్రీ డి. సంజీవయ్య: చేయాలనే కృతనిశ్చయం ఉన్నది.

శ్రీమతి ఎ. కమలాదేవి: ఆ నిశ్చయాన్ని పూర్తిచేయాలని నేను అనేది. అయిదు సంవత్సరాలలో ఎంతవరకు ఈ నిశ్చయాన్ని పూర్తిచేశారో ఆలోచించాలి. ఈ విధంగానే జరిగితే ఎన్ని సంవత్సరాలు పడుతుంది? హరిజనుల కొరకు ఇండ్ల స్థలాలను ఇచ్చినప్పుడు గ్రామాలకు దూరంగా ఉండే స్థలాలలో ఇస్తున్నాము. గ్రామం పెరిగిపోతున్నది. కాబట్టి మీరు దూరంగా ఉండాలని అంటున్నాము. ఈరకంగా ఉండకూడదని నా ఉద్దేశం. మనం కృతనిశ్చయులమై ఉంటే చాలదు. ఆచరణలో జరిగేది ఏమిటో ఆలోచించాలి. బావిని త్రవ్వించి అందులోనుంచి అందరిని నీరు తెచ్చుకోవాలని చెప్పాలి కాని హరిజనుల కొరకు వేరే బావి త్రవ్వడానికి శ్రమదానం కావాలి అంటున్నాము. ఈ వేరే బావి పద్ధతివల్ల అస్పృశ్యత ఇంకా దగ్గర అవుతుందో, దూరం అవుతుందో ఆలోచించాలి. దీనివల్ల అస్పృశ్యత తగ్గడం ఉండదు.

శ్రీ డి. సంజీవయ్య: అంతవరకు ఎందుకు, ఒక చిన్నవిషయం చెబుతాను. సవర్ణ హిందువులకు, హరిజనులకు వేరే బావులుండే విషయం అట్లా ఉంచండి. మాలలు, మాదిగలు ఒకే బావిలోనుంచి నీరుత్రాగడం ఎక్కడయినాచూశారా? నేను ప్రయత్నం చేశాను. నా గ్రామానికి ప్రక్కగ్రామంలో ఒకేబావిత్రవ్వించి అందులోనుంచి మాలలను, మాదిగెలను నీరు త్రాగమని అంటే నిరాకరించారు. చివరకు మాలలకు ఒకబావి, మాదిగెలకు ఒకబావి త్రవ్వించవలసిన అగత్యం ఏర్పడింది.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారు (స్త్రీ) సభ్యురాలు మాట్లాడుతుంటేకూడా అడ్డం చెబుతున్నారే?

శ్రీమతి ఎ. కమలాదేవి: త్రాగాలని బలవంతం చేస్తేకాదు, వారికి విద్య అబ్బి, ఆర్థికంగా అభివృద్ధి అయితే ఇవన్నీ పోతాయి. ఆర్థికాభివృద్ధి జరగాలంటే వారికి భూములు ఇవ్వాలి. అందులో పంటలు అధికంగా పండించడానికి పశుసంపద, డబ్బు పెట్టుబడి కావాలి. వారికి కొన్ని గ్రామాలలో భూములు ఇచ్చాము. కాని అవి ఇంకా పట్టాలు కాలేదు. ఈ మధ్య ప్రభుత్వం

వారు ఇచ్చిన సర్క్యులరు ప్రకారం వారు బేదఖలు అయిపోయే ప్రమాదం కూడా ఉన్నది. ఈ రకంగా బేదఖలు అయేవారిలో హరిజనులు ఎక్కువమంది ఉంటారు. ఆంధ్రప్రదేశ్ వచ్చినతరువాత లావోనీకమిటీ సిఫార్సుచేసిన భూము లలోనుంచి బేదఖలుచేయాలని వచ్చింది. అర్జీలు ఎక్కువసంఖ్యలో పెండింగులో ఉన్నాయి. పట్టాలు కాలేదు. ఈ బేదఖలు సమస్య విషయమై ప్రభుత్వం ఆలో చించాలని కోరుతున్నాను, ఖర్చుచేసే డబ్బు గ్రామప్రజలకు ఉపయోగపడడం కంటె ఎక్కువమంది ఉద్యోగులకు ఉపయోగపడుతుంది. గ్రామాలలో village workers ను పెట్టారు. వారు ఏపని చేస్తున్నారో మాకు తెలియదు. ఏపని కావాలన్నా సంవత్సరాలతరబడి ఆఫీసుల చుట్టూతిరుగవలసిందే. ఉదాహరణకు కొలనుపాకలో మూడు సంవత్సరాలక్రితం హరిజనవాడలో 60 ఇండ్లు కొట్టుకు పోయాయి. ఆ వాడ కట్టించడానికి సంవత్సరం ప్రయత్నం చేస్తే స్థలం దొరి కింది. రెండుసంవత్సరాలబట్టి ప్రయత్నం చేస్తున్నాము ఇండ్లు కట్టించాలని. 10 వేల రూపాయలు మంజూరుచేశారు. మిగతా డబ్బు మంజూరు చేయరు. కేటాయించిన డబ్బు త్వరగా ఉపయోగపడేట్లా చూడాలి. N. E. S. బ్లాకులు ఉన్నచోట నాలుగవ భాగం ఇవ్వాలని, శ్రమదానంగా ఇచ్చినా సరిపోతుందని మంత్రిగారు చెప్పారు. వెనుకబడ్డ గ్రామాలలో పనిచేసేటపుడు శ్రమదానాన్ని compulsory (నిర్బంధం) చేయకూడదని నా ఉద్దేశం. వారు శ్రమదానాన్ని ఇస్తుంటే పొట్టగడవడం కష్టం.

ప్రణాళికశాఖమంత్రి (శ్రీ వి. బి. రాజు): ఎక్కడైతే దగ్గరలోహరిజనులు, tribes వారు ఉంటారో వారి దగ్గర నిర్బంధంగా శ్రమదానం తీసుకోవలసిన అవసరం లేదని ఉత్తరువులు జారీచేశాము.

శ్రీమతి ఎ. కమలాదేవి : చాలా సంతోషం; ఆ ఉత్తరువులు తొందరలో అమలులోనికి వచ్చేటట్లు చూడాలి. అప్పుడు పనులుకూడా విరివిగా జరుగు తాయి. స్త్రీ సంరక్షణ కేంద్రాలను కొన్ని నడుపుతున్నారు. భర్తలు పోయిన వారికి, భర్తలు విడిచినవారికి, ఇతర దిక్కులేనివారికి, ఈ శిక్షణ కేంద్రాలలో శిక్షణ ఇచ్చి గ్రామసేవికలుగా వెళ్లి children's welfare centres ను నడపాలి. హైదరాబాదులో ఇటువంటి కేంద్రం ఒకటి ఉన్నదనుకుంటాను. ఆ శిక్షణ పొందే విద్యార్థినులకు ప్రభుత్వం నెలకు రు. 50 లు ఇస్తుంది. అక్కడ వీరికి ఏ ఆహారం పెడుతున్నారనే విషయం ఆలోచించాలి. ప్రభుత్వంనుంచి రు. 50లు వసూలుచేసి రెండు చటాకుల అన్నం పెడుతున్నారు. వారు చేసేపని ఉదయం 5½ గంటలనుంచి రాత్రి 10 గంటలవరకు ఉంటుంది. బండచాకిరీ చేయాలి. వంట చేసుకుంటారనుకోండి. వేరే తీరిక ఉండదు. ఇంతపని చేసేవారికి రెండు చటాకుల అన్నం ఎట్లా సరిపోతుంది ? వారు కష్టంచేయాలి; చదువుకోవాలి; ఇతర పనులు చేయాలి, ప్రభుత్వం ఇచ్చే రు. 50 లతో మంచి ఆహారమే ఇవ్వ

వచ్చును. అయినా ఇందులో దుబారా చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఏవో సంఘాలు పెట్టుకుని డబ్బు సంపాదిస్తునట్లు కనిపిస్తోంది. దుబారా జరుగకుండా ప్రభుత్వం ఇచ్చే డబ్బు వారికి ఉపయోగ పడేటట్లు చూడాలి. ప్రభుత్వం ఇచ్చిన రు. 50 లకుగాను ఉద్యోగం వచ్చిన తరువాత నెలకు రు. 10 ల చొప్పున వాపసు తీసు కుంటున్నారని విన్నాను.

శ్రీ వి. బి. రాజు : ఆ information ఎక్కడ విన్నారో చెప్పాలి. కస్తూరిబా ట్రస్టుఫండ్ వారిది ఒకటి ఉన్నది. రాజేంద్రనగర్ లో ఒకటి ఉన్నది. అది mess మీద జరుగుచున్నది.

శ్రీమతి ఏ. కమలాదేవి : ముఖ్యులైనవారే నాకు చెప్పారు.

Sri V. B. Raju: Sir, She is a responsible Member of the House. She makes an allegation. Let her make it not on hearsay but in such a manner that the Government may take some action.

శ్రీమతి ఏ. కమలాదేవి : అది ఎంతవరకు నిజమో నాకు తెలియదు కాని నేను విన్నాను.

మిస్టర్ స్పీకర్ : ఉరికే విన్నాను అనడంకంటె సరిఅయిన సమాచారం తెలిస్తే మంత్రిగారికి వ్రాయండి, వారు కనుక్కుంటారు. ఏదో విన్నానుఅంటే బాగుండదు.

శ్రీమతి ఏ. కమలాదేవి : మంచిది, వ్రాస్తాను. కస్తూరిబా సంక్షేమ కేంద్రాలు కొన్ని ఉన్నాయి. మా తాలూకాలో నాలుగైదు గ్రామాలలో సంక్షేమ కేంద్రాలు నడుస్తున్నాయి. అక్కడ conveners గా మగవారిని వేస్తు న్నారు. వారికి జీపులు ఇస్తున్నారు. వాటిని వారు ఇతర పనులకు ఉపయో గిస్తున్నారు. నేను స్పష్టంగా చూశాను. ఏ పనులకు ఉపయోగిస్తున్నారో కూడా చెప్పగలను. ఈ శిక్షణ కేంద్రాలకు సంబంధించిన కమిటీలను ఏర్పాటు చేసే టపుడు ఆ ప్రాంతంలో కాస్త చదువుకున్న స్త్రీలు కాని ఉపాధ్యాయులుగా ఉన్న స్త్రీలుగాని ఉంటే వారిని అందులో సభ్యులుగా చేర్చాలి. అట్లా చేయ కుండా ఎక్కడనో హైదరాబాదులో ఉన్నవారిని కమిటీలో సభ్యులుగా వేస్తే ప్రయోజనంలేదు. Conveners గా మగవారిని పెట్టకూడదు. మా తాలూకాలో మగవారినే వెట్టినారు. ఆ విధంగా స్త్రీలనే అందులో నియోగిస్తే బాగుంటుంది. అక్కడ ఏ విధంగా పనిజరుగుతున్నదో check చేయడానికి పైనుంచి ఎవరినో వేసే పద్ధతిని కాక స్థానికంగా ఉన్నవారినే ఒక కమిటీగా వేస్తే బాగా check చేయడానికి వీలుంటుంది. ఇటువంటి సంఘాలను నియమించి, conveners గా స్త్రీలను పెడితే బాగుంటుంది, అని నాఉద్దేశం. ఇంతటితో నేను ముగిస్తున్నాను.

శ్రీ జి. రామలింగం (జనగాం - రిజర్వుడు) : అధ్యక్షా ! మనం దాదాపు రెండువారాలనుండి బడ్జెటుపై మాట్లాడుతున్నాము. అందులో ఈరోజు సోషల్ వెల్‌ఫేర్ బడ్జెటుపై చర్చ జరుగుతోంది. ఈ శాఖ మంత్రిగారు హరిజన కుటుంబమునకు చెందినవారు. ఈ సోషల్ వెల్‌ఫేర్ శాఖలో వుండి 'హరిజనులను ఉద్ధరించాలి; హరిజనులకు ఆర్థికంగా, సాంఘికంగా సమానత్వం తీసుకురావాలి; వారు ఎన్నో సంవత్సరాలనుండి సంఘములో వెనుకబడి యున్నారు, వారినందరిని ఉన్నతస్థాయికి తీసుకురావాలని'. కొంతడబ్బు కేటాయించి, కొన్ని భూములు ఇచ్చి, విద్యా సౌకర్యాలు కలిగించి, వారిని ఒక స్టాండర్డ్‌లోనికి తీసుకురావడానికి ఒక సంస్థను ఏర్పాటుచేశారు. కాని ఆ సంస్థకు కేటాయించిన డబ్బు చాలా తక్కువగా వుంది. అది సరిపోవటంలేదు. 45,00,000 మందికి 2 కోట్ల రూపాయలు ఎట్లా సరిపోతుందో మీరే ఆలోచించండి.

శ్రీ డి. సంజీవయ్య : 45,00,000 హరిజనులకు దాదాపు 80 లక్షలు వుంది. ట్రైబ్స్‌కు, విముక్తి వెనుకబడిన జాతులకు జాతులకు కలిపి 2 కోట్లు.

శ్రీ జి. రామలింగం : సరే వున్నదనుకోండి. అయినా మనిషికి 4 రు. 5 రు. కంటే ఎక్కువపడదు. కనుక ఎక్కువమొత్తాన్ని కేటాయించవలసిందిగా నేను కోరుతున్నాను.

మా తెలంగాణాలో బలవతా ఇనాములు వున్నాయి. బలవతా ఈనాముకు 2 ఎకరాలు ఇస్తారు. ఆ రెండెకరాలు ఇచ్చి ప్రొద్దుటినుండి సాయంత్రం వరకు పనిచేయిస్తారు. **Inam Abolition Bill** వచ్చినపుడు ఈ బలవత ఈనామును తీసివేయవయ్యా అంటే, 'తీయము, ఇది వుండవలసినదే. వారు చేస్తున్నారు. ఇప్పుడు చేయాలి' అన్నారు. ఏ గిర్దావర్ వచ్చినా, ఏ తహసిల్దారు వచ్చినా పటేల్ పట్వారీలు వీరిచేత పని చేయించుకుంటారు. కాని బలవత ఈనాము అంటే అదికాదు. చేయించుకున్న పనికి, తహసిల్దారు అయినా, గిర్దావర్ ఐనా ఒక పైసకూడా ఇచ్చినపాపాన పోలేదు. బలవతా ఈనాము తీసివేసి వారికి పట్టాలు ఇచ్చినట్లయితే 2 రు॥ లో 4 రు॥ లో 10 రు॥ లో కట్టుకొంటారు. ఇంతకుముందు జమిందార్ల దగ్గర, జాగీర్దార్ల దగ్గర హరిజనులు 'తెగలు' చేసుకొనేవారు. తెగలంటే 10 వేలు, 20 వేలు ఎకరాలు నూరు, యాభై ఎకరాలు వున్న జమీందార్ల వద్దకు భార్యాభర్తలు పోయి పనిచేసుకోవటం జరుగుచుండేది. అటువంటి వారిని ఇవాళ మా దగ్గర అవసరంలేదని వెళ్ళగొట్టుతున్నారు. ఆ హరిజనులకు పనిలేకుండా పోయింది. మాలలు, మాదిగెలు కొందరు వ్యవసాయం చేసుకుంటారు. తరువాత నేతపని చేస్తున్నారు. ఎక్కువమంది తోళ్ళపరిశ్రమ చేస్తున్నారు. తంగేడు చెక్క హరిజనులకు ఇప్పించవలసిందిగా అనేకసార్లు మనవి చేశాను. ఒక్కరికి ఇవ్వటము లేదు. లభ్బి వాళ్లు

మద్రాసునుండి వస్తారు. వాళ్ళకు ఇస్తారు. తిండిలేకుండా ఆ చెక్కను కొట్టిన ట్లయితే మణుగుకు 1-0-0, 1-8-0 ఇస్తారు. వాళ్ళు దానినే 10-0 0, 15-0-0 రు.లకు అమ్ముకొంటారు. ఈ కంట్రాక్టుపద్ధతి తీసివేసి హరిజనులకు ఇచ్చినట్లయితే, వాళ్లు లాభం పొందుతారు. ప్రతి తాలూకా హెడ్‌క్వార్టర్స్ లోను చర్మ పారిశ్రామిక సంఘాలు ఏర్పాటుచేసి వాటిని వృద్ధిలోనికి తీసుకు రావాలి. చేనేత సహకార సంఘాలకు ఎట్లా కోటిరూపాయలు ఇస్తున్నారో అట్లా ఈ సంఘాలకు ఇవ్వాలి. ప్లానింగ్ డెవలప్‌మెంటు పద్దుక్రింద వారికి ఎక్కువ మొత్తం కేటాయించి వృద్ధిలోనికి తీసుకురావాలని కోరుతున్నాను.

ఇక జీతగాళ్ళ సమస్య వుంది. పగలూ, రాత్రి కష్టపడి పనిచేసినా, వాడికి ఇచ్చేది మూడు కుంచములే. ఉదయమే ఇల్లు విడచి భార్యా పిల్లలను చూడ కుండా పనిచేస్తాడు. మళ్లా రాత్రి 9 గం. లకు పెళ్లి తెల్లవార్లు అక్కడే పడి వుంటాడు. 100 రు. లు 150 రు. లు తెచ్చుకొనే వారికి ఇంక్రిమెంట్స్ కావాలి కాని వీడికిమాత్రం వచ్చేది మూడుకుంచాలే. కమ్యూనిస్టులుకూడా అంతే ఇస్తున్నారు. అందులో మార్పు తీసుకురావాలి. ఎగ్రికల్చరల్ వేజ్ బోర్డులు పెట్టి దానిని పరిష్కరించటానికి మంత్రిగారు శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

లాండు రిఫారమ్స్ తేవాలంటారు. దీనివల్ల హరిజనులకు ఏమిలాభం లేదు. టెనెంట్స్‌గా హరిజను లెవ్వరూ లేరు. వున్నా వారిమీద ఎన్నో వత్తు డులు తీసుకువచ్చి బాధిస్తారు. ఒక విషయం మనవిచేస్తాను. ఒక టెనెంట్ 10 ఎకరాల భూమి సాగుచేస్తున్నాడు. ఆ భూస్వామికి 400 ఎకరాలు వున్నాయి. ఆయన బేదఖల్ చేస్తున్నాడు. అందుకు మా సోదరుడు 10-6-55 లో ఒక ధరఖాస్తు పెట్టించాడు. 10-6-55 కు 'కబ్జా' మీద లేడు కాబట్టి ఇతన్ని తీసె య్యాలని సీనియర్ బోర్డు మెంబర్ చెప్పాడు. యింతలో టెనెంట్స్ కమిషన్ వచ్చింది. 'ఈయన కౌలుదారయ్యా' అని వారు చెబితే మా సీనియర్‌బోర్డు మెంబర్ ఏ డెసిషన్ ఇచ్చాడో దాని ప్రకారమే చేస్తాం అని అతడు అంటాడు, అట్లావుంది ఆ వ్యవహారం. ఈ బంచిరాయి, పోరంబోకు భూములను 'ఖతం' చేశారు. గ్రోమోర్‌ఫుడ్ అని అన్నారు. ఎన్నికలు వచ్చాయి. కాంగ్రెసువారు, కమ్యూనిస్టులు, సోషలిస్టులు అందరు 'భూమి దున్నుకోవచ్చు'100 ఎకరాల కంటె తక్కువ వున్నా దున్నుకోవచ్చని చెప్పారు. దానిమీద ఒకొక్కప్పుడు 100, 400 'తావానులు' వేస్తున్నారు. సాగుచేసుకొంటున్న భూములనుండి బేదఖలు చేస్తున్నారు. ఆ విషయం మంత్రిగారు తప్పక ఆలోచించాలని కోరు త న్నాను. వారు చాలా హీనస్థితిలో వున్నారు. ఈ సమాజములో మార్పు తీసుకువచ్చి, వారిని వృద్ధిలోనికి తీసుకురావాలని మంత్రిగారిని కోరుతూ, శెలవు తీసికొంటున్నాను.

శ్రీమతి సుమిత్రాదేవి (జూబిలీ హిల్సు - రిజర్వుడు) : అధ్యక్షా ! గౌరవనీయులైన సోషల్ వెల్ ఫేర్ శాఖ మంత్రిగారు డిమాండు ప్రవేశపెట్టారు. దానిని బలపరుస్తూ నేను కొన్ని సూచనలు ఇవ్వదలచుకున్నాను. ప్రభుత్వం వారు కేటాయించిన డబ్బంతా హరిజనులకు ఖర్చుచేస్తున్నారా లేదా అని చూచుకొంటే 6 అణాలవంతు హరిజనులకు పెట్టి మిగిలినదంతా ఉద్యోగస్తులకు ఖర్చుచేసుకొంటున్నారు. 'పిట్టకింత బెల్లము, నాకింత బెల్ల' మని పంచుకొని తినేపద్ధతి మంచిదికాదు.

నిన్న హరిజన వెల్ ఫేర్ శాఖ మంత్రిగారు సంతోషపడుతూ, హనిజనుల నిమిత్తం ఇండ్లు కట్టిస్తున్నాము. ఆ ఇండ్లుచూచి ఎంతో సంతోషపడ్డాను' అని చెప్పారు. నిజమే కట్టిన యిండ్లుచూచి సంతోషించవచ్చు.

కాని ఆ యిండ్లు కట్టినవారు ఎంతకష్టపడినారో బహుశ మంత్రిగారికి తెలియదు అనుకుంటాను. యూనివర్సిటీ బిల్డింగ్సుకు ముందు హబ్సిగూడ అని ఒక బస్తీ ఉన్నది. అక్కడ సోషల్ సర్వీస్ తరపున కొన్ని యిళ్ళు కట్టబడినవి అక్కడ ఒక బావి మరమ్మతు చేయటానికి ఎనిమిదివూర్ల రూపాయలు మంజూరు చేశారు. కాని ప్రభుత్వము నుంచి ఆ పైకము వచ్చేలోగా ముందు మీరు వడ్డీకి అయినా తెచ్చుకొని ముందు మరమ్మతు చేయించుకొండి, పైకము వచ్చిన తరువాత అప్పు తీర్చుకోవచ్చును. అందాక పని ఆగిపోతుంది, త్వరలో పూర్తి చేసుకోవచ్చును అని ఒక పెద్ద ఆఫీసరుగారు ఎవరో వచ్చి సలహా యిచ్చారు. అప్పుడు ఎవరో నరసింహారెడ్డిగారు అని ఒక ఆయనను ఏర్పాటు చేసి, ఆయన వద్ద నూటికి తొమ్మిది రూపాయల వడ్డీమీద యీ ఎనిమిది వందల రూపాయలు యిప్పిస్తారని చెప్పి ఆయన ద్వారా 300 రూపాయలు యిప్పించారు. కాని ఆ బావి పూర్తికాలేదు. ప్రభుత్వమువారు యీ బావికి ఎనిమిది వందలు మార్చి నెలలో మంజూరు చేశారుగాని, ఆ నరసింహారెడ్డిగారు అనే ఆయన తాను కంట్రాక్టరుగా పోల్చుకుని ఎ. జి. ఆఫీసుకుపోయి తన పేరుననే చెక్కు తెచ్చుకున్నారు. చెక్కు ఆయన పేర తెచ్చుకుని, డబ్బు మార్చుకొని, అందులోనుంచి మూడు వందలకు వడ్డీ 70 రూపాయలు, వడ్డీతో కాకుండ యింకా 70 రూపాయలు పట్టుకుని తక్కిన రూపాయలు ఆ బావి కొరకు ఇచ్చారు. ఆ బావిలో చూస్తే నీళ్ళు లేవు. దిగటానికి వీలుకాదు. బావిలో నీళ్ళు లేనందున, అక్కడ యిళ్ళు కట్టుకున్నవాళ్ళు బండి ఒకటికి ఒక రూపాయి వంతున నీళ్ళు తెప్పించుకుని యిళ్ళు కట్టుకున్నారు. కాబట్టి వాళ్ళు ఎంత కష్ట పడినారో చూడండి. ఈ విషయమంతా మంత్రిగారితో మనవిచేశాను. ఆయన ఎవరో ప్రభుత్వోద్యోగికాదు. ప్రజా నాయకుడుకూడ కాదు. మధ్యన ఎవరో ఒక ఆయన 'అప్ప' అనే పేరు చెప్పాడు.

శ్రీ వి. బి. రాజు : ఆయన ఎవరు ? ఏ వూరు ?

శ్రీమతి సుమిత్రాదేవి : వారిది హైదరాబాదు తాలూకా, హబ్సిగూడట, అయితే ఆయన మధ్యవచ్చి అందులోనుంచి కొన్ని నూర్ల రూపాయలు కాజేశాడు. ఒక్కటే రోజున, ఒక్కటే తేదీన ఒక్కని పేరుమీదనే నాలుగు రశీదులు పోతే పై ఆఫీసరు దానిమీద సంతకము పెట్టారు. దానిమీద అది పోలీసు కేసు అయినది. ఇంకను అది నడుస్తున్నది. ఇలాంటి పనులు జరుగుతూంటే, యింతటి అంధేరీగా ఎట్లా ప్రభుత్వము చేస్తున్నారో అర్థముకావడము లేదు. అయినప్పటికినీ యీ విషయము ప్రభుత్వమువారు గట్టిగా దర్యాప్తుచేసి, బాగుగ పరిశీలించి, యీ విషయములో తగిన శిక్ష వేయించగలరని కోరుతున్నాను.

పోతే రెండవ విషయము ఉన్నది. ఉప్పలలోకూడ కొన్ని యిళ్ళు కట్టినా మన్నారు. ఆ యిళ్ళు కట్టటానికి లారీలమీద సామాను తెప్పించి యిప్పించారు. ఆ సామానులకు విలువ ఎంతఅయినదో తెలియదు. అందుకోసము యాగంటి గారిని నేను వెంటబెట్టుకుని పోయి ఆయనకు ఆ సామానులన్నీ స్వయముగా చూపించి, వాటికి విలువకట్టించండి, దానికి ఎంతడబ్బు యిచ్చాము, యింకా ఎంత ఉన్నదో అవి అన్నీ పరిశీలించండి అని ఆయనకు అవి అన్నీ చూపించాను. ఒకరోజున స్పెషల్ ఆఫీసరుగారు అక్కడికి వచ్చినప్పుడు ఆయనతో చెప్పాను. అయ్యా ! ఎవరో ముత్యాలు అనే ఆయన పెంకు కంట్రాక్టు తీసుకున్నాడట. ఆయన పేరట చెక్కుఎత్తినారు. ఆయన చెక్కుకు పైసలు మార్చుకుని ఆయన వద్దనే పెట్టుకున్నాడు. చెక్కు ప్రభుత్వోద్యోగి పేరట లేకుండా మధ్యలో ఎవరి పేరునో ఎత్తియున్నారు. ఆయనను పెంకుఎక్కడ అని నేను అడిగితే, 'ఓ ! తెచ్చాను కొట్టిడీలో ఉన్నదని' అన్నాడు. అప్పుడు పెంకుచూపించండి అని కొట్టిడిదగ్గరకు పోయిచూస్తే అందులో పెంకులేదు. నేను ఆయనను అడిగితే, చెక్కు నాపేరటికి ఎత్తినను పైసలు ఆయనే పెట్టుకున్నాడు. పైసలు యిస్తే పెంకును యిస్తానన్నాడు. డబ్బుపెట్టుకున్న ఆయనను డబ్బుయిచ్చి పెంకు తీసుకోండి అని అంటే, పెంకువస్తేనేగాని, నేను ఇప్పుడు డబ్బు యివ్వనని ఆయన అన్నాడు. డబ్బును ఒకఆయన పెట్టుకున్నాడు. 'ఆయన డబ్బుయిస్తేగాని నేను పెంకుయివ్వనని' యీాయనంటాడు. పెంకుయిస్తేగాని డబ్బు యివ్వనని ఆయన అంటాడు. ఈ విధముగా ఏపని జరగకుండ చేస్తున్నారు. మార్చిలో మంజూరుచేస్తే, మార్చినెల జరిగిపోయింది, ఏప్రియల్ నెలపోయింది. మే, జూన్ నెలలు పోయినవి. ఇప్పుడు జులై నెలకూడ జరిగిపోతున్నది. ఇంతవరకు ఏపని కాలేదు. మార్చిలో డబ్బువచ్చినప్పుడు పెంకు ఖరీదు 18 రూపాయలు ఉన్నది. అప్పుడే కొన్నట్లయితే, అగ్గువగా వచ్చిఉండేది. ఇప్పుడు పెంకుధర పెరిగిపోయింది. 26 రూపాయలకు అమ్ముతున్నారు. ఈ విధముగా ఆలస్యము చేయడమువల్ల ఎనిమిది రూపాయలు వృధాగా తగులుతున్నదన్న మాట. ఈ

విధముగ నష్టపరుస్తున్నారు. హరిజనులకు సేవచేస్తున్నామని చెప్పే సేవ యిది అన్నమాట.

ఇంకొకటి బెగ్గర్సుహోమ్ విషయము ఉన్నది. బెగ్గర్సుహోమ్ అంటే అందులో గుడ్డివాళ్ళు, గూనివాళ్ళు, చేతకానివాళ్ళు, భిక్షముఎత్తుకునేవాళ్ళు, రోడ్లవెంబడిముష్టిఎత్తుకునేవాళ్ళు, వీరందరికొరకు బెగ్గర్సుహోమ్ అని ఏర్పాటు చేశారుకాని, యీ హోమ్‌లో జరిగే తమాషా చెబుతున్నాను వినండి. అక్కడికి ఒకరోజున డైరెక్టరుగారితో వెళ్ళి స్వయముగ చూచాను. అది ఎంతబాగా జరుగుతున్నదంటే—అందులో 60 మంది ఉన్నట్లుగా లెక్క చూపిస్తున్నారు. కాని అందులో ఏనలభైమందో, ఇరవైమందో ఉన్నారు. వాళ్ళనుచూస్తే తల్లి, పిల్లలు, భార్య, భర్త, కుటుంబముతోసహా హాయిగా భుజించుకుంటూ లక్షణముగ ఉంటున్నారు. అయితే బెగ్గర్సుహోమ్ అని పెట్టింది ఎందుకు? కుటుంబాలను పోషించటానికా?

శ్రీ డి. సంజీవయ్య: వారికి హాయిగా తిండిపెట్టటానికేగదా యీ బెగ్గర్సుహోమ్?

శ్రీమతి సుమిత్రాదేవి: బెగ్గర్సు హోమ్సు అటువంటి వారికి కాదు. గుడ్డివాళ్లకు, గూనివాళ్లకు, చేతకానివారికి అవి పెట్టాలిగాని బాగా దృఢకాయులకు ఎందుకు? అలాంటప్పుడు యీ హోమ్సును మార్చివేసి చేతిపనుల హోమ్ అని పేరు పెట్టి, చేతి పనులు చేయించండి. అంతేకాని కుటుంబాలను పోషించటానికి మేము ఒప్పుకోము. ప్రజలు కూడ ఒప్పుకోరు. పేరు ఒకటి, ఊరు ఒకటిగా చేయడము మంచిదికాదు. ఈ హోమ్సును ఏ ఉద్దేశ్యముతో ఏర్పాటు చేస్తామో, అందుకే ఉపయోగించవలెనని నా అభిప్రాయము.

[*Mr. Speaker in the Chair*]

ఇంకొక విషయము ఉన్నది. అది untouchability. ఇప్పుడే యీ విషయమును గురించి మంత్రిగారు చెప్పారు. "సరే, పెద్దవాళ్లు అంటె, దానిని విడిచిపెట్టండి. అయితే మాల మాదిగలను ఒకేచోట మంచినీరు త్రాగించగలరా అని మంత్రిగారు కమలాదేవి గారిని ప్రశ్న వేశారు. నిజమే. ఆ విషయము మాకు తెలుసునుగదా. మేము ఆ జాతిలో పుట్టినవారమే. మమ్ములను యింకొకరు అంటుకోరని మాకు బాగా తెలుసు. అయినప్పటికినీ, యీ అంటరానితనము ఎందుకండీ! దానిని నిర్మూలింప జేయలేకపోతే, యిక దీనిమీద ప్రభుత్వము మాత్రము వేలకు వేలు, లక్షలకు లక్షల రూపాయలు కుమ్మరించడము ఎందుకు? మంత్రిగారికి విందులు పెట్టటానికి, పెద్ద పెద్ద టెంట్సు వేసి పెద్దప్రచారము చేయడము ఎందుకు? ఈ untouchability అనే పద్దుక్రింద ఖర్చు చేసే సొమ్ముతో నిజముగ హరిజనులకు సేవచేయాలని అంటే, ఈనాటి నుంచి

మేము శుభ్రముగా ఉంటాము. మమ్ములను ఎవ్వరు కూడ వ్యతిరేకించరు. అసలు 'నేను మాల' దానిని అంటే ఎవ్వరుకూడ నమ్మరు. 'నీవు మాలదానివి కాదు. ఒట్టిగా అంటున్నావని' అంటారు. కాబట్టి ప్రభుత్వము హరిజనులకు సేవ చేయాలని ఉద్దేశ్యము ఉంటే, బలవంత విద్యను విధింపజేసి హరిజన వాడలను, హరిజనుల జీవన స్థాయిని ముందుకు తీసుకొని రమ్మని ప్రభుత్వాన్ని సవినయముగ కోరుతున్నాను. నిజానికి యిప్పుడు ప్రభుత్వము చేసే ప్రయత్నము ఏమి అవుతున్నది ? ప్రభుత్వము సొమ్ము ఒక రూపాయికి పన్నెండు అణాలు వృథాగా పోతూంటే, అందులో నాలుగు అణాలు మిగుల్చు కుంటున్నారు ఆ ఖర్చు చేసే పన్నెండు అణాలు కూడ వృథాఖర్చు అని చెప్పవలసి వున్నది ఇది ఎట్లా ఉన్నదంటే 'అత్తసొత్తు అల్లుడు దానముచేసినట్లుగా' ఉన్నది. అట్లా కాకుండా యీ సొమ్మును జాగ్రత్తగా ప్రయోజనకరంగా ఖర్చు చేయాలని అంటున్నాను.

శ్రీ డి. సంజీవయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యురాలు సుమిత్రాదేవిగారు యిప్పుడు చెప్పిన ఉదాహరణ unparliamentary అనుకొంటాను. అది withdraw చేయవలసి వుంటుంది.

మిస్టర్ స్పీకర్ : నాకు ఆ అర్థము తెలియదు. ఇది అందరికీ వర్తిస్తుంది గనుక, దానిని withdarw చేయించవలసిన అవసరము లేదు.

శ్రీమతి సుమిత్రాదేవి : అయితే దీనికి ఏ ఏ తాలూకాకు ఎంతెంత డబ్బు కేటాయించబడిందో, ఎక్కడెక్కడ ఎంతెంత ఖర్చు చేయబడిందో, ఆ తాలూకాలలో ఎవరెవరు M. Ps. గాను, M. L. As. గాను, ప్రజా నాయకులుగాను, ఉన్నారో వారందరినీ చేర్చి ఒక Special Committee గా ఏర్పాటుచేసి, ఆ కమిటీద్వారా యీ డబ్బును జాగ్రత్తగా ఉపయోగపరచమని కోరుతున్నాను. నాకు యీ అవకాశమిచ్చినందులకు అధ్యక్షుల వారికి నేను వందనములు అర్పిస్తూ విరమిస్తున్నాను.

శ్రీమతి పి. వాణీ రమణరావు (భద్రాచలం - రిజర్వుడు) : అధ్యక్షా, శ్రీ మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ డిమాండును నేను బలపరుస్తూ కొన్ని ముఖ్యమైన సూచనలు ప్రభుత్వానికి చేస్తున్నాను. ఆదిమజాతుల సంక్షేమానికిగాను ఖర్చుచేయవలసిన డబ్బు యీ డిమాండులో కనబడుతున్నదిగాని, నిజంగాచూస్తే యింతవరకు ఖర్చుచేసిన సొమ్మునుబట్టి వారికి ఏ విధమైన ఉపయోగము జరిగినట్లు కన్పించడములేదు. వారు పూర్వకాలములో ఎట్లా ఉన్నారో ఇప్పుడుకూడ ఏ మాత్రము అభివృద్ధిచెందకుండా అట్లాగే ఉన్నారని చెప్పవలసి వస్తున్నది. ఆదిమజాతులు ప్రకృతి నడుమ విశాలమైన ప్రాంతములో నివసిస్తున్నప్పటికినీ వారియొక్క శరీరారోగ్యము ఏమంత తృప్తికరముగా లేదు. వారిలో చాలా

మంది మలేరియా, యాస్ మొదలగు జబ్బులతో చాలా బాధపడుతున్నారు. మారుమూలలలో నివసిస్తున్నవారికి బొత్తిగా మందులు అందుబాటులో లేవు. వారికి రోడ్డు రవాణా సౌకర్యాలు అసలేలేవు. వారికి ఆరోగ్య సంక్షేమశాఖలను ఏర్పాటుచేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. Agency ప్రాంతాలలో హాస్పిటలు సౌకర్యాలు కలుగజేయాలి. డాక్టరులు ఉన్నచోట మందులు లేవు. మందులున్నచోట డాక్టరులు లేరు. ఎక్కడైనా డాక్టర్లను ఏర్పాటుచేస్తే, వారికి quarters లేవు. చాలా అసౌకర్యములతో యిబ్బందిపడుతున్నారు. కాబట్టి ప్రభుత్వము యీ ఆదిమజాతులకు ఆరోగ్య సౌకర్యాలకొరకై దగ్గర దగ్గరగా, అందుబాటులో ఉండేటట్లు హాస్పిటలు సౌకర్యాలు, డాక్టర్లు మారు మూలకు పోయి వైద్యసహాయము చేయటానికి వసతులు కలుగజేయాలని కోరుతున్నాను.

ఏజన్సీ ప్రాంతాలలో ఆదిమజాతులు అధిక సంఖ్యాకులుగ నున్నారు. వారు అడవి ప్రాంతాలలో ఉంటూఉంటారు గనుక వారు అటవీ సంపదను ఎక్కువగ ఉపయోగించుకోవలసి ఉంటుంది గనుక, వారు అది సమృద్ధిగా ఉప యోగించుకోటానికి సదుపాయములు కలుగజేయవలెనని అంటున్నాను. అడవులలోనుంచి చింతపండు, పండ్లు, కట్టె, కంప అమ్ముకొని జీవిస్తూఉంటారు. గనుక, అవి అన్నీ దుర్వినియోగము కాకుండా ప్రభుత్వము తగిన వసతులు, ఏర్పాట్లు చేయాలి. ఈ ఆదిమజాతులు కడుబీదవారు. అటవీ సంపదను తెచ్చుకుని, అమ్ముకుని జీవిస్తారు. వారికి డబ్బులేదు. అందువల్ల వ్యాపారము చేసుకోలేకుండా ఉన్నారు. భద్రాచలము ఏజన్సీ ప్రాంతములలో ఆదిమజాతుల కొరకు 'Financial Corporation' ను ఒకదానిని ఏర్పాటుచేయవలసిందిగా కోరుతున్నాను.

ఆదిమజాతి ప్రజలకు శిల్పకళ, చేతిపనులు మొదలగు గృహపరిశ్రమలు కల్పించి వారి ఆర్థికాభివృద్ధికోసం పాటుపడవలసిందిగా మనవిచేస్తున్నాను. ఆదిమజాతులు నివసించే Agency ప్రాంతాలు అభివృద్ధిచెందాలంటే రాకపోకల సౌకర్యాలు కలుగజేయాలి. ఈ విషయంలో ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసు కొంటుందని ఆశిస్తున్నాను. Bus రవాణా Agency ప్రాంతాలలో, జాతీయం చేయడం చాల అవసరమని మనవిచేస్తున్నాను. భద్రాచలం Agency లో ఎక్కడా కూడా జాతీయ విస్తరణ కేంద్రాలుగాని, సామాజిక కేంద్రాలుగాని, సకలార్థ సాధక కేంద్రాలుగాని లేవు. ప్రస్తుతం భద్రాచలం Agency లో అటువంటి scheme నొకదానిని ఏర్పాటుచేయవలసిందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. జిల్లాబోర్డుక్రింద ఉన్న స్కూళ్ళను Christian Missionary ల స్వాధీనంలో ఉన్న schools ను స్వాధీనం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలుగా మార్చినట్లయితే అక్కడి విద్యార్థులకు విద్యాబోధన సక్రమంగా జరుగుతుంది. మూడు నెలల

కొకసారి అయినా జీతం మొహం చూడనటువంటి teachers కు సక్రమంగా జీతాలు అందుతాయి.

ఆదిమజాతులవారిని త్వరితంగా అభివృద్ధిలోనికి తీసుకురావాలంటే - అనుభవపూర్వకంగా నేడు ఒక సూచన చేస్తున్నాను. ఆదిమజాతులవారిని వివాహం చేసుకొన్న ఇతర కులస్థులకు తగిన ప్రోత్సాహం scholarship ల ద్వారాగాని, మంచి ఉద్యోగాల ద్వారాగాని, బహుమతుల ద్వారాగాని లేక మరేవిధంగానైనా ప్రభుత్వం చేయగలిగితే అతిత్వరలో వారంతటవారే ఇతర జాతులతో సమానంగా రాగలుగుతారు. ఈ ప్రోత్సాహం బీహారు రాష్ట్రములో ఉన్నది. పట్టభద్రులైన యువతిగాని, యువకుడుగాని గిరిజనుని వివాహం చేసుకొన్నట్లయితే వారికి 3000 రూపాయలు, ప్రథమ శిశువుకు 2000 రూపాయలు బహుమానం బీహారు రాష్ట్రంలో ఇస్తున్నారు. అదేవిధంగా మన రాష్ట్రంలోకూడా డబ్బు రూపంగా ఇవ్వకపోయినా, మంచి ఉద్యోగాలైనా ఇచ్చి ఆదిమజాతులను అభివృద్ధిలోకి తీసుకురావలసిందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అమాయకులైన ఆదిమజాతులకు అన్యాయం జరగకుండా అన్ని విధాల అభివృద్ధిచెందడానికి తక్షణచర్యలు ప్రభుత్వం తీసుకొంటుందని ఆశిస్తూ ఈ ఆవకాశం ఇచ్చిన అధ్యక్షులవారికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీ జి. నాగేశ్వరరావు (రాజోలు-రిజర్వుడు) : అధ్యక్షా, నేను శాసన సభలో ఉన్నప్పటినుంచి ఎన్నో budget సమావేశాలలో హరిజన సంక్షేమం, Scheduled Tribes మొదలైనవాటిని గురించి ఎన్నోవివిరాలతో ఎంతో ఆందోళన జరుపుతున్నప్పటికి ప్రభుత్వం ఇంతవరకు కూడా effective పద్ధతులలో పనిచేయడంలేదని నేను చెపుతున్నాను. అనేక విషయాలలో అశ్రద్ధ చేయడం జరుగుతున్నది. ఉదాహరణకు రెండవ పంచవర్షప్రణాళికలో 1956-57 సంవత్సరానికి Scheduled Tribes కు కేటాయించినటువంటి 31 లక్షలలో సుమారు 4 లక్షలు మాత్రమే ఖర్చుపెట్టబడింది. అదేవిధంగా Scheduled Castes కు Backward Classes కు కేటాయించిన 24 లక్షలలో సుమారు 4 లక్షలు మాత్రమే ఖర్చుపెట్టబడింది. కేటాయింపబడిన డబ్బును ఖర్చుపెట్టకుండా అశ్రద్ధ చేయుటవలన నియమితకాలంలో ప్రభుత్వం పని పూర్తిచేయలేకుండా ఉన్నది. Scheduled Tribes, Castes యొక్క సంక్షేమం ఎంత చురుగ్గా చేస్తున్నదో దీనివల్ల స్పష్టం అవుతున్నది. ఇంతకాలంనుంచి హరిజన శాసనసభ్యులు చెపుతున్నటువంటి ముఖ్యమైన వివరాలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోకుండా ఉన్నందుకే నిన్నటిరోజున హరిజన శాసనసభ్యులు అసంతృప్తిని వెలిబుచ్చి 'ఎవ్వరము ఈ చర్చలలో పాల్గొనము' అనే అభిప్రాయానికి వచ్చి. ఎంత తక్కువ మొత్తాలు కేటాయించినప్పటికి, హరిజనులకు ఎన్నో అన్యాయాలు

జరుగుతున్నప్పటికి 5, 6 సంవత్సరాలనుంచి ప్రభుత్వాన్నే బలపరుస్తూ వస్తున్నటువంటి శాసనసభ్యులు నిన్నటిరోజున ఎంతో అసంతృప్తితో ఈ నిర్ణయానికి వచ్చారంటే, దీనినిబట్టి అయినా ప్రభుత్వం ఎంతశ్రద్ధ తీసుకోవాలో ఊహించవలసి ఉన్నది.

ఒక గౌరవసభ్యుడు : ఆయనకేమి సంబంధం, కమ్యూనిస్టు పార్టీవారు మా పార్టీవిషయాలు మాట్లాడుతారు ?

శ్రీమతి సుమిత్రాదేవి ; పార్టీ కాదండి ఇది general సమస్య. ఎవరైనా మాట్లాడవచ్చు.

శ్రీ జి. నాగేశ్వరరావు: నేను 1952 సంవత్సరంనుంచి కూడా సంజీవయ్యగారి ఉపన్యాసాలు వింటున్నాను. ఇన్ని సంవత్సరాలుగా ఏరోజునా ఇవ్వనటువంటి ఉపన్యాసం సంజీవయ్యగారు నిన్నటిరోజున ఇచ్చారు. వారు తమయొక్క నిజమైన ఆవేదనను వెలిబుచ్చినట్లుగానే నేను అర్థంచేసుకొన్నాను. వారు ఆవేదన పూర్వకంగా, నిజాయితీతో Cabinet లో పోరాటం చేస్తున్నప్పటికీ ఆ Cabinet గుర్తించకపోవడం చూస్తే నిజమైన ఆవేదనతో బాధపడుతున్న మంత్రిగారు అటువంటి cabinet లో ఉండికూడా ఉపయోగం ఉండదని నా అభిప్రాయం. హరిజనులకు పైపైన ఎన్ని మెరుగులు పెట్టినప్పటికి ఎన్ని పద్ధతులు అవలంబించినప్పటికి అది ప్రధానమైన అభివృద్ధి కార్యక్రమము కాదని చెప్పుతున్నాను. ముందు వాళ్ళయొక్క ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలి. తరువాత ఏమైన చిన్న చిన్న పనులు చేయవచ్చు.

హరిజనుల విషయంలో కళా వెంకటరావుగారు కొన్ని లెక్కలు ఇచ్చారు. వాటిలో బంజరుభూములు, లంక భూములు ఉన్నాయి. లంకభూములలో 9 వేల ఎకరాలు గోదావరిజిల్లాలోని Society లకు ఇచ్చాము అంటున్నారు. 11 వేల ఎకరాలు పాటకు పెట్టాము అని చెపుతున్నారు. అలాగే పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాలలో కూడా కొన్ని అంకెలు చెప్పారు. 9 వేల ఎకరాలు Society లకు ఇస్తూ 11 వేల ఎకరాలు ఎందుకు పాటకు పెట్టవలసివచ్చింది? మొత్తం ఈ లంకలన్నీ కూడా హరిజనులకు ఇచ్చి వారియొక్క ఆర్థిక అభివృద్ధిని ఎందుకు కాంక్షించకూడదు ? శివ వంతు ఇస్తామని పాటకుపెట్టాలని G. O. చేసి ఆ మూడవవంతు పేరుతో కొంతభాగాన్ని Harijan Society ల చేతులలోనుండి, backward class చేతులలోనుండి లాక్కొని పాటకుపెట్టి భూస్వాములకు, పెద్దరైతులకు కట్టబెడుతున్నారంటే ఆచరణలో హరిజనులయొక్క, వెనుకబడిన జాతులయొక్క సంక్షేమంకొరకు ప్రభుత్వం ఎట్లా చేస్తున్నది కళా వెంకటరావుగారు చెప్పిన లెక్కల ప్రకారం బోధపడుతోంది. Society లకు ఇచ్చిన 9 వేల ఎకరాలు కూడా మామూలు రేట్లలో ఇవ్వడం లేదు. High rate లలో Society లకు ఇవ్వడంవల్ల వాళ్ళు బకాయిపడి ప్రతి

సంవత్సరము జప్తులకు, వేలాలకు గురి అవుతున్నారు. పెద్దరేటు పెట్టి ఆ లంకలు ఇవ్వడంవల్ల హరిజనులకు ఎవిధమైన లాభములేదు. పైగా అనేక కష్టాలకు గురి అవుతున్నారు. అందువల్ల 3 సంవత్సరముల నగటురేటువిధానాన్ని శివ వంతు G. O. ను రద్దుచేసి, ఆ లంకభూములను వెనుకబడిన తరగతులవారి సొసైటీలకు Harijan Society లకు, రైత్వారీ రేటుకట్టి ఇవ్వాలని కోరుతున్నాను. మొన్ననే latest గా ఒక G. O. 1007 చేశారు. " 100 ఎకరాలలోపు లంకభూమి ఉంటే అది అన్నికులాల సొసైటీలకు ఇవ్వాలి " అని. ఇంతకు ముందు వెనుకబడిన తరగతుల Society గాని, Harijan Society గాని 100 ఎకరాలలోపు లంకభూమిని అనుభవిస్తూఉంటే, అది తీసివేసి అన్నికులాల సొసైటీలకు ఇస్తారన్నమాట.

దానివల్ల గ్రామంలో ఒక Society ఉంటే దానికి పోటీగా అన్నికులాల Society ని ప్రభుత్వమువారే ప్రోత్సహించినట్లు కనబడుతోంది. పేదలందరినీ ఒక Society లో చేర్చేపద్ధతిని ప్రభుత్వం అవలంబిస్తే ఆ గ్రామంలో కలహాలు, పేచీలు లేకుండా లంకభూములన్నీ వారు ఐక్యతతో అనుభవించడానికి మార్గం ఏర్పడుతుంది.

ఇక బంజరుభూముల విషయంలో, భూస్వాములు 40, 50 ఎకరాలు ఆక్రమించుకొన్నప్పుడు, అక్కడ హరిజనులు కావాలని petition లు పెట్టుకున్నా ఆ భూస్వామిని తొలగించడానికి ప్రభుత్వానికి శక్తిలేకుండా ఉన్నది. అదే హరిజనులు అయితే ఒక్క నిముషంలో గ్రామాధికారులో లేక తాసిల్దారో వారిని తొలగించి వాళ్ళకు దిక్కులేకుండా చేస్తారు.

బంజరు భూముల విషయంలో అనేక ఉదాహరణలు చెప్పగలను. నెల్లూరు జిల్లాలో పడగండ్ల అనే గ్రామంలో ఒక భూస్వామి 200 ఎకరాలను ఆక్రమించుకుంటే హరిజనులు ఎన్ని పిటీషన్లు పెట్టుకొన్నప్పటికినీ వారికివ్వకుండా ఆ భూమిని ఆ భూస్వామి చేతులలోనే అట్టే పెట్టారు. అదేవిధంగా సూళ్లూరుపేట తాలూకా వాటంబేడు అనే గ్రామంలో 200 ఎకరాల దేవస్థానం భూమి ఉంటే హరిజనులు ఎన్ని పిటీషన్లు పెట్టుకొన్నా ఇవ్వకుండా ఒక భూస్వామి కిచ్చారు. అదే గ్రామంలోని మరొక రెండు వందల ఎకరాలు Madras Milk Society వారికి ఇచ్చారు. ఆ భూమి హరిజనులకు ఎందుకు ఇవ్వకూడదు ? మేము హరిజన సంక్షేమం కొరకు పాటుపడుతున్నాము, హరిజనాభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని చెప్పుకోడానికి మార్గ మెక్కడున్నది ? నేను ఇటువంటి ఉదాహరణలు అనేకంచెప్పి రుజువుచేయగలను. హరిజనులు సం॥ నుంచి చేసుకొంటున్న బంజరు భూములను తీసికొని రాజకీయ బాధితులకు కట్ట బెడుతున్నారు. ఇది ఏమి న్యాయం ? రాజకీయ బాధితులకు యిచ్చిన

భూములు హరిజనులు చేసుకొంటున్నట్లుగా రుజువు చేస్తే తిరిగి ఆ భూములను వారికే ఇస్తాము' అని కర్నూలులో ఉండగా సంజీవరెడ్డిగారు వాగ్దానం చేశారు. కాని వాగ్దానంచేసినప్రకారం జరగడంలేదు. Record తో సహా అనేకవిషయాలు రుజువుచేశాము. కాని ప్రభుత్వం ఏమీ చర్యతీసుకోడంలేదు. కడపజిల్లా కలగోడు అనే గ్రామంలో 30 ఎకరాల భూమి 20 సం॥ నుంచి హరిజనులు చేసుకుం టుంటే వారిని తొలగించి ఆ భూములను రాజకీయ బాధితులకు ఇచ్చారు. 10 ఎకరాల మెట్ట, 5 ఎకరాల పల్లం భూమి ఒక్కొక్క రాజకీయ బాధితుని కివ్వాలని ఒక G. O. ఉన్నది. అటువంటప్పుడు 30 ఎకరాలు ఒక్క రాజకీయ బాధితునికే ఎట్లా యిచ్చారో తెలియదు. హరిజనుల నుంచి భూములు లాగు కొని వారి పొట్ట కొట్టడం, వారికి తిండి లేకుండాచేసి పైనుంచి మొసలి కన్నీరు కార్చడం తప్ప హరిజనులను అభివృద్ధి చేద్దామనే నిజమైన అభిప్రాయంతో మన ప్రభుత్వం పని చేయడంలేదు.

తూర్పు గోదావరిజిల్లా, కొత్తపేట తాలూకాలో 'గంటి' అనే గ్రామం ఉన్నది. అక్కడ 24 ఎకరాల పోరంబోకు భూమిని హరిజనులు 1942 నుంచి చేసుకొంటుంటే 1948 లో 4 సం.ల నుండి వారిని తొలగించి ఆ భూమిని ఒక రాజకీయ బాధితునికి ఇచ్చారు. అయితే ఏ G. O. ననుసరించి హరిజనుల నుంచి ఆ భూమిని తీసుకున్నారో ఆ G. O. ను modify చేయకుండా ఒక రాజ కీయ బాధితునికి యిచ్చారంటే ప్రభుత్వంవారే ఆ G. O. ను ధిక్కరించు తున్నారన్న మాట.

ఇండ్లస్థలాల విషయంలో చాలా జాప్యం జరుగుతున్నది. ఒకవేళ మం జూరు అయినప్పటికిన్నీ, ఆ స్థలంలో ఉండే పెద్దభూస్వామి 'ఇది నేను ఇవ్వను' అంటే ప్రభుత్వం ఏమీ చేయలేకపోతోంది. ఇంకొకచోటు కావాలని pettion పెట్టుకోమని చెబుతున్నారు. ఇంకొకచోట ఎక్కడా స్థలం లేకపోవడం, ఈ విధంగా సంవత్సరాల తరబడి ఆలస్యం జరుగుతున్నది. వారు ఇండ్లులేక బాధలు పడుతున్నారు. నెల్లూరుజిల్లా, కొవ్వూరు తాలూకాలో ఊటుకూరు, రామా పురం అనే గ్రామాలున్నాయి. "మేము డబ్బుయిస్తాము, ఇండ్లస్థలాలు కొని ఇవ్వండి" అని అక్కడి ప్రజలు అంటూంటే 4, 5 సం॥ల నుంచికూడా ప్రభుత్వంవారు ఆ విషయమే పట్టించుకోవడంలేదు. వారు డబ్బు చెల్లిస్తామన్నా కూడ ఇండ్లస్థలాలు యివ్వడానికి అభ్యంతరమేమిటో నాకు అర్థం కావడంలేదు.

భూస్వాములో, పెద్దరైతులో ఆ భూమి కలవారు ఆ భూమి అమ్మము. అని చెపుతుంటూంటే ప్రభుత్వంవారు ఆ భూస్వాములమాటను కాదనలేక, వారిని బాధపెట్టకుండా హరిజనులనే బాధపడమంటున్నారు. అంతేగాని ఆ భూమి తీసికొని హరిజనులకు యివ్వడానికి మన ప్రభుత్వం పూనుకోడంలేదు. ఈ విషయంలో హరిజనులకు వెనుకబడినవారికి ఏమీ సౌకర్యాలు కలుగజేయ

కుండా, బాధపెడుతూ భూస్వాములకూ, పెద్ద రైతులకూ అనుకూలంగా ఉండే విధానాన్ని అవలంబిస్తోంది తప్ప హరిజనసంక్షేమం ఏమీ చేయుటలేదు. హరిజన సంక్షేమం, గిరిజన సంక్షేమం అని మాటలు చెపుతున్నారే కాని ఏమీ చేయుటలేదు.

*శ్రీ బి. అప్పలస్వామి (అమలాపురం-రిజర్వుడు) : అధ్యక్షా, హరిజన సంక్షేమం గురించి మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలర్పిస్తున్నాను. అయితే నిన్నటినుంచీ ఈ సభలోని హరిజనసభ్యులు ఏమీ మాట్లాడకుండా మౌనం వహించారనేదానికి కారణం లేకపోలేదు. మన సంపూర్ణ భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చినతరువాత మన రాజ్యాంగ విధానాన్ని తయారు చేసికొనేటప్పుడు ఎన్నాళ్ళనుంచో వెనుకబడి అష్టకష్టాలు అనుభవిస్తున్న జాతులను అభివృద్ధి చేయాలని, లేకపోతే మానవత్వానికే భంగ కరమని మన రాజ్యాంగవేత్తలంతా నిర్ణయించుకొని వెనుకబడిన జాతులవారికి సౌకర్యం కలుగచేద్దామనే అభిప్రాయానికి దోహదం యిచ్చారు. దానినిబట్టి మన ప్రభుత్వంవారు కోద్దో గొప్పో చేస్తున్నందుకు కృతజ్ఞత చెబుతున్నాను. ఈ విషయంలో కొంత దెప్పుడులుకూడా వున్నాయనుకొంటున్నాను. "హరిజన శాసనసభ్యులకు ఎంతచేసినప్పటికీతృప్తిలేదే, వారు ఎప్పుడునిరాశతో,నిస్పృహతో అసంతృప్తితో ఉంటూంటారు" అనేభావం తక్కిన సిరిజన సభ్యులలోనూ, ప్రభుత్వంలోనూ ఉన్నదనడానికి నేను విచారిస్తున్నాను. దానికి కారణం లేక పోలేదు. అసలు మూలసూత్రం చెబుతాను. హరిజనుల అభివృద్ధికోసం కొన్ని లక్షలుకాదు, కొన్నికోట్లు ఖర్చుచేసినా కొన్ని సంవత్సరాలు ప్రయత్నం చేసినప్పటికిన్నీ ఈ జాతి అభివృద్ధి చెందదనే అభిప్రాయంతో మనం ఉండడం పొరపాటు. తరతరాలనుంచీ, యుగయుగాలనుంచీ, ఎన్నాళ్ళనుంచో ఈ జాతిని అణగద్రొక్కినది ఎవరు ? అందుకు కారణమేమిటి? మానవజాతిని మానవులుగా చూడకుండా మానవత్వాన్నే నశింపచేసినది ఏ జాతి ? ఇంకా ఇట్లానే సాగితే హరిజనాభివృద్ధి కలగదనే నేననుకొంటున్నాను. యుగయుగాలనుంచీ ఈ జాతిని అణగద్రొక్కుతూ ఇప్పుడు ఎన్నిలక్షలు కోట్లు ఖర్చుచేసి ప్రయత్నాలు చేసినా లాభంలేదు. మన స్వాతంత్ర్య భారతదేశంలో పవిత్రమైన గాంధిగారి శిష్యులమని చెప్పుకొనేవారు మనుష్యులను మనుష్యులుగానే చూడ్డం నేర్చుకోవాలని నేను ప్రాధేయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను. అంతేగాదు, వీరికోసం ఎంతఖర్చుచేసినా, ఎన్నిహాస్టల్సు పెట్టినా, ఎన్ని ఉద్యోగాలు ఇచ్చినా ఈ మాలమాదిగలకు తృప్తి లేదే అనేభావం మార్చుకోవాలి.(మాలమాదిగలంతా కమ్యూనిష్టులనే భావం పోవాలి. వారికోసమై కాంగ్రెసు ప్రభుత్వం ఎంత ఖర్చుపెడుతున్నా కృతజ్ఞత చూపించకుండా వారు ఎప్పుడూ కమ్యూనిష్టులకే ఓటు చేస్తున్నారనే భావం కూడ కొంతమందిలో ఉన్నది.)ప్రజాస్వామిక సూత్రాలనుబట్టి చూస్తే స్వేచ్ఛా

ఓటింగు ఉన్నది. ఎవరు ఏ విధంగా ఓటు చేసినా ఎవరికీ అభ్యంతరం ఉండ కూడదని బల్లలెక్కి ఉపన్యాసాలిచ్చే ఈ రోజుల్లో వారి యిష్టంవచ్చిన వారికి ఓటు చేసుకుంటారు. దీనికి వివరాలన్నీ చెప్పాలంటే నాకు time 3 నిమిషాలే యిస్తారేమో, తెలియదు. మనది స్వేచ్ఛా ఓటింగు పద్ధతి. హరిజనులు వారి యిష్టంవచ్చిన వారికి ఓటు చేసుకుంటారు. కమ్యూనిష్టులకే ఎందుకు ఓటు చేస్తున్నారంటే అది వ్యక్తిగతమైన లోపమేకాని, ప్రభుత్వానిదికాదు, హరి జనులదీ కాదు ఆ లోపం. తండ్రి కాంగ్రెసులో వుంటే కొడుకు కమ్యూనిష్టుగా ఎంతమంది లేరు ? మొగుడు కాంగ్రెసు అయితే పెళ్ళాం కమ్యూనిష్టుగా ఎంత మంది లేరు.

ఇటువంటి పరిస్థితులలో ఈ భారతదేశంలో కులతత్వాలను పెట్టుకొని హరిజనులమీద అభాండాలు వేసి వారిని కించపరచవలెననే భావంతో చూడడం మంచిదికాదు. అందుచేత ఈ విషయమై వారిమీద నెపం మోపవద్దని కోరుతున్నాను; హరిజనులను అభివృద్ధిచేయాలంటే ధనవంతుల దగ్గరనుంచి, భూస్వాముల దగ్గరనుంచీ భూములు లాక్కొని వీరికి ఇవ్వనక్కరలేదు. భూసంస్కరణలు తీసుకురావడానికి ఇంకా చాలా time పడుతుంది. భూ సంస్కరణల పేరుతో ఇప్పటివరకూ 300 ఎకరాలున్న భూస్వామికి ఇప్పుడు 30 ఎకరాలలోనికి దిగింది. ఆ ఆస్థిపరుడి ఆస్థులు హరిజనులకు పంచనక్కర లేదు. అనేక బంజరు భూములు, లంక భూములు ఉన్నాయి, దేవస్థానం భూములు, సత్రం భూములు - ఈ విధంగా అనేకరకాలైన భూములున్నాయి ప్రభుత్వానికి. వాటిని హరిజనులకు ఉచితంగా పంచిపెట్టకూడదా ? దేవస్థానం భూములను హరిజన సొసైటీలకు ఇవ్వకూడదా ? అనేక పోరంబోకు భూము లున్నాయి. స్మశానం పెట్టుకొనిన భూములున్నాయి. వాటిని ఉచితంగా ఎందుకు ఇవ్వకూడదు ? గోదావరి, కృష్ణానదులు కనికరించి వేసిన లంక భూములున్నాయి. మళ్లీ కోపంవస్తే ఏ సముద్రంలోనో కల్సిపోయే లంక భూములున్నాయి. అవి ఇవ్వకూడదా ? జమీందారుల, భూస్వాముల నెత్తికొట్టి మాకు ఇవ్వమని మేము అడుగుటలేదు కదా !

హరిజనులకు అటువంటి వేమీ చేయకుండా ఈ హరిజనులకు ఎప్పుడూ నిస్పృహే, నిరుత్సాహమే, అంటే ఏమీ లాభంలేదు. ప్రభుత్వ పోరంబోకు భూములను ధనవంతులు 30 ఎకరాలు, 40 ఎకరాలు, 100 ఎకరాలు - ఈ విధంగా ఆక్రమించుకొంటుంటే మాలమాదిగలు పోరంబోకులోనో, స్మశాన భూమిదగ్గరనో ఒక కొంప కట్టుకుంటే ఆ కొంపను కూలద్రోసి, నాశనంచేసిన ఘట్టాలనేకం ఉన్నాయి. ఈ విషయం ప్రభుత్వానికి తెలియదా ? గ్రామాలలో ఎవ్వరూ కాపురాలు చేయడంలేదా ? కాని ప్రభుత్వంవారు కొన్ని పనులు చేస్తున్నందుకు మాకు తృప్తి లేకపోలేదు.

'ఉద్యోగాలు యిస్తున్నాం, ఉద్యోగాలు యిస్తున్నాం' అన్నారు. వారి జనుల్లో ఎంతమంది ఉద్యోగాలు చేస్తున్నారు ? ఈనాడు గుర్రబ్బళ్లు తోలేవాళ్లు ఎంతమందో చూడండి, అందులో ఎంతమంది మాలవాళ్ళు ఉంటున్నారు?

తహాశీల్దార్లు ఎంతమంది ఉన్నారు; అందులో మాలవాళ్ళు ఎంతమంది ఉన్నారు ? Collectors ఎంతమంది ఉన్నారు; అందులో మాలవాళ్లు ఎంతమంది ఉన్నారు ? దేవస్థానం ఆఫీసుల్లో అనేక వందలమంది పనిచేస్తున్నారు. అందులో ఒకళ్ళిద్దరు మాలవాళ్ళు పనిచేస్తున్నారు. ఊరికే లెక్కలు చెబితే సరిపోదు. ఎంతసేపూ మాలవారికి నిరాశ, నిరాశ అంటే సరిపోదు. మంత్రిగారు చెప్పినట్లు భారతదేశంలో అంతా గాంధిగారి శిష్యులం అని చెప్పుకుంటున్నాం కాబట్టి, మన ఆత్మను యికనైనా మార్చుకు తీరాలి. వాళ్ళనుకూడా మనుషులుగా చూడడం నేర్చుకోవాలి. ఊరికే దూరంగా రొచ్చుకొంపల్లో, రోగాలతో ఉంటున్న వాళ్ళను గుర్తించాలి. మానవత్వం ఏమిటో గుర్తించాలి. వాళ్ళ కొరకు లక్షలు, కోట్లు ఖర్చుపెట్టడం లేదని మాత్రం చెప్పక తప్పదు.

شریمتی شانتا بائی — مسٹر اسپیکر سر— لیڈیز کو زیادہ موقع دیجئے۔

مسٹر اسپیکر— بہت اچھا۔ بہت وقت دیا گیا ہے۔

شریمتی شانتا بائی—یہہ ہریجنوں کا مسئلہ ہے اسواسطے لیڈیز کو وقت ملنا چاہئے

مسٹر اسپیکر—بہت وقت دیا گیا ہے۔ ہر روز لیڈیز کو وقت دیا جاتا رہا ہے۔

శ్రీ యం. రాజారాం (గూటి - రిజర్వుడు) : అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన demand ను సంపూర్ణంగా బలపరుస్తూ వారి దృష్టికి కొన్ని సూచనలు తీసుకరాదలచాను, మా ప్రాంతంలో 10 సం. లుగా అర్జీలు పెట్టుకున్నప్పటికీ వారికి యిండ్లస్థలాలు యివ్వడంలేదు. ప్రస్తుతం మన Budget లో యిండ్ల స్థలాలకు 3 లక్షల రు. లు మాత్రమే కేటాయించారు. ఇది అందుకు ఏమాత్రం చాలదని మనవి చేస్తున్నాను. ఈ యిండ్లస్థలాలను చాలా కొద్దిమందికి మాత్రమే యిస్తున్నారు. అందువలన దానికిగాను యిచ్చే grant ఎక్కువ చేయాలని, మరల వేరే suplementary demand ను ప్రభుత్వం తీసుకరావడానికి ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను.

రేగడినేలలు గల పల్లెలలో మంచినీటి విషయం గురించి ప్రభుత్వానికి మనవి చేయదలచుకున్నాను. పదిపేళ్ళనుండి అంచనహాల్ అనే గ్రామంవారు అర్జీలు పెట్టుకున్నారు. వారికి యింతవరకు నీటి సౌకర్యం కలుగచేయలేదు. ప్రభుత్వం 2, 3 సార్లు estimates కూడా తయారుజేసి కంట్రాక్టర్లుకు యిచ్చారు. ఏకారణాలవల్లనో దానిని చేయుటలేదు. ఇది ఉద్యోగస్థులలో ఉండే నిరుత్సాహమో, లేకపోతే ప్రభుత్వంలో ఉండే చేయలేనితనమో తెలి

యడం లేదు. ఈ అన్యాయమైన విషయాన్ని ప్రభుత్వం వెంటనే గుర్తించాలి. అక్కడ బావులు త్రవ్వితే ఉప్పునీళ్ళు పడుతున్నవి. 10 సం. లుగా ఆ గ్రామస్థులు అలజడిచేస్తున్నా యింతవరకు వారికి సరియైన నీటి సౌకర్యం కల్పించవడలేదు. ఈ విషయం ఎన్నిసార్లు ప్రభుత్వం చెవిన వేసినా వినిపించుకోవడంలేదు.

ఇప్పుడు హరిజన హాస్టల్సు చాలా అభివృద్ధిలోనే ఉన్నవి. అయితే ఈ hostels లో చాలా అవకతవకలు జరుగుతున్న విషయం ప్రతివారికి తెలిసిందే. అయితే యిందులో మంచి Hostels కూడా ఉన్నవి. ఈ విధంగా వీటిలో అవకతవకలు జరగడానికి ప్రభుత్వం చేసే విధానంలో కూడా కొన్ని లోపాలు ఉన్నవి. ఆ లోపాలను ప్రభుత్వంవారు సవరిస్తే చాలా బాగుంటుందని మనవిచేస్తున్నాను. Boarding grants కు గాను ముందు subsidy యిచ్చేవారు, ఇప్పుడుకూడా subsidy వలెనే యిస్తున్నారు, కాని individual Boarding grants అంటూ క్రిందటి సంవత్సరం పెట్టారు. ఇందువల్ల చాలా సంస్థలకు నష్టంకలుగుతున్నదని మనవి చేస్తున్నాను. ఈ విధంగా వ్యక్తిగతంగా grants యివ్వడంచేత కొంతమంది విద్యార్థులు 'నా స్వంతానికి grant యిస్తున్నారు. సంస్థకు కాదు' అని మధ్యలో Hostel నుంచి వెళ్ళిపోతున్నారు. అందువలన చాలమంది పిల్లలు విడిచిపోవడం జరుగుతున్నది. ఇంతకుముందు ఉన్న విధానాన్ని తీసేసి, ఈ పద్ధతిని ఎందుకు తీసుకవచ్చారో నాకు అర్థంకావడం లేదు. కనుక ఈ వ్యక్తిగతంగా యిచ్చే grants రద్దుచేసి, subsidy యిచ్చే grants గానే ఉంచవలసిందని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ధరలు పెరిగిపోతున్నాయని అలజడి పెరిగిపోయింది. యిచ్చే subsidy 10, 15 రు. లు మాత్రమే యిస్తున్నారు. ఇది చాలదు కాబట్టి, 20 రూ. లు వరకైనా పెంచితే ఆ విద్యార్థులు అక్కడ మంచి భోజనం చేయడానికి వీలుగా ఉంటుంది. ముఖ్యమంత్రిగారు గుంతకల్లు వచ్చినపుడల్లా S. No. 404 భూమి కావాలనేవారు వచ్చి, ట్రావెలర్సు బంగళాదగ్గర మంత్రిగారికోసం హాజరు కావడం జరుగుతున్నది. ఎందుకంటే పట్టాలకోసం అంటున్నారు. రెండు సం. లుగా ఈవిధంగా వారిలో అలజడి జరుగుతున్నా ప్రభుత్వం పెడచెవిని బెడుతున్నది. శాసన సభ్యుడుగా ఉన్న నేను రెండు సం. లుగా నాగుడెసుకు పట్టా యిమ్మంటేకూడా ప్రభుత్వం నిరాదరించింది. అక్కడవుండే ఉద్యోగస్తుల నిరుత్సాహమో, నిర్దయో నాకు అర్థం కావడం లేదు. 40 సం. లుగా ఉన్నవారికి కూడా పట్టాలు యివ్వబడలేదు. 'మాకా పట్టాలు యిస్తే మీ కొంపేమి మునిగిపోయిందని' వాళ్ళు ఉద్యోగస్థులను అడుగుతున్నారు. ఆ పట్టాలు యివ్వకపోవడంవలన దురదృష్టవశాత్తు యిండ్లు పడిపోయినా వర్షాలవల్ల కూలిపోయినా, అక్కడ ఉన్న మునిసిపాలిటీ వారు Government rule ప్రకారం మళ్ళీ కట్టుకొనడానికి వీల్లేదని అంటున్నారు. అప్పుడు వాళ్లు ఎక్కడికిపోవాలి?

నా గుడిశకు దగ్గరలోనే ఒక Police Superintendent యొక్క జవానుకు 5 సెంట్లు భూమి చట్టానికివ్యతిరేకంగా 8 సం. ల క్రితం పట్టా యిచ్చారు. ఆ స్థలం ప్రక్కనే ఉన్న నాకు పట్టా యివ్వకపోవడం చాలా శోచనీయమైన విషయం. ప్రభుత్వానికి ఎన్నోసార్లు ఈ విషయం మనవిచేసి యున్నాను. ఈ యిండ్లస్థలాల విషయంలో ప్రభుత్వం శ్రద్ధతీసుకోవడం లేదు. కనుక సాంఘిక సంక్షేమశాఖామాత్యులు దాని విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని ఆశిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ వి. కూర్మయ్య (గుడివాడ - రిజర్వుడు) : అధ్యక్షా! అందరికి 4 నిముషాలపాటు యిచ్చేబదులు 4 గురికే 10, 15 నిముషాలపాటు మాట్లాడ డానికి అవకాశమిస్తే బాగుంటుంది. లేకపోతే కొద్ది సమయములో వారి భావాలను వ్యక్తపరుచలేరు. కనుక ఆ విధంగా చేస్తారని ఆశిస్తాను.

మిస్టర్ స్పీకర్ : శ్రీ కూర్మయ్యగారు చెప్పినది బాగానే ఉన్నది, కాని మొదట ఉన్న నలుగురికే సమయం సరిపోతుంది. అందుకు నాకు అభ్యంతర మేమి లేదు.

శ్రీ వి. కూర్మయ్య : ఇచ్చేదేదో మాట్లాడే 4 గురికైన యివ్వండి.

మిస్టర్ స్పీకర్ : అందరూ మాట్లాడేవారే. ఒకరు మాట్లాడగలరు. ఇంకొకరు మాట్లాడలేరు అనేదేమీ లేదు. ఆ విషయం నాకు సంబంధించింది కాదు. 8 నిముషాలచొప్పున యిస్తాను. అయినంతమందే అవుతారు.

* శ్రీ కె. నాగన్న (కల్వకుర్తి - రిజర్వుడు) : అధ్యక్షా! గౌరవనీయు లయిన Social Welfare మంత్రిగారు ప్రతిపాదించిన demand ను బలపరుస్తూ ముఖ్యమైన విషయాలు కొన్ని తెలియపరచ దలచుకున్నాను.

ఈ Demand పై మన సోదరులు ఎన్నో విమర్శలు, చర్చలు జరిపారు. ఇందులో ముఖ్యంగా హరిజన విద్యార్థులకొరకు, హరిజన హాస్టల్సులో College విద్యార్థులకు 15 రు. లు వేతనం యిస్తున్నారు. అది ఎంతమాత్రమూ చాలదు. నేను యిక్కడ Hostel కు వెళ్ళి వారి పరిస్థితులన్నీ స్వయంగా తెలుసుకున్నాను. హరిజనులకు మేలు కలుగజేసే నిమిత్తము చాలవరకు కృషి చేస్తున్నది. కాని ముఖ్యముగా హరిజన విద్యార్థులకొరకు, కాలేజీ విద్యార్థు లకూ, హైస్కూలు విద్యార్థులకూ నెలకు 15 రూ. లు ఉపకారవేతనము ఇస్తు న్నారు. ఈ 15 రూ. లతో వారు తిండితినడం చాలా ఇబ్బందిగా ఉన్నదని నేను హాస్టల్సుకు వెళ్ళి వారి పరిస్థితులు తెలుసుకున్నాను. ముఖ్యముగా కాలేజీ విద్యార్థుల విషయంలో ప్రభుత్వమువారు ఇస్తున్న 15 రూపాయలూ చాలవు. వారి తిండి విషయంలో ప్రభుత్వంవారు తప్పకుండా ఎక్కువ సహాయం చేయా

లని కోరుతున్నాను. ముఖ్యముగా పల్లెటూళ్ళలోని విద్యార్థులకు ఇంతవరకు స్కాలర్‌షిప్పులు అందలేదు. 1956-57 వ సంవత్సరం స్కాలర్‌షిప్పులుకూడ రాలేదని వారు ఎంతో గోలచేస్తున్నారనే విషయాన్ని ప్రభుత్వంవారి దృష్టికి తీసుకువస్తున్నాను.

బంచిరాయి భూమిలో 10 శాతమును మినహాయించి మిగతా భూమిని హరిజనులకు ఇవ్వవలెనని గౌ. రంగారెడ్డిగారు రెవెన్యూ మినిష్టరుగా ఉన్నప్పుడు నియమావళిని ఏర్పాటు చేసినప్పటికీ ఆ విధంగా హరిజనులకు భూములు ఇవ్వబడడంలేదు. హరిజనులు సాగుచేసుకుంటున్న భూములపై తావానులు విధించి వారిని వెళ్ళగొట్టడం జరుగుతున్నది. ఈ విధంగా తావానులు విధించి బేదఖల్ చేస్తున్నారు కనుక తావానులను మాఫీచేయాలని నాయొక్క మనవి. 5 సంవత్సరముల క్రితం ఆలంపూరు తాలూకాలో హరిజనులకు ఇండ్ల స్థలములను ఇచ్చే విషయమై నాలుగు, ఐదు వందల రూపాయలను సబ్ ట్రెజరీలో డిపాజిట్ చేయడం జరిగింది. యీ విషయం అప్పుడు సోషల్ వెల్‌ఫేర్ శాఖకు మంత్రిగా ఉన్న శంకర్‌దేవ్‌గారికికూడ తెలుసును. హరిజనులకు భూమి నిమిత్తం తహశీల్‌దారుగారికి, డెప్యూటీ కలెక్టరుగారికి, కలెక్టరుగారికికూడా వ్రాసుకోవడం జరిగింది. అప్పుడు ఆలంపురం తాలూకా రాయచూరు జిల్లాలో ఉండేది. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ మూలంగా రాయచూరు మైసూరుకు వెళ్లిపోయింది. యీ మార్పువల్ల ఇంతవరకూ ఆ స్థలం హరిజనులకు ఇంకా మంజూరు చేయలేదు. ఆలంపూరు ఇప్పుడు మహబూబునగర్ జిల్లాలో చేర్చబడింది. కాని ఇంకా యీ కాగితాలు రాయచూరు జిల్లానుంచి రాలేదుకనుక దీని విషయమై శ్రద్ధ తీసుకోలేను. హరిజనులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేసే విషయంలో మంత్రిగారు ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. మంచి నీటి బావులకొరకు ఎన్ని అర్జీలు పెట్టుకొన్నా ఇంతవరకూ చర్య తీసుకోలేదు. షెడ్యూల్డు కులములకు సంబంధించిన యీ డిమాండుకు చాలా తక్కువ కేటాయించబడినదని సోదరసభ్యులు చాలామందికూడా చెప్పినారు. ఈమొత్తమును ఎక్కువ చేయవలెనని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఆ విధంగా హరిజనులను అభివృద్ధి చేయవలెనని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

*శ్రీ కె. నరసయ్య (సిరిసిల్ల-రిజర్వుడు) : అధ్యక్షా, హరిజన సంక్షేమ మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటు ప్రతిపాదనలపైన గౌ. సభ్యులు చాలా మంది మాట్లాడారు. ఈ శాఖ పరిపాలనలో జరుగుతున్నటువంటి మంచి చెడ్డలను గురించి వారు ఎంతో ఉత్సాహంగా చెప్పారు. ఈ పరిపాలన బ్రిటిషు సామ్రాజ్యవాదుల పరిపాలనవలె, నిజాం ప్రభువు పరిపాలనలవ ఉన్నది. బ్రిటిషువారి చేతులనుంచీ, నైజాం చేతులనుంచీ, ఈ పరిపాలనను తీసుకున్నతర్వాత కూడా ఆదే విధంగా దానిని కొనసాగిస్తున్నా

రనీ, ఏదో కాలక్షేపంగా మాత్రమే దీనిని సాగిస్తున్నారని అనుకోవలసి వస్తున్నది. భోగ విలాసాలతోనూ అట్టహాసాలతోనూ మాత్రమే పరిపాలనను నడుపుతున్నట్లు కన్పడుతున్నది. కాని ప్రజలకు ఉన్న ఇబ్బందులేమిటి, ప్రజలు పడుతున్న కష్టాలేమిటి, వాళ్ళకున్న సమస్యలేమిటి అనే వాటిని గమనించి ప్రజలకు మేలు కలిగేరీతిగా యీ పరిపాలనను నిర్వహించడం లేదని అనేకమంది విమర్శించారు. ఈ ప్రభుత్వం ఏదో కాలక్షేపం చేయడానికి గాను పనిచేస్తున్నట్లు కన్పిస్తున్నది. సిరిసిల్ల తాలూకాలోని సాతరాసుపల్లి గ్రామంలో దాదాపు వంద కుటుంబముల హరిజనులు 10, 12, 20 సంవత్సరములుగా ఇండ్ల స్థలములకు భూమి కావలెనని ప్రభుత్వానికి కలెక్టరుకు, తహశీల్ దారుకూ దరఖాస్తులు పెట్టుకొనిఉన్నా ఇంతవరకూ వారికి ఆ స్థలములు ఇవ్వబడలేదు. వాళ్ళు ఎన్నిసార్లు తిరిగినా ఆ స్థలము ఇయ్యబడనందున వారిలో నిరుత్సాహమూ, నిస్పృహ కలిగినాయి. ఆఖరుకు వారు కట్టిన ధరావత్తునైనా తిరిగి ఇస్తారా లేదా అని సందేహించవలసి వస్తున్నది. సిరిసిల్ల గ్రామంలో దండు బొగడ అనే బొగడదగ్గర పోరంబోకుభూమి దాదాపు 20,30 ఎకరాలున్నది. ఆ గ్రామంలో ఉంటున్న హరిజనులు యీ భూమికొరకు ఎంతో కాలంగా దరఖాస్తు పెట్టుకొని ఉన్నారు. ఇప్పుడు హరిజనులు నివసిస్తున్న భూమి పల్లపు భూమి ఐనందువల్ల వర్షాకాలంలో వాళ్ళు చాలా ఇబ్బంది పడుతున్నారు. పల్లపుభూమి కావడంవల్ల ఇళ్ళలోకి కూడా నీరువస్తున్నది. దోమలవల్ల బాధ పడుతున్నారు. అందువల్ల పోరంబోకు భూమిని ఇప్పించవలసినదని ఆరేడు సంవత్సరములుగా దరఖాస్తులు పెట్టుకున్నారు. ఆ భూమిని అక్కడ వున్నటువంటి కాంగ్రెసు పెత్తందారు తన స్వంతదొడ్డిగా ఉపయోగించుకొంటున్నాడు. అది పోరంబోకు భూమి ఐనప్పటికీ హరిజనులకు ఇవ్వడానికి అభ్యంతరం పెడుతున్నాడు. మండపల్లి అనే గ్రామంలో 11 ఎకరాలభూమి ఇండ్ల స్థలాలకు కావలెనని చాల కాలమునుంచీ రెండు మూడువందల హరిజన కుటుంబాల వారు దరఖాస్తులు పెట్టుకున్నారు. పైరవీ చేస్తున్నారు, కాని అక్కడున్న భూస్వామి రెడ్డిగారు ఆ భూమిని ఒక హరిజనుని సహాయముతో తన పేర వ్రాయించుకున్నారు. తనకు ఆ హరిజనుడు ఆ భూమిని అమ్మినట్లుగా వ్రాయించుకున్నాడు. ఆ భూమిని హరిజనులకు ఇండ్ల స్థలాలుగా ఇవ్వకుండా ఆటంక పరిచాడు. యీ సంగతిని రాజమణీదేవిగారికి అప్పుడు హరిజన మంత్రిగా ఉన్న శంకర్ దేవ్ గారికి తెలియచేసుకుంటే వారు కొంత కలుగచేసుకుని రెండు ఎకరాలు భూమి హరిజనులకు ఇచ్చేటట్లు చేశారు. మెట్టభూమి కబ్జాక్రింద ఇచ్చి వంకలు, చౌడులు గల పనికిరాని భూమిని హరిజనులకు ఇవ్వడం జరిగింది. ఈ విధంగా హరిజనులకు అన్యాయం జరిగింది. అందులో పనికివచ్చే భూమి అంతా ఆ రెడ్డిగారికి పోయింది. మరుపాక గ్రామములో గ్రామానికి దగ్గరగా 80 ఎకరాల బంజరుభూమి ఉన్నది. ఆ భూమిని హరిజనులకు ఇవ్వవలసినదని

దరఖాస్తులు పెట్టుకోవడం జరిగింది. బుట్టిరాజారాంగారికి ఆ విషయం తెలుసును. ఆ భూమిని హరిజనులు ఎన్ని వేల రూపాయలు కట్టుకున్నా వాళ్ళకు దక్కకుండా చేస్తున్నారు.

తిప్పాపురం, వేములవాడ వద్ద, హరిజనుల ఇళ్లలోనే వాగు పోతూ ఉంటుంది. ఆ వరద వచ్చినప్పుడల్లా వాళ్ల ఇళ్లల్లో ఉండే సొమ్ములు మొదలగునవి అన్ని ఆ వాగులో కొట్టుకుపోతూ ఉంటాయి. ఆ వరద వచ్చేంతవరకు ఈ ప్రజలు అక్కడ దగ్గరనేఉన్న ఒక సడకులో ఉంటూ, వరద తగ్గిపోయిన తరువాత ఇళ్ళకు రావలసి యుంటుంది. వీళ్లు నివసించడానికి చాలా బాధలు పడుతూ ఉంటారు. పందిళ్లు వేసుకొని తడకలు వేసుకొని అనేక విధాలుగా కష్టపడుతూ పైరవీ చేసుకొంటూ ఉంటారు. వీరు తిప్పాపురంలో దాదాపు 700 ఎకరాలు సాగుచేస్తే, దాని ఫలితము వాళ్ళకు ఏమాత్రం దక్కలేదు. అక్కగల్లి అనే గ్రామంలో అక్కడ భూస్వామి గోపాలరావు అనే అతను 40 ఎకరాల బంజరు భూమిని హరిజనులకు ఇస్తామని చెప్పి, రెండు మూడు సంవత్సరములు దున్నిన తరువాత, ఆ భూమిని ఆ ఊర్లో లేనివారి పేర, ఎక్కడో బొంబాయి, మద్రాసు పోయిన వారి పేర పట్టాచేసి, ఈ సవంత్సరం ఆ భూమిని అక్కడ రైతులనుండి బేదఖలుచేసి, హరిజనుల భూమిని తన ఆస్తిలోకి తీసుకొంటున్నాడు. Election ప్రచారంసందర్భంలో సాంఘిక సంక్షేమ మంత్రి గా. సంజీవయ్యగారు కూడ అక్కడికి వచ్చియుండి అక్కడి పరిస్థితులు చూచినారు. కంచెర్ల అనే గ్రామంలో దాదాపు 20,30 ఎకరాలు బంచరాయిని దున్నుకొంటూఉంటే, అక్కడఉన్నటువంటి భూస్వామి యశ్వంతరావు వాళ్ళందరిని బేదఖలుచేసి, అక్కడ తన పటుత్వాన్ని సాధించాలని, ఆ బీదలకు భూమి దక్కకుండా చేయాలని, వారిని ఎప్పటికీ తన బానిసలుగా ఉండేటట్లు మార్చుకోవాలని, లేనిపోని కొట్లాటలు పెట్టి, అనేక విధాలుగా తగాదాలు పెడుడూ, వాళ్ళకు ఆ భూమి కాకుండా చేస్తున్నాడు.

మిస్టర్ స్పీకర్ : మీ time అయిపోయింది. దయచేసి కూర్చోండి.

శ్రీ యన్. శ్రీనివాసరావు (తాడేపల్లిగూడెం-రిజర్వుడు): అధ్యక్షా, మృదుమధురమైనభాషలో భావగంభీరంగాసభ్యులకు చల్లగాసంజీవినిప్రోత్సహించేటటువంటి సంజీవయ్యగారు ఇచ్చినటువంటి ఈ demand ను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. కాని, ఆ భావములో ఉన్నటువంటి మృదుత్వము, ఆ భాషలో ఉండేటటువంటి పటుత్వము, ఆ డబ్బులోమాత్రం మాకు కన్పించనందుకు విచారిస్తున్నాను. అయితే ఈ అస్పృశ్యతా నివారణ కోసం ప్రభుత్వము ఎంతవరకు చేయగలుగుతుంది అనే విషయం గురించి నేను ఎప్పుడూ శాసనసభలో చెప్పుతూనే ఉన్నాను. ఒక్క ప్రభుత్వము చేస్తే జరిగేటటువంటిది కాదిది. ఈ అంటు

దోషం పోగొట్టుకోవాలని రామానుజాచార్లు దగ్గరకు మేము పరుగిడితే, ఆయన మాకు వైష్ణవమతం ఇచ్చాడు. కాని మాల వైష్ణవులు, మాదిగ వైష్ణవులు మిగిలిపోయారు. ఇది బాగాలేదని యేసుక్రీస్తు దగ్గరకు పరుగిడితే, ఆయన మాకు క్రైస్తవమతాన్ని ఇచ్చాడు. కాని మాల క్రైస్తవులు, మాదిగ క్రైస్తవులు మిగిలిపోయారు ఛీ! ఇదికూడ బాగలేదని వర్గరాహిత్య సమాజానికి వెళ్ళాలని Karl Marx దగ్గరకు పరుగెత్తి ఏమండీ! మమ్ములను మీ పార్టీలో చేర్చుకొని ఈవర్ణసమస్యను తీసివేయండి అంటే, దాంట్లో చివరకి మాల comrade, కమ్మ comrade, రెడ్డి comrade మిగిలిపోయారు. ఇంత పటుతరమైనటువంటి విష బీజాలతో కూడుకొన్నటువంటి కులతత్వ రాక్షసిని ఈ కొద్ది లక్షలతోనో, కోట్లతోనో పోగొట్టడమనేది సాధ్యమైన విషయంకాదు. మిత్రుడు బొజ్జా అప్పలస్వామి చెప్పినట్లు

"బ్రాహ్మణః క్షత్రియో వైశ్యః త్రయోవర్ణాః ద్విజాతయః,
చతుర్థ యేక జాతిస్తు శూద్రో నాస్తితు పంచమః"

అనేది మనువు వ్రాసినటువంటి మను ధర్మములో ఉన్నది. ఆ చట్టములో అస్పృశ్యులు అనేవారు లేరు. పంచములు అనేటటువంటివారు లేరు. ఇంతే కాకుండా గీత అందరికి తెలిసిందే.

"గీతను బోధసేయు నెడ గ్రీడికి కృష్ణుడు చెప్పలేదె
నా చేతనె నాల్గు జాతులు సృజింపబడెన్
గుణ కర్మ భేదతా హేతువుచేతనంచు
మన కెల్లను గీత ప్రమాణమే కదా
బ్రాతిగ చెప్పరయ్య ఇక పంచమ జాతి ఇదెట్లు వచ్చెనో"

అనేకమంది కాంగ్రెసువారు, పెద్దలు, సంఘసంస్కర్తలు అనేక గ్రంథాలు వ్రాసి అనేక విధాలుగా మార్పుచేస్తే వారినిగురించి ఒక అభినందన మాత్రంలేదు. తిట్లుకార్యక్రమం, విమర్శ కార్యక్రమం ఉన్నదిగాని అభినందనలు మాత్రంలేవు. ఈవేళ ఇళ్ళ స్థలాలు గురించి మాట్లాడుతున్నప్పుడు రెండువందల కోట్లరూపాయలు కనుక మనను ఈరోజున బడ్జెటులో వేసుకొన్నట్లయితే మళ్ళీ నూతనోత్పత్తి జరిగే సంతానానికి కాకుండా ప్రస్తుతము ఉన్నటువంటి ఉత్పత్తికైనా సరాసరి సరిపోతుందా అనే అనుమానం వస్తున్నది. దేశంలో భూదానాలు జరుగుతున్నాయి. దేశంలో సంఘసంస్కరణలు జరుగుతున్నాయి. కాని అన్ని గ్రామాలలో ఉన్నటువంటివారు ఏదో రాజకీయ పార్టీకి అంకితమై ఉన్నారు. ఈవేళ ఒక హరిజనుడికి భూమి ఇచ్చేవిషయం వచ్చేటప్పటికి, Communists United Front వీళ్ళంతా against అవుతారు. కమ్యూనిస్టులలో భూస్వాములు ఉన్నారు. ధనవంతులు ఉన్నారు. మా నర్సాపురంలో ఏమి

తక్కువ ఉన్నారా? వంద, రెండువందల ఎకరాలుగలవారు ఉన్నారు. పెదపాడు comrades ఉన్నారు. అటువంటి ప్రాంతాలలో, '5 ఎకరాలు 10 ఎకరాలు భూమి ఇస్తున్నాము, మాది సిసలైన Socialism; Socialist pattern కాదుఇది, మేము వర్ణరాహిత్యమైన సమాజమును నిర్మించేవాళ్ళము' అని ఆదర్శ ప్రాయంగా ప్రతివారు ముందుకువచ్చి ఏమైనా కొంత దానముచేస్తే సరి పోతుంది తప్ప వేరే విధంగాకాదు. కాని భూదానము సంగతి అట్లా ఉంచి, మేము అసలు గర్భదరిద్రులుగా ఉన్నాము. అన్ని విధాలుగా దరిద్రులుగా ఉన్నాము. జ్ఞానదరిద్రులుగా కూడ ఉన్నాము మేము. దీనినైనా పోగొట్ట డానికి అన్ని పార్టీలవారు కలసి కృషిచేస్తే బాగుండేది. కాని పార్టీలలో ఎవరికి వారే, ఏ గ్రూపుకు వారే, ఏశాఖకు వారే ఈ విధంగా వారివారిలోనే వివా హాలు జరుగుతున్నాయి. మా సోదరీమణులు అంతర్వర్ణ వివాహాలు చేసుకొన్న ట్లయితే బాగుంటుంది, దానికి ప్రోత్సాహమివ్వవలసిందని చెప్పారు. మన ఆంధ్ర రాష్ట్రంలో అంతర్వర్ణ వివాహాలు కూడా సుమారుగా చేశారు. మా హరిజన స్త్రీలను చాలామంది ఇతర రాష్ట్రాలవారు చేసుకొన్నారు. కాని వారు అందుకు, ఇందుకు పనికిరానట్టి స్థితిలో ఉంటున్నారు. నా సోదరికి కూడా అటువంటి వివాహము జరిగింది. కాని రేపు చనిపోతె కనీసం ఆ చేసుకొన్నటు వంటి ఆ caste comrade తన స్మశానంలోనైనా తీసుకువెళ్ళి పాతిపెట్టించ గలుగుతాడా అనేటటువంటి చింత నాకు చాలా ఉన్నది. అటువంటి మార్పు జరుగకుండా, కేవలం అక్కడ నాలుగు వివాహాలు చేశాము, ఇక్కడ 4 వివాహాలు చేశాము అని ఆ విధంగా ప్రయత్నం చేసినంతమాత్రాన అస్పృశ్యతపోదు. అయితే ఇది మా జన్మహక్కు అని మేము పోరాడి సంపా దించుకోవలెనా, లేక మీలో మానవ పరిణామము రావలెనా అంటే రెండూ కావాలని నేను కోరుతున్నాను. భారతదేశంలో పుట్టినటువంటి వారికి, భారత Constitution ప్రకారంగా భారతదేశంలో తన శాయశక్తులా కష్టపడి శ్రమచేసే టటువంటి శ్రమ జీవికి, ఆది ఆంధ్రుడని, ఆది ద్రావిడ అని, ఆది కర్నాటక అని ఆ విధమైన ఏదో చరిత్ర కలిగినటువంటి మాకు ఈ రోజున చాలా హక్కులు లోపముగ ఉన్నమాట వాస్తవము. అందుచేత ఆ హక్కులను గురించి మేము కొంచెము మాట్లాడ వలసియుంటుంది. మిగతావారు సానుభూతిగా ఉండ వలసి యుంటుంది. ఈ సందర్భంలో నేను 1, 2 సూచనలు మాత్రం చేయదల చాను. సమయ దరిద్రత వలన ఎక్కువ చెప్పలేను. ఈనాడు ప్రభుత్వము అనేక కమిటీలు వేస్తున్నారు. ఉదాహరణకు Medical Committee వేస్తున్నారు. తరువాత Planning Committees వేస్తున్నారు. వాటిలో ఎక్కువ మంది హరి జనులను తీసుకోడానికి అవకాశమున్నది. ప్రేమగల తల్లి ఏమి చేయాలంటే- బక్క బిడ్డకు మంచి nourishment ఇవ్వాలి. కనుక చాలా కార్యభారాలు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రిగారు గాని, ఇతర మంత్రులు గాని కమిటీలు వేసే

టప్పుడు వాటిలోకూడా హరిజనుల నెవరినైన వేసినట్లయితే, ఏమైనా సహాయం చేసుకొంటారేమో అని ఆలోచించవలసియున్నది. అట్లాగే Medical Board విషయంలో convention ఉన్నదని అన్నారు. ఆ convention ప్రకారం తప్పకుండా Medical Board లో హరిజనుని వేస్తామని చెప్పుతున్నారు. నేను ఒక విషయం మనవిచేస్తున్నాను. ఒక సెమినార్ ఏర్పాటుచేసి చూడండి. హరిజనులలో ఎంతమంది డాక్టర్లు, యాక్టర్లు, కవులు, గాయకులు ఉన్నారో, వారియొక్క సంగీత సాహిత్య విద్యావిలాసాలన్నీ అందరికీ తెలుస్తాయి. ఈ సంఘం హరిజనులను, ధనరూపేణాగాని, శాసనాల ద్వారాగాని ఎన్ని విధాల అరికట్టినా, వాటి నన్నిటిని ఛేదించుకొని బ్రహ్మాండమైనటువంటి వ్యక్తులు తయారయినారు. శ్రీ జాషువా కవి, లాయర్సులో డాక్టర్ అంబేద్కర్, సరస సంగీత సాహిత్యాలలో ప్రవీణుడైన సంజీవయ్య, సిరిదాసయిన నన్ను - చూడండి.

శ్రీ డి. సంజీవయ్య : "సిరిదాసైన నన్ను చూడండి" అని చెప్పటానికా ఇదంతా—(నవ్వు)

శ్రీ ఎన్. శ్రీనివాసరావు : స్టేటువైడ్‌గా, ఒక సెమినార్ ఏర్పాటు చేస్తే యివన్నీ తెలుస్తాయి. గ్రామాలలో పరిస్థితి చూస్తే యింకా అధ్వాన్నంగావున్నది. ఆ పద్ధతిలో పూర్తిగా మార్పురావాలి. "నేను class-less society కి చెందిన వాడనేగాని, మా పెద్దమ్మ ఒప్పుకోదు" అంటాడు ఒక కామ్రేడ్. "మా ఇంట్లో వెధవఆమె ఉన్నది. ఆమెకు ఆచారం ఉన్నది. అన్ని చోట్ల కలిసే భోజనము చేద్దాముగాని మా ఇంటివద్ద మాత్రం పేకుప్పల చాటున భోజనం చేయండి" అని ఒక కాంగ్రెసు వాది అంటాడు. మన (ప్రభుత్వం) వారుకూడ అస్పృశ్యతా నివారణగురించి వాల్ పోస్టర్సు అచ్చు వేయించి, Welfare Board Director గారి గోడకు తగిలించారు. అక్కడకాదు, గ్రామాలలో ప్రచారం కావాలి. సినిమా రీల్సుద్వారాకూడా ప్రచారం చేయాలి. గ్రామాలలో ఎక్కువగా స్త్రీలలో ప్రచారం కావాలి. హరిజనుని ముట్టుకుంటే గుడ్డయితే తడపమన్నారు. చెంబు అంటుకుంటే కాల్చమన్నారు. వంకాయలను అంటుకుంటే నీళ్ళతో కడగమన్నారు. సిల్కు చీరెను అంటుకుంటే పసుపునీరు చల్లమన్నారు. కాల్చివేస్తే మంచిదికదా? ఇదంతా ఉపాయం డిపార్టుమెంటుగా ఏర్పడింది. దీనికింతో ప్రాముఖ్యతనిచ్చి డ్రైవ్ తీసుకుంటేనే గాని జరిగే విషయంకాదు. ఈ సంఘంలో అస్పృశ్యులు విశేషంగా వున్నారు. ఈ సెక్యూలర్ స్టేటులో అందరుకలసి దేశాన్ని ముందుకు తీసుకువెళ్ళా లంటున్నారు. డెవలప్ చెయ్యాలంటూ అందరూ చెబుతారు. డెవలప్ అయిన వాడినే డెవలప్ చేస్తే పొట్టపగులుతుంది. Undeveloped areas లో ప్రత్యేకించి కొన్ని నిధులుపెట్టి సమానంగా develop చేస్తే తప్ప లేకపోతే

uneven development వస్తూనే వుంటుంది. గ్రామాలలో పంచాయితీ బోర్డు అధ్యక్షులుగా అన్ని పార్టీలవారు, కులాలవారు ఉంటున్నారు. హరిజనుడుని అధ్యక్షునిగా పెట్టినట్లు ఎక్కడా కనపడదు. ప్లానింగులోగాని, దేనిలోనైనా హరిజనులకు ఎక్కువ డబ్బు కేటాయించామని చెపితే ఏమిలాభం? దానిని ఖర్చుపెట్టే విధానంలో లోపము వున్నదని మనవిచేస్తున్నాను. గుంటూరులో 3 లక్షలు రూపాయలు యిండ్ల స్థలాలకోసము యిస్తే, ఎస్టిమేట్సు తయారు కాక రెండు లక్షలు మురిగిపోయినాయి. ఈ ప్రకారం చేస్తే, బడ్జెటులో 10 కోట్లను పెట్టుకున్నప్పటికీ ఆచరణలో ఏమీ కనబడదు. హరిజనుల యిక్కట్లను తొలగించి అభివృద్ధిలోకి తీసుకురావలెనంటే, మన కాబినెట్ ఆ విషయంలో ప్రత్యేకంగా సమావేశమై మనకున్న లంక భూములు, బంజరు భూములు, రాజకీయ బాధితులకు, హరిజనులకు, గిరిజనులకు మధ్య పేచీ లేనివి ఎన్ని వున్నవో, వాటిని ఏ రూపములో హరిజనులకు యివ్వగలమో శ్రద్ధగా పరిశీలించి చూడాలి. ఒక decision కు వచ్చి అమలులో పెట్టాలి. Field Labour Societies ఉన్నాయి. వాటికి సకాలంలో డబ్బు యివ్వటం లేదు. ఇవి కొన్నివందల సంఖ్యలో ఉన్నాయి. వీటికిఒక Finance Corporation ఏర్పాటుచేసి సకాలంలో ధనసహాయం చేస్తే ఎక్కువసహాయం లభిస్తుంది. హరిజనులలో వట్టి సోంబేరులులేరు. చర్మకారులు, బుట్టలు అల్లేవారు, నేతవారు ఎందరో ఉన్నారు. రాయలసీమలోను, గుంటూరులోను 30 వేలమంది నేతవారు హరిజనులున్నారు. వీరందరినీ సొసైటీలద్వారా ధనసహాయంచేసి పైకి తీసుకువస్తే హరిజనుల క్షేమమేకాదు, దేశక్షేమమని మనవి చేస్తున్నాను. మనమే initiative తీసుకొని cooperative basis మీద వారిని పైకితీసుకురావడానికి పూనుకుంటే మనము నిర్మించాలనుకుంటున్న సోషలిస్టు సమాజానికి దోహదం అవుతుంది.

ఇంకొక విషయం. ఈనాడు రెండువందలకోట్ల రూపాయలు యిచ్చినా తీరని ఇండ్లస్థలాలసమస్య మనవిచేస్తాను. ఒక ప్రత్యేక కమిటీనిగాని, కమిషనర్‌నుగాని ఏర్పాటు చేసి, అసలు ఇండ్లులేకుండా నివశిస్తున్న వారు ఎంతమంది వున్నారో, సగటున ఎంతమంది హరిజనులకు యిళ్లు ఉన్నవో. ఆ ఇండ్లలో గాలిగాని, వెలుతురుగాని రావడానికి అవకాశం ఉన్నదో లేదో, ఎంక్వైరీ చేయమని కోరుతున్నాను. గ్రామములో మూడురకాల భూములున్నవి. 1). భూస్వాముల చేతులలో ఉంన ఎంక్రోచ్‌మెంటులో ఉండబడిన భూములు. వాటిని 24 గంటలలో evict చేయించి ప్రభుత్వం యివ్వలేదా? అటుల యిప్పించలేకపోతే ఎవరైనా విదేశస్థులు, విజ్ఞానవంతులు వచ్చిచూస్తే యీ పరిపాలన సరైనదని, ప్రభుత్వం పటిష్టమైనదని అనుకుంటారా? 2). పోరంబోకు భూములున్నవి. ఈ భూములు

ఎన్నివున్నవో ఒక సర్క్యులర్ పంపి లెక్కలు తెప్పించవచ్చు. 3).గ్రామాలలోని పంచాయతీబోర్డ్సు allotment హరిజనులకు ఇవ్వడానికి plan లోనుంచి, కొంత హరిజనఫండ్ నుంచి కొంతధనము సేకరిస్తే పనిజరుగుతుంది. 4). వినోబాభావే గారికి భూదానమని ఇస్తున్నారు. అవిధంగానే హరిజనులకు గృహాలకోసం అన్ని పార్టీలవారుకూడ ఆయా పార్టీలవారు ఇంతంత భూమి యిస్తామని ఆ ప్రకారం కొంతభూమి సేకరించాలి. వారికి ఇండ్లుకట్టేవిషయంలో ఊరికి దూరంగా కట్టు కోమని చెప్పేవారేగాని, కమ్యూనిస్టుస్సు, ఫెడరేషనిస్టుస్సు, నేషనలిస్టుస్సు— వీరంతా కలిసి మనమంతా ఒక కామన్ కాలనీ కట్టుకుందామని ఎందుకు ముందుకురారు? ఏ కామ్రేడ్ రెడ్డిగారో, ఎవరైనాసరే అటువంటి ఆశయంతో ముందుకువస్తే ఆయనతో పదిమంది రెడ్లు, పదిమంది కమ్మవారు, పదిమంది మహమ్మదీయులు వస్తారు. అందరుకూడ రావటానికిసిద్ధపడితే అవిధంగా ఒక combined సంస్కృతి నిర్మించటానికి సావకాశం ఉంటుంది. కమ్యూనిస్టులుగాని, నేషనలిస్టులు గాని మాలవాళ్ళకు ఒకచోట స్థలం యిమ్మని ఒక పిటిషన్ పట్టుకునివచ్చి, యిక్కడ అసెంబ్లీలో ఉపన్యాసాలు దంచితే వారి సానుభూతి వస్తేరావచ్చును. కొన్ని వోట్లు రావచ్చును. గాని అసలు సమస్య ఎట్లా పరిష్కారం అవుతుంది? హరిజనులను అభివృద్ధిచేయాలనేదానిలో ఏపార్టీకి భేదాభిప్రాయంలేదు. గ్రామా లలో సిరిసంపదలు కలిగిన ధనాఢ్యులున్నారు. దానాలుచేసి కాలేజీలు కట్టిస్తు న్నారు. గుర్రాలకు, పశువులకు కొట్టాలు కట్టిస్తారు. అటువంటివారు ఒక్కొక్క గ్రామంలో నాలుగు ఎకరాలు చొ॥ అయిదు ఎకరాలు చొ॥ హరిజనులుకూడ బ్రతకాలి, నివసించాలి అనే సుహృద్భావంతో యిస్తే ఎంతో బాగుంటుంది.

చీఫ్ మినిస్టరుగారికి మరల ఒక విషయం మనవిచేస్తున్నాను. ప్రభుత్వం వేసే ప్రతి కమిటీలోను ఒక హరిజనునికూడ వేయాలి. హరిజనులలో డాక్టర్లు న్నారు. నేను డాక్టరునే. కొన్ని వందల మందికి సంతాన ఉత్పత్తికి మందులు ఇచ్చాను. దాని ఫలితాలు కనబడుతున్నాయి. ఇప్పుడు సంతానోత్పత్తి ఎక్కువ చేయకూడదని ప్రభుత్వం అన్నందువల్ల, ఆ వైద్యం విరమించుకొన్నాను.

Mr. Speaker: So, Dr. Srinivasa Rao is a specialist in this matter.

శ్రీ యస్. శ్రీనివాసరావు : Yes, Sir. ట్రీట్మెంట్ తీసుకున్నవారు ఇక్కడ చెప్పటకు జంకుతున్నారు. కొద్దిరోజులలో ఫలితం చూస్తారు. కాబట్టి ఇలాంటి కమిటీలు వేసేటప్పుడు హరిజనులనుకూడ తీసుకొనవలెనని చెబుతూ మరల ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు అందరికీ తండ్రిగా వున్నారు కాబట్టి, బక్క బిడ్డలనుగురించికూడా ఆలోచించాలి. ఎప్పుడూ బలసిన బిడ్డనుగురించి ఆలోచిస్తే, ఎప్పుడో ఆ బలసినబిడ్డ ఎదురుతిరిగి పర్సుకొట్టేసి, సినిమాలకు తిరిగి చెడిపోతాడు. అందుచేత బక్కవానిని బాగుచేయండి. బలసిన

వాని పొట్ట కొంచెం తగ్గించండి. ఆ విషయం ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

ముఖ్యమంత్రి (శ్రీ యన్. సంజీవరెడ్డి): అధ్యక్షా, వారు డాక్టరనేది నాకు యిప్పుడే తెలిసింది. వారు మంత్రులకుకూడ మందులు యిచ్చారని చెప్పారు. ఫలితం కనబడ్డ తర్వాత ఆ మంత్రిగారు రికమెండ్ చేస్తే వారినే తప్ప కుండా హోమియోపతి కమిటీలో వేస్తాము. - (నవ్వు)

శ్రీ యన్. శ్రీనివాసరావు: నేను ఆయుర్వేద డాక్టరును.

శ్రీ యన్. సంజీవరెడ్డి: అయితే ఆ కమిటీలోనే వేసుకొంటాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ (నాగరకర్నూలు-రిజర్వుడు): అధ్యక్షా, ఈనాడు గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ మంత్రిగారు ప్రతిపాదించిన డిమాండ్లను బలపరుస్తూ నేను కొన్ని సూచనలు చేస్తున్నాను. ఈ హరిజన సంక్షేమమును గురించి యీ సంవత్సరం బడ్జెటులో కొంత తక్కువ కేటాయింపు చేసిన మాట వాస్తవమే. దానిని మంత్రిగారుకూడ స్వయంగా నిన్నటిరోజున తమ ఉపన్యాస ములో వివరించారు. దానిని గురించి నిన్ననే చాలామంది గౌరవ సభ్యులు చీఫ్ మినిస్టర్ గారికి, మరి ఇతర మంత్రులకు నివేదించటం జరిగింది. ఈ విష యాన్ని సానుభూతితో పరిశీలించటానికి ముఖ్య మంత్రిగారు ఒప్పుకొన్నారు. అందుకు వారికి నా అభివందనలు అర్పిస్తున్నాను. సోషల్ సర్వీసు డిపార్టుమెంటు మూలకంగా హరిజనులకు గ్రామాలలో ఎంతవరకు అభివృద్ధి జరుగుతోంది, హరిజనులకు వెనుకబడిన జాతులవారికి, ఇతర ఆటవిక జాతులవారికి ఎంత మేలు జరుగుతోంది, అన్న విషయాలు మనం సమీక్ష చేసుకొని ఆలోచించవలసి ఉన్నది. మొట్టమొదట ఇందులో కొంత ఎడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ అవసరముగా కన్పిస్తున్నది. ప్రభుత్వ యంత్రంలో ఏరూపంగా అయితే ఎడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ అవసరమో, అంతకంటే ఎక్కువగా యీ డిపార్టుమెంటులో కూడ అలాంటి సం స్కరణలు అవసరముగా కనిపిస్తోంది. విలేజ్ లెవల్ వర్కర్సు అని, ఆర్గనైజర్స్ అని కొందరు ఉన్నారు. పదిహేను వందల గ్రామాలు ఉన్న ఒక జిల్లాలో ఒక స్పెషల్ ఆఫీసర్ ఒకరిద్దరు ఆర్గనైజర్స్, ముగ్గురు నలుగురు విలేజిలెవల్ వర్కర్సు ఉంటే, మనం గ్రామాలలో ఏమి పని చేయగలుగుతాము? వారు ఏ ఒక గ్రామానికి కూడ చాలని స్థితిలో ఉన్నారు. మంత్రిగారు నిన్న తమ ఉప న్యాసములో సెలవిచ్చారు. "ఊరికే విమర్శించటము కాకుండా కార్య రూప ముగా ఉండే కొన్ని సూచనలు ఎవరైనా సూచిస్తే మంచిది" అని, వారు ఆ విధంగాఅడిగారు. జిల్లాకంతటికి ఒక ఆఫీసరును మాత్రమే పెట్టి, చాలని స్టాఫ్‌తో యీ కార్యక్రమమును సక్రమంగా నిర్వహించలేక పోయేదానికన్నా, ఒక పథకాన్ని తయారుచేసి ఒక సంవత్సరానికి ప్రతి జిల్లాలోనూ ఒకటి రెండు

తాలూకాలలో సోషల్ సర్వీసు కార్యక్రమం తీసుకొని, ఆ తాలూకాలలో ఉన్న హరిజనుల, వెనుకబడినజాతుల, ఇంకా ఇతర జాతులవారియొక్క ఫామిలీస్ సర్వే చేయించి, వారి అవసరాలు ఏమైతే ఉన్నాయో, అవి తీర్చి, ఆ కార్య క్రమాన్ని నిర్మాణాత్మకంగా జరిపితే హరిజనులకు, వెనుబడిన జాతులవారికి, ఇంకా ఇతరజాతులవారికి కొంత మేలు జరుగుతుంది. అప్పుడే ప్రభుత్వము వారికి మేలుచేసినట్లు దేశప్రజలు గుర్తిస్తారు. ఏ ప్రజలైతే లాభపడతారో, వారు గూడా గ్రహిస్తారు. నేటి స్థితి ఎలా ఉన్నదంటే, అర్థశేరు అన్నం వండి, ఆరు వందల మందికి పెట్టినట్లుగా ఉంది. దీని పరిణామం ఎలా ఉన్నది ? ఎవడూ తినని రీతిగానే కనిపిస్తున్నాడు. అందరూ ఆకలిగానే కనబడుతున్నారు. ఈ సోషల్ సర్వీసు డిపార్టుమెంట్‌లోని సాంఘిక సంక్షేమానికి ఎంతో డబ్బు కేటా యించామని అనుకొంటున్నాము. కాని, జిల్లా లెవెల్ నుండి గ్రామలెవల్ వరకు కూడా చూస్తే, అవసరమున్న ప్రజలు ప్రభుత్వం దగ్గరకు వచ్చేంతవరకు ఎవరికీ సహాయం చేసేదశలో ప్రభుత్వం లేకుండాపోతోంది. కాబట్టి ప్రభుత్వం ప్రతి సంవత్సరం జిల్లాకు రెండుమూడు తాలూకాలు చొప్పున తీసుకొని, ఉన్నటువంటి బడ్జెటుబట్టి, డబ్బు బట్టి, ఆ తాలూకాలలో నిర్మాణాత్మకంగా కార్యక్రమాలు అమలుజరపాలని కోరుతున్నాను.

అస్పృశ్యతానివారణకు సెంట్రల్ గవర్నమెంటునుండి కొంత డబ్బు వస్తుంది. ఆ డబ్బు కూడ, హరిజనుల యొక్క ఆర్థికాభివృద్ధికొరకు వినియో గించితే లాభదాయకంగా ఉంటుంది. కాని వాస్తవములో ఏమి జరుగుతున్న దంటే— మంత్రులను హైదరాబాదు సిటీలాంటి పెద్దపెద్ద పట్టణాలకు ఆహ్వా నించి ఏవో సభలు జరపటమువల్ల ఉన్న డబ్బంతా దుర్వినియోగమవటమే కాకుండా, హరిజనులకు ఏమైతే లాభాలు కలగాలో, అవి కలగకుండా పోతు న్నాయి. ఈ సంక్షేమ శాఖామాత్యులు దయచేసి ఇకముందైనా రిమూవల్ ఆఫ్ అన్‌టచబిలిటీ కొరకు ఉన్న డబ్బును హరిజనుల ఆర్థికాభివృద్ధికి వినియో గించేటట్లుగా ఏర్పాటుచేస్తారని ఆశిస్తున్నాను. ఈ హైదరాబాదు రాజ్యంలో నిజాంగారిపరిపాలన ఉన్న కాలంలో ప్రతిసంవత్సరం హరిజనాభివృద్ధికి సంవత్స రాది బడ్జెటులో కొంత అవకాశం కల్పించేదే కాక, వారి ప్రత్యేక అవసరాల కొరకు, వారికి జరుగుతున్న అన్యాయాలు దూరముచేయటానికి ఒక కోటి రూపాయలు ట్రస్ట్ ఫండ్ అని ఒకటి ఏర్పాటు చేయబడిఉండెను. దానినిగురించి నిన్న మంత్రిగారు చెబుతూ, దాంట్లో ఇంకా 20 లక్షల రూపాయలు మిగిలి ఉన్నాయని చెప్పారు. ఈ సంవత్సరము బడ్జెటులో కొంత లోటు ఉన్నది కాబట్టి, యీ 20 లక్షల రూపాయలు కూడ హరిజన సాంఘిక సంక్షేమ కార్యక్రమముల కొరకు వినియోగించటానికి ప్రయత్నంచేస్తారని ఆశిస్తున్నాను. నైజాం పరిపాలనలోనే, హరిజనాభివృద్ధికొరకు, వారి ఆర్థికాభివృద్ధికి, వారికి

మేలుచేయాలనే ఉద్దేశముతోను, ఒక కోటి రూపాయలు ట్రస్ట్ ఫండ్ ఏర్పాటు చేయగలిగినపుడు, యీనాడు యీ ప్రజాస్వామ్య పరిపాలనలో, యీ ప్రజా ప్రభుత్వమును హరిజన సభ్యులందరూ కలిసి మూడుకోట్ల రూపాయలతో ట్రస్ట్ ఫండ్ ఏర్పాటుచేయవలసినదిగా కోరితే, అది అన్యాయము కాదని అనుకొంటాను. ఆ రకంగా కొందరు శాసనసభ్యులు ముఖ్యమంత్రికి ఒక ప్రతిపాదన చెప్పినారు. ఈ ప్రజాస్వామిక యుగంలో, హరిజనుల ప్రత్యేక అవసరాల కొరకు, వారి ఆర్థికాభివృద్ధికొరకు 3 కోట్ల రూపాయల ట్రస్ట్ ఫండ్ ఏర్పాటుచేయవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అధ్యక్షులవారి ద్వారా కోరుతున్నాను.

ఇంకొక విషయము. భారతరాజ్యాంగానుసారం హరిజనులకు పది సంవత్సరాలవరకు రక్షణలు కల్పించబడినవి. స్టేట్ లెవెల్ లో వారికి ప్రత్యేకంగా కల్పించబడిన రక్షణలు బంచరాయి భూముల విషయంలోను, సర్వీసెస్ విషయంలోనుఉన్నాయి. హరిజనులకు కొంత పర్సెంటేజి సర్వీసెస్ లో ఇస్తామని చెప్పటంజరిగింది. గతకాలంలో హరిజనులకుఇవ్వబడ్డ గాయరాన్ భూములకైనా, ఇంతవరకు వారికి పట్టాలు ఇవ్వబడలేదు. దీనినిగురించి కలెక్టరుకు ఉన్నతాధి కారులకు నివేదించబడింది. కాని ఇంతవరకు దానినిగురించి శ్రద్ధతీసుకోబడలేదు. ఇంతకు ముందు తెలంగాణా జిల్లాలలో స్పెషల్ సోషల్ ఆఫీసరుకు లాండ్ ఎసైన్ మెంట్ అధికారాలు ఇవ్వబడినవి. ఈ ప్రకారంగా అధికారాలుఇచ్చినట్లు ప్రభుత్వం ప్రకటించి రెండుమూడు సంవత్సరాలైనది. కాని ఒక్క జిల్లాలోనైనా స్పెషల్ సోషల్ సర్వీసు ఆఫీసరు గాని, స్పెషల్ ఆఫీసర్ గాని ఒక ఐదెకరాల భూమి హరిజనులకు పట్టా ఇవ్వలేదు. ఒక ఐదెకరాల భూమి అయినా హరిజను లకు పట్టాఇచ్చిన నిదర్శనము ప్రభుత్వము రికార్డురూపకంగా చూపలేకపోయింది. ఈ సోషల్ సర్వీసు డిపార్టుమెంటువారికే అధికారాలున్నవి కనుక, ఆ అధికారా లను పురస్కరించుకొని, తహశీల్ దార్ కొరకు, డిప్యూటీ కలెక్టర్ కొరకు వేచియుండకుండా తెలంగాణాలో ఉన్న వేలాది కేసులను పరిష్కరించి, హరి జనులకు భూమి ఇచ్చే వ్యవహారాన్ని త్వరితగతిలో పూర్తిచేయవచ్చునని ప్రభు త్వానికి తెలియజేస్తున్నాను. అప్పుడే హరిజనులకు ఇచ్చిన రక్షణకాలం పది సంవత్సరాలలోను ఏడు సంవత్సరాలు ముగిసిపోయాయి. ఈ డెమాక్రసీ రాక ముందు, యీ స్వరాజ్యం రాకముందు హరిజనులు ఏ దశలో ఉన్నారో, అదే దశలో ఇప్పుడు కూడా ఉన్నారు. కాబట్టి, ప్రాంతీయ ప్రభుత్వం యీ మూడు సంవత్సరాలలో ఎంతో శ్రద్ధ తీసుకొని హరిజన సంక్షేమ కార్యక్రమములను అమలుచేసి, వారికి మేలు చేయవలసిఉన్నది. ఇప్పుడు ప్రభుత్వం అంత శ్రద్ధ వహించనట్లు ఆచరణలో కనబడుతోంది. గనుక, ప్రభుత్వమువారు దయచేసి యీ హరిజనాభివృద్ధికి, వెనుకబడిన జాతులవారి అభివృద్ధికి త్వరితగతిన కార్య

క్రమములను అమలు జరపటానికి ప్రయత్నించవలసినదిగా కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

*శ్రీ వి. కూర్మయ్య : అధ్యక్షా, ఈ డిమాండ్లను సపోర్టు చేస్తూ, ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయదలచు కొన్నాను. హరిజనులకు, అస్పృశ్యతా నివారణ విషయంలో, కాంగ్రెసు ప్రభుత్వము, కాంగ్రెసు సంస్థ చేసిన సేవ మరువరానిది. నేను ఆల్ ఇండియా రేడియోలో మాట్లాడుతూ "వేలాది సంవత్సరాలనుండి దేశంలో పాతుకుపోయిన అంటుదోషాన్ని, అంటరానితనాన్ని శాసనముద్వారా కాంగ్రెసు ప్రభుత్వము నిర్మూలించి, అస్పృశ్యులను స్పృశ్యులుగా చేసింది" అని చెప్పాను. అందుకు హరిజనులు కాంగ్రెసు ప్రభుత్వానికి కాంగ్రెసు సంస్థకు కృతజ్ఞులై ఉండవలసి ఉన్నది. ఈ అస్పృశ్యతా నివారణా శాసనాన్ని అమలు పరచటములో ప్రభుత్వము చాలా శ్రద్ధతో పనిచేస్తూ ఉన్నది. కాలేజీలలోను, హైస్కూల్సులోనూ పది పర్సెంటు తక్కువలేకుండా హరిజనులను చేర్చుకోవాలని, లేకపోతే వాటి రికగ్నిషన్ తీసివేస్తామని, యీ విధమైన నిబంధనలతోటి, అస్పృశ్యతా నివారణకు ప్రభుత్వం ఎక్కువగా కృషి చేస్తున్నది. కాలేజీలలో, హైస్కూల్స్‌లోనే కాకుండా, వాటికి ఎటాచ్ చేసిన హాస్టల్స్‌లోకూడ తప్పక హరిజన విద్యార్థులను చేర్చుకోవలసి ఉంటుందన్న నిబంధనలు పెట్టి, యీ విధంగా అస్పృశ్యులను స్పృశ్యులుగా చేయటానికి, అస్పృశ్యతను నివారించటానికి ప్రభుత్వం చాలా కృషిచేసింది.

అదేవిధంగా యీ శాసనంద్వారా హరిజనులు యిప్పుడు నిర్భయంగా స్వేచ్ఛగా అన్ని హోటల్సులోకి పాఠశాలలలోకి public స్థలాలలోకి సత్రాలన్నిటిలోకీ వెళుతూనే వున్నారు. కాని ఇంకా అంటుదోషము గ్రామాలలో పూర్తిగా పోలేదు. అంటుదోషము పోవడానికి ప్రభుత్వంమాత్రమే యేమీ చేయలేదు. శ్రీమతి ఆరుట్ల కమలాదేవిగారు చెప్పినట్లుగా ప్రభుత్వంమీదే బాధ్యత త్రోయకుండా, నిందారోపణచేయకుండా శాసనసభ్యుల మందరం యీ అస్పృశ్యతను కూకటివేళ్ళతో పెకలించి భారతదేశం అవతల సముద్రంలోకి గిరవాటువేదామనే ఉద్దేశ్యం గల వారముకనుక మనమందరము దేశంలో ప్రచారం చేసినట్లయితే యీ అంటుదోషమనేది ఎక్కడావుండదు. మహాత్మాగాంధీగారి అధ్యక్షతక్రింద ఆయన సలహాప్రకారం కాంగ్రెసు పార్టీ ఎన్నో గ్రామాలలో, కుగ్రామాలలో ప్రచారంచేసి దేశంలోని హిందువులలో గొప్ప మానసిక మార్పు తీసుకువచ్చింది. ఆ మానసిక మార్పుద్వారానే శాసనాలు లేకపూర్వమే దేవాలయాలు సత్రములు మొదలైనవి open చేయటం, తరువాత కాంగ్రెసు ప్రభుత్వాలువచ్చి శాసనాలుచేయడం జరిగింది. శాసనాలైనతరువాత మన రాజ్యాంగచట్టంలో అస్పృశ్యత పాటిస్తే నేరం అని చట్టంచేశారు. ఇదంతా కూడా పునాది శాసనము. పూనాలో మహాత్మాగాంధీగారు ఎరవాడలో ఉప

వాసం చేస్తున్నప్పుడు అగ్రజాతి నాయకులు హరిజన నాయకులు, కీర్తిశేషులు పండిత మదనమోహన మాలవ్యాగారు బొంబాయిలో సభచేశారు. హరిజనులకు ప్రత్యేక ప్రాతినిధ్యం యివ్వడం మంచిదికాదు. బ్రిటిషువారు communal award యిచ్చి హరిజనులను శాశ్వతంగా హిందూ సమాజంనుండి విడదీయాలనే ఉద్దేశ్యంతో చేసినది కాబట్టి, మహాత్మాగాంధీగారు రెండవ Round Table conference లో 'I resist it with my life" అని చెప్పి ఉపవాసం చేయడం, పూనాలో హరిజనులకు అగ్రజాతులకు మధ్య ఏర్పాటుచేసిన ఒప్పందంప్రకారం India Act లో దానిని పొందుపరచడం, యిదంతా మీకు తెలిసిన విషయమే. కాంగ్రెసు పార్టీ అస్పృశ్యతనివారణ చేయకపోతే యిక ఏపార్టీ చేసినదో చెప్పండి? తరతరాలనుండి హరిజనులు అంటరానివారని దూరంగా వుంచి శాస్త్రాలుచేసి అస్పృశ్యులను చేశారు. ఈ రోజున భారతదేశంలో అస్పృశ్యులు లేరు. శాసనాల ఫలితం అది. 1936లో నేను M.L.A. గా ఉండేటప్పుడు మదరాసులో ఒక హోటలులో నాకు భోజనం పెట్టలేదు. 'నువ్వు మాలవాడవు కాబట్టి అవతలకు పొమ్మ'ని చెప్పిన రోజులున్నాయి. హరిజన సభ్యులను గాని, యితర శాసనసభ్యులను గాని సూటిగా ప్రశ్నవేస్తున్నాను. నేనుయిక్కడ ప్రభుత్వాన్ని support చేస్తున్నానా; లేదా అని కాదు. Support చేసినా చేయకపోయినా ప్రభుత్వం చేసిన పనులు చెప్పక తప్పదు. ఈ రోజు ఏ hotel keeper గాని అలా చెప్పినట్లయితే వేయి రూపాయలు జరిమానా. ఆరు నెలలు శిక్ష. ఒకప్పుడు రెండూకూడా సంభవించవచ్చు. ఏ hotel keeper, ఏ పాఠశాల ఉపాధ్యాయుడు, ఏ temple trustee హరిజనులను రావద్దని చెప్పగలడు ? మీరే ఊహించుకోండి. ప్రభుత్వం దీనిని అమలుచేయడానికి ప్రచారం చేస్తున్నది. కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాల ద్వారా రాజకీయాలకు సంబంధంలేని సంస్థల ద్వారా అస్పృశ్యతానివారణ చేయించడానికి నిర్ణయించుకున్నది. అలాగే అన్ని రాష్ట్రాలలో జరుగుతున్నది. హరిజన సేవాసంఘాల ద్వారా అఖిలభారత సంఘాల ద్వారా ప్రచారకులను పెట్టి జిల్లాలలోని ఫిర్కాలలో intensive propaganda చేయించడానికి తీర్మానం చేశారు. ఈ విషయంలో మంత్రిగారికి సలహాచెప్పాను. ఇంతవరకు డబ్బు రాలేదు. కుగ్రామాలతో కూడిన ఒక ఫిర్కాను ఆదర్శంగా చేయాలని ప్రభుత్వ ఉద్దేశ్యం. గాంధీగారి ఉద్దేశ్యాలను అమలుజరపడంలో ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టబడుతున్నది. విద్య విషయంలో ప్రభుత్వం హరిజనుల కిచ్చిన చేయూతకు మనం ప్రభుత్వాన్ని congratulate చేయక తప్పదు. హరిజనుల విద్య విషయంలో కొన్ని లక్షల రూపాయలు ఖర్చవుతున్నవి. ఈ రోజున ఏ కాలేజీలోకి పోయినా హరిజన విద్యార్థులు వందలకొలది ఉన్నారు. వారికయ్యే ఖర్చు residential scholarships ద్వారా యివ్వబడుతున్నది. అందుచేత హరిజనుల విద్యవిషయంలో నేను ఎక్కువ కోరడంలేదు. ఉన్నసదుపాయాలను అలావుంచి తగ్గించకుండా చూడాలని కోరుతున్నాను. హాస్టల్సు విషయంలో

ప్రభుత్వానికి కొన్ని సలహా లివ్వదలచుకొన్నాను. కర్నూలులో గతప్రభుత్వం హరిజనులకు వ్యతిరేకంగా కొన్నిచట్టాలను చేసి G. O. జారీచేసినది. ఆ G. O. లలో హరిజనులకు చాలా అపకారం చేసినదని కర్నూలులోనే చెప్పాను. క్రైస్తవులకు సహాయం చేయవద్దని నేను చెప్పను. వారికి కూడా హరిజనుల కిచ్చే విద్యా సౌకర్యాలు యివ్వమనే చెబుతున్నాను. అయితే క్రైస్తవులకు ప్రత్యేక allotment కావాలి. హరిజనహాస్టల్సులో 25% క్రైస్తవులను 10% backward classes ను చేర్చుకోమని తీర్మానం చేశారు. ఆ రోజున మంత్రిగారినడిగితే హరిజన fund లోంచి ఒకదమ్మిడీ కూడా పైవారికి ఖర్చుపెట్టడంలేదని ప్రత్యేకంగా backward classes fund లోంచి యిస్తున్నారని చెప్పారు. అది అబద్ధం అని ఆరోజున చెప్పాను. ఈరోజున కూడా చెబుతున్నాను. దీనికిప్పుడు మంత్రిగారు సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను. హరిజనులకు దాదాపు 56 లక్షల రూపాయలు ఖర్చుపెడుతున్నారు. Administration ఖర్చులు 3 లక్షలకంటే ఎక్కువకాదు. Director వున్నారంటే కేవలం scheduled castes కే కాకుండా scheduled tribes ను, ex-criminal tribes ను కూడా ఆయన క్రిందకు తీసుకువచ్చారు. దీనికి 3 లక్షలరూపాయలు ఖర్చవుతున్నది. 35% క్రైస్తవులకు, backward classes కు యివ్వడంవల్ల హరిజనులకు 65% మందిని మాత్రమే హాస్టల్సులో చేర్చుకోవడం జరుగుతున్నది. సెలెక్టు కమిటీల ద్వారా పరిశీలిస్తే మాకిచ్చే డబ్బులో 35% హరిజనేతరులకు ఖర్చవుతున్నట్లు తెలుస్తుంది. అందుచేత హరిజనులకని ప్రత్యేకించిన ధనాన్ని హరిజనులకే ఖర్చుపెట్టాలని, దీని విషయం దీర్ఘంగా ఆలోచించాలని ప్రభుత్వాన్ని - డైరక్టరు యిక్కడే యున్నారు - కోరుతున్నాను. హరిజనులకిచ్చే యిండ్ల స్థలాల విషయము చాలా పెద్ద ప్రశ్న. మన ముఖ్యమంత్రిగారు Minister for the common man అని మొదటినుంచీ నా అభిప్రాయం. శ్రీ ప్రకాశం పంతులుగారు ఒకకోటి రూపాయలు హరిజన నిధి ఏర్పాటు చేశారు. మరల కర్నూలులో శ్రీ ప్రకాశంపంతులుగారు పది లక్షల రూపాయలు హరిజనుల యిండ్లస్థలాలకోసం ప్రత్యేకించారు. శ్రీ సంజీవరెడ్డిగారికి బీదప్రజల తరఫున అంటరాని ప్రజల తరఫున మనవిచేసేదేమిటంటే కనీసంకోటి రూపాయలు ప్రతిసంవత్సరం అందరు హరిజనులకు యిండ్ల స్థలాలు యిచ్చేంత వరకూ ఏర్పాటు చేయవలసినదని కోరుతున్నాను. ప్రతి సంవత్సరం 70 లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. Backward classes జనసంఖ్య ఎంత వున్నదో ఆలోచించండి. వారందరికీ లెక్కవేసి చూస్తే ఒక మనిషికి ఒక రూపాయికూడా రాదు. Individual Boarding & Lodging Hostels కు గ్రాంట్లు దొరకడంలో చిక్కులున్నాయి. Headmasters ను Managers ను బ్రతిమిలాడుకోవాలి. "నేను వ్రాయను" అంటే వారి గతియేమిటి ? ఒక పిల్లవాడు పోతే యింకోపిల్లవాడిని చేర్చుకోడానికి వీలులేదు. తిరిగి డైరక్టరు

దగ్గరకు వెళ్ళి ఆర్డర్లు రావడంలో difficulty వుంది. Headmasters, తహసీల్దార్లను Managing కమిటీలకు అధ్యక్షులుగా వుండేటట్టు G. O. లు జారిచేశారు హెడ్మాస్టర్లు హాస్టల్సులోని boarders కు manager కు చెప్పకుండా. శలవిచ్చి పంపిస్తున్నారు. హాస్టలు మేనేజరు యేమీచేయలేకుండా వున్నారు. ఆఫీసులో అడిగితే హెడ్మాస్టరు శలవిచ్చారు కనుక వెళ్లారు అంటారు. ఆవిధంగా హాస్టల్సులో indiscipline సృష్టిస్తున్నది ప్రభుత్వపు ఉత్తరువులు గాని మేనేజిమెంటు వారు కాదు. హాస్టల్సుకు వెళ్ళి అన్నం ఎంత పెడుతున్నారు అని అడిగాను. వాళ్ల scale యిది : ఒక్కొక్కరికి 15 రూపాయలిస్తు ఆరుగురికి ఒక శేరు పెడుతున్నారు. అది చాలదు. శ్రీ ఆంథోనీరెడ్డిగారు చెప్పినట్లు దీనికి missionary zeal కావాలి. రెవిన్యూ డిపార్టు మెంటులో గొప్ప భావాలున్నవారిని, హరిజన సేవలో, సాంఘిక సేవలో ఆరితేరిన ఆఫీసర్లని పేరు పొందిన వారుంటే వారిని District Welfare Officers గా వేసి వారిద్వారా యీ పనులు చేయించినట్లయితే నిజంగా అస్పృశ్యతా నివారణగాని హరిజనోద్ధరణగాని ఎక్కువ జరగడానికి వీలుగావుంటుంది.

ఆ రిపోర్టు అమలు చేయాలని కోరుతున్నాను. ఆ సమయంలో హరిజనులకు ప్రత్యేక పాఠశాలలు పెట్టవద్దని మనమే చెప్పుకొన్నాము. సాంఘిక సంక్షేమశాఖక్రింద నడిపే పాఠశాలలన్నింటిని జిల్లాబోర్డులకు అప్పగించాలని మనమే చెప్పుకొన్నాము. ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలను తీసుకుంటోంది కదా. వాటిని విద్యాశాఖకు ఇచ్చివేయండి. దీనిక్రింద అయ్యే 14 లక్షల రూపాయలను హరిజనులకు మరొక సౌకర్యానికై వినియోగించవచ్చును. కొండజాతులవారి సౌకర్యాలకై 64 లక్షల రూపాయలు ఖర్చుచేస్తున్నామని చెప్పారు. ఈ విషయమై ప్రభుత్వానికి స్పష్టంగా చెప్పదలచుకొన్నాను. ఇందు నిమిత్తమై కేంద్రప్రభుత్వం ఇచ్చేడబ్బును కాని రాష్ట్రప్రభుత్వం ఖర్చుచేసే డబ్బునుకాని రోడ్లు ఆసుపత్రులు మొదలైన వాటిక్రింద ఖర్చుచేయడం మంచిది కాదు. రోడ్లు కావలసినదే. Ghat రోడ్లు కావాలంటే అటవీశాఖనుంచో P. W. D. శాఖనుంచో ఖర్చుచేయాలి. కాని ఈ 64 లక్షల రూపాయలనుంచి ఖర్చుచేయకూడదు. ఈ డబ్బును కొండజాతులవారి విద్యవిషయంలో, ఇండ్ల విషయంలో, ఎడ్లు కొనుక్కోడానికి, విత్తనాలు కొనుక్కోడానికి వారికి ప్రత్యేక సదుపాయాలను కలిగించడానికి వినియోగిస్తే వారు ఎంతో బాగుపడతారు. అంతేకాని ఈ డబ్బును ఆసుపత్రులకు రోడ్లకు వినియోగించడం డబ్బును దుర్వినియోగం చేయడమే అవుతుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించి కొండజాతులవారికై కేటాయించిన డబ్బును వారి ప్రత్యేక సౌకర్యాలకోసం వినియోగించాలని కోరుతున్నాను.

శ్రీ పి. వెంకటసుబ్బయ్య (రాజంపేట-రిజర్వుడు) : అధ్యక్షా, ఈ పద్దులో విద్యాభివృద్ధికై 30 లక్షల రూపాయలవరకు ఖర్చుచేస్తున్నారు. దీనివలన హరిజనవిద్యార్థులు ఎంతోమంది చదువుకుంటున్నారు. ఇది వాస్తవమైన విషయం. ఇప్పుడే మాట్లాడిన కూర్మయ్యగారు చెప్పినట్లు, ప్రభుత్వాన్ని ఇందుకు అభినందించవలసి యున్నది. ఈ విధంగా విద్యను సంపాదించిన వారందరూ ఉత్తీర్ణులై, పట్టభద్రులై ఉద్యోగాలలో ప్రవేశిస్తున్నారా అనే విషయం ఆలోచించినట్లయితే హరిజన విద్యార్థులలో చాలామంది S. S. L. C. వరకు వచ్చేసరికి fail అయి కూర్చుంటున్నారు. ఎందువల్ల? తక్కిన జాతులవారితో సమానంగా విద్యను సంపాదించుకొని ఉత్తీర్ణులు కావడానికి ఏమి ఆటంకం ఉన్నది అని మీరు ప్రశ్నించవచ్చును. పారంపర్యా తల్లిదండ్రులద్వారా సంక్రమించే కొన్ని అభిరుచులచేత అగ్రజాతులవారందరూ సులభంగా అభివృద్ధి కావడానికి అవకాశం ఉన్నది. హరిజనులు ఏటికి ఎదురీదినట్లు, కష్టపడి, శ్రమించి, పొట్ట మాడుతూ చదువుకోవలసిన కారణంచేత ఉత్తీర్ణులు కాలేకపోతున్నారు. S. S. L. C. పరీక్షతప్పి వీరందరూ ఉద్యోగాలకు ప్రాకులాడుతూ peons, attenders ఉద్యోగాలకై తయారవుతున్నారు. ఆ ఉద్యోగాలైనా వారికి లభిస్తున్నాయా అనేది పరిశీలించవలసి యున్నది. ప్రభుత్వం ఒక G. O. ను చేసినది. ఆ G. O. ప్రకారం హరిజనులకు ఉద్యోగాలలో 16% ఇవ్వవలసి ఉన్నది. కాని ఈ నియమాన్ని recruiting officers అందరూ అమలుచేస్తున్నారా అంటే అమలు చేయడం లేదు అని సవినయంగా మనవి చేస్తున్నాను. దీనిని సక్రమంగా ఖచ్చితంగా అమలు చేయాలని రిక్రూటింగ్ ఆఫీసర్లకు, Employment exchange ఉద్యోగులకుకూడా ఉత్తరువులు జారీ చేయాలని కోరుతున్నాను. అనేక సందర్భాలలో దానిని అమలుచేయని కారణంచేత నిరుద్యోగ సమస్య పెచ్చుపెరిగిపోవడం, వారు ఆకలిబాధతో అలమటించిపోవడం జరుగుతున్నది. హరిజనులలో నిరుద్యోగసమస్య తీరాలంటే ఈ G. O. ను సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేయాలి. ఈ శాఖకు సాంఘిక సంక్షేమశాఖ అన్నారు. నిజముగా ఇది సాంఘిక సంక్షేమమే. సంఘంలో అట్టడుగున పడిపోయిన హరిజనులందరు నేటి సంఘంలో తమకు కొంత గౌరవం ఉన్నదని తిరుగుతున్నారు. నిజముగా సాంఘిక సంక్షేమమే జరిగింది. కాని ఆర్థిక సంక్షేమం జరుగలేదు. ఇదికూడా జరగాలంటే సాంఘిక, ఆర్థిక సంక్షేమమని పేరు పెడితే బాగుంటుందేమో అనిపిస్తోంది. ఆర్థిక సంక్షేమం జరగాలంటే వారికి విద్యా, వైద్య సౌకర్యాలు కలిగించినంత మాత్రముననే జరుగదని అభిప్రాయపడుతున్నాను. అంతకుమించి వారు చేసే వృత్తులకు ప్రోత్సాహం కల్పించిన ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. వారి వృత్తులను వారు సక్రమంగా నేర్చుకుని అందులోనిష్ణాతులై అభివృద్ధికరమైన పనులు చేస్తేనే ఆర్థికంగా బాగుపడతారుకాని ప్రభుత్వంచేసే ఈ పనులవల్ల మాత్రమే

భాగు పడరు. వారుచేసే వృత్తులకు ప్రత్యేకంగా సహకార సంస్థలను ఏర్పాటు చేయాలి. హరిజనులలో నేతనేసేవారు అనేకమంది ఉన్నారు. వారికి ప్రత్యేకంగా weavers' co-operative societies ను పెట్టాలని డిప్యూటీ రిజిష్ట్రారుకు మహజరులు పెడితే అగ్రగజాతులకు ఒక weavers' co-operative society ఉన్నది కాబట్టి అందులో సభ్యులుగా చేరవలసిందని చెప్పారు. అందులో ఉండే అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు అందరుకూడా చేరి సొసైటీ ద్రవ్యాన్ని దుర్వినియోగం చేస్తున్నారే తప్ప సామాన్య ప్రజలకు లాభం అందడం లేదు. ఈ సంస్థలు ఈవిధంగా పనిచేస్తున్నాయి. ఇటువంటి పరిస్థితులలో హరిజనులు ఆ సంస్థలలో ప్రవేశించడానికే అవకాశం లేకుండా చేస్తున్నారు. చేనేత సహకార సంఘాలలోను ఇతర సంఘాలలోను హరిజనులకు అవకాశం దొరకడం లేదు. ప్రత్యేకంగా ప్రతివృత్తిలోను హరిజనులకు ప్రత్యేక సంస్థలను ఏర్పాటుచేస్తే సహకారసంస్థలద్వారా ఎక్కువ లాభాన్ని పొంది అభివృద్ధి కావడానికి అవకాశం ఉన్నది. ఎక్కువమంది హరిజనులు వ్యవసాయ కూలీలుగాను వ్యవసాయదారులుగాను ఉన్నారు. వారికి సేద్యం చేసుకొనడానికి సకాలంలో ఎరువులుకాని, పనిముట్లుగాని, స్వల్పమైన ధరలకు సహకార సంస్థలద్వారా సప్లయిచేస్తే వారు అభివృద్ధి కావడానికి అవకాశం ఉంటుంది. ఎడ్లనుపెట్టి సేద్యంచేసేశక్తి వారికి లేదు. ఇటువంటప్పుడు సహకారసంస్థల ద్వారా కొంత ధనాన్ని స్వల్ప వడ్డీకి సహాయంచేస్తేవారు అభివృద్ధి అవడానికి అవకాశం ఉంటుంది. ఇక చర్మకారులున్నారు. వారికి సంఘాలు ఏర్పాటు చేసి ముడివస్తువులను పరికరములను స్వల్పధరలకు లభ్యంచేస్తే వారు అభివృద్ధి కావడానికి వీలుంటుంది. ఏ వృత్తి చేసుకునేవారికి ఆ వృత్తికి సంబంధించిన సహకారసంస్థలను ఏర్పాటుచేస్తే అభివృద్ధికావడానికి అవకాశం ఉంటుంది. కనుక ఆర్థిక, సాంఘిక సంక్షేమమను పేరున ఆర్థికాభివృద్ధి జరగడానికి అవకాశం ప్రభుత్వం కల్పించాలని కోరుతున్నాను.

[*Sri P. Narasimharao in the Chair*]

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) : అధ్యక్షా, ముందు మంత్రి శ్రీ సంజీవయ్యగారిని ఒక విషయమై అభినందించవలసి యున్నది కాబినెటులోని మంత్రిగారొకరు, రైతుపేరుచెప్పి, భూస్వాములకు నిలువ వ్యాపారస్థులకు లాభాలు చాలడంలేదు కాబట్టి ధాన్యపు బస్తా రు. 25 ల వరకు పెరగాలని ఒక ప్రక్క చెబుతుంటే, మరొకప్రక్క శ్రీ సంజీవయ్యగారు...

వ్యవసాయశాఖమంత్రి (శ్రీ పి. తిమ్మారెడ్డి) : ఒక మంత్రిచెప్పినమాట అని ఉదహరించినపుడు సరిగా ఉదహరించవలసి ఉంటుంది. లాభాలు చాలడం లేదని నేను చెప్పలేదు. గిట్టుబాటు ధర అని మాత్రమే చెప్పాను, దానిని సవరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. సుందరయ్య : వారిదృష్టిలో గిట్టుబాటు ధర కావచ్చును. మాకు అర్థమైనది ఏమిటంటే— ఇప్పటికివచ్చిన లాభాలు చాలవు, ఇంకా ఎక్కువ కావాలిఅన్నట్లే అర్థమైనది.

శ్రీ పి. తిమ్మారెడ్డి : అధ్యక్షా, మంత్రిచెప్పినదానినిబట్టి ఈ విధంగా అర్థమైనదని చెప్పవచ్చును, కాని మంత్రిగారు ఈ విధంగా చెప్పారు అని తమకు అర్థమైన విషయాన్ని చెప్పడం భావ్యంకాదు.

శ్రీ పి. సుందరయ్య : శ్రీ సంజీవయ్యగారు చెప్పారు, బస్తాకు రు. 8 ల నుంచి రు. 16 ల వరకు లాభాలు తీసుకుని, ఇంకా చాలక, ఉంటున్నవారు న్యాయమైన కూలీని గ్రామాలలోని వ్యవసాయ కూలీప్రజానీకానికి ఇవ్వడానికి ఏమికష్టం అని. గిట్టుబాటు ధర కాదని ఒక ప్రక్క ఒకమంత్రి చెబుతుంటే, బస్తాకు రు. 8 లు, రు. 16 లు వరకు లాభాలు వేసుకుంటున్నారని మరొక మంత్రిగారు ధైర్యంగా శాసనసభలో చెప్పినందుకు నేను వారిని అభినందిస్తున్నాను. నిజంగా ఈ రోజున ధరలు పెరిగినాయా లేదా అనే విషయమై మంత్రులలో భేదాభిప్రాయం ఉన్నట్లు శాసనసభ వేదికలోనే తెలియడం స్పష్టమైన విషయం, సంతోషకరమైన విషయం. ధాన్యాన్ని పండించే ప్రతి రైతు ఎక్కువధరకు అమ్ముతున్నాడా అంటే లేదు. ఎక్కువధాన్యం అమ్మి విపరీతంగా లాభాలు సంపాదించేవారు మొత్తం జనాభాలో 10% కుమించి ఏ పరిస్థితులలోను ఉండరు. మిగిలిన 90% జనం గ్రామసీమలలో వ్యవసాయ కూలీలుగానో ఇతర వృత్తులలోనో పట్టణాలలో ఉంటూనో పేదలుగా ఉంటూనో ఆహార ధాన్యాన్ని కొనుక్కోవలసినవారే. చిన్నరైతులు పండించిన ధాన్యం వారికే సరిపోతుంది. కొద్దిగా మిగులుతుంది. రైతుల పేరుతో భూస్వాములు, నిలువ వ్యాపారస్థులకోసము ఇంకా ధరలు పెరగాలనే వాదన ఏ రీతిగాను న్యాయం కాదని సంజీవయ్యగారు చెప్పి కనీసం బాగా పంటలు పండేచోట అయినా న్యాయమైన కూలీ రేటును కనీస కూలీ రేటును వ్యవసాయ కూలీ ప్రజానీకానికి వర్తింపచేస్తాము అని చెప్పారు. కాని ఎంతవరకు వర్తింప చేశారు ? ఆంధ్ర ప్రాంతంలో 14 గ్రామాలలో 12 అణాల రేటున వర్తింప చేశారు. నిజామాబాదు జిల్లాలో వర్తింపచేశామని అన్నారు. దానికి సంబంధించిన G. O ను చూస్తే 8 అణాలు కనీస కూలీక్రింద ఏర్పాటు చేశారు. బాగా పంటపండే చోట కూడా 14 అణాలకుమించి లేదు. బాలుర పేరుతో 4 అణాలనుంచి 6 అణాలవరకు పెట్టారు. మనకు తెలుసును, బాలురంటే పేరుకే కాని పని చేయించడంలో పెద్దవారితో సమానంగానే చేయిస్తారని. రాత్రింబగళ్ళు వెట్టి చాకిరీ చేయిస్తుంటారు. వారికి 4 అణాలు కనీస వేతనం నిర్ణయించారు.

పాలేర్లకు నెలకు 10 రు॥ల నుండి 20 రు॥ల వరకు నిర్ణయించటం జరుగుతుంది. అందుచేత సంజీవయ్యగారు చెప్పినదానిని ఈ రోజు అమలు జరపాలని కోరినట్లయితే ఆ వేతనాలు చాలవు. పంటలు పండేస్థలాలలో ఈ నాడు ధరలబట్టి చూచినా, అవసరాన్నిబట్టి చూచినా, కుటుంబములో ఒకడు సంపాదిస్తే ముగ్గురు అనుభవించవలసి ఉంటుంది. కాబట్టి లేబర్ యూనిట్ బట్టి చూచినా రూపాయిన్నరకు ఏ పరిస్థితిలోను తగ్గకుండా ఏర్పాటు చేయవలసి వుంటుంది. ఈ రీతిగా మంత్రిగారు చేయాలని కోరుతున్నాను.

అదేరీతిగా చౌకడిపోలు పెట్టాలి. ధరలు విపరీతంగా పెరిగిపోతున్నప్పుడు 1-0-0, 0-8-0 కూలీలేకుండా వారు ఇబ్బంది పడుతున్నప్పుడు చౌకడిపోలు పెట్టకపోవటం న్యాయంకాదని మంత్రిగారు అన్నారు. చౌకడిపోలు పెట్టినపుడు రాళ్లతో, పనికిమాలిన బియ్యం ఇచ్చి మరల చౌకడిపోలదగ్గరకు రాకుండా వుండేటట్లు చేయకుండా, చౌకడిపోలలో, నిజంగా చౌకగా, రూపాయికి మూడుశేర్ల బియ్యము, అయిదుశేర్ల జొన్నలు చొప్పున ఇచ్చేటట్లు పెట్టినట్ల యితే అది ఉపయోగంగా వుంటుందని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఎంతో ఆవేదనతో, చెబుతున్నాను. ప్రస్తుతం ఆచరణలో ఏమిజరుగుతుందో మరొక పర్యాయం మంత్రిగారు ఆలోచించాలని నేను కోరుతున్నాను.

వ్యవసాయకూలీ ప్రజానీకము, హరిజనులుకాని, వెనుకబడిన కులాల నుండికాని, పైన కులాలనుండి వచ్చినవారుకాని మొత్తానికి వ్యవసాయకూలి చేసుకొని జీవించేవారు ఆంధ్రప్రాంతములో నూటికి 50 వుంది వున్నారు. తెలంగాణాలో నూటికి నలభై మంది వున్నారు. మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో నూటికి 45 మంది వున్నారు. వాళ్ల కుటుంబాలు దాదాపు 30 లక్షలవరకు వున్నవి. ఈనాడు ప్రభుత్వంక్రింద 40 లక్షల ఎకరాల బంజరుభూములున్నవి. 3,600 నికరాదాయం మించినభూమిని భూస్వాములనుండి తీసుకొని, పంచి నట్లయితే భూమిలేని కుటుంబాలకు ఒక ఎకరము మాగాణికాని, లేక అయిదు ఎకరాలు మెట్టగాని, ఇవ్వటానికి వీలువుంటుంది. గవర్నమెంటు ప్రకటించిన సెన్సెస్ లెక్కలు ప్రకారంగా ఈ విధంగా వుంటుందని చెప్పుతున్నాను. అది దొడ్డిదారిని- బినామి 'ట్రాన్స్ఫర్స్' ప్రకారంగా పోనిస్తే సాధ్యం కాదుకాని ఖచ్చితంగా అమలు జరిపితే సాధ్యమవుతుంది. ఆ విధంగా అమలు జరుపుతారా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

ఇండ్ల వసతిగురించి వారు కొన్ని లెక్కలు చెప్పారు. 100 సంవత్సరాల వరకైనా ఈ ఇండ్లవసతి సౌకర్యం కలుగజేయలేమని అన్నారు. నూరేళ్ళ కయినా వస్తే సంతోషమే. నేను 500 సం॥లని లెక్కవేశాను. వారు చెప్పిన లెక్కలప్రకారం దామాషాగా మించనట్టయితే 100 ఏండ్లకయినా సాధ్యం

కాదని చెప్పారు. కేంద్రం డబ్బు యివ్వలేదనో, మాదగ్గర డబ్బులేదనో చెబు తారు. దానిని గురించి ఏమైనా చర్య తీసికొంటారా ? అని అడుగుతున్నాను. 3 ఏండ్లుగా చెపుతున్నాను. ప్రత్యేకంగా చట్టం తీసుకురండి. కాన్‌స్టిట్యూషన్ ప్రకారం చట్టం తెచ్చేదానికి హక్కువుంది. భూస్వాములడిగేటంతధర ఎకరా నికి, 10 వేలు, 5 వేలు కాకుండా నామమాత్రముగా నష్టపరిహారము ఇచ్చి భూమి తీసుకొని ఇండ్ల సౌకర్యాలు కల్పించటానికి కాన్‌స్టిట్యూషన్ 31 సెక్షన్ **amend** చేసిన ప్రకారం చట్టం తీసుకొనిరావచ్చు. కోర్టులను దాటిపోవ టానికి వీలులేదని చెప్పారు. హృదయము పరివర్తన కావాలని మంత్రిగారు చెప్పారు. ఎవరి హృదయం పరివర్తన కావాలి ? 'చేరి' అనేమాట పొరబాటు అన్నారు. అది సరియైనదికాదు. అది అగౌరవపదం అని నిషేధించాలి అన్నారు. హరిజన నగరమనో, లేక హరిజన హర్మ్యాలు అనో పేరుపెడతాను. పేరు పెట్టినంతమాత్రాన ఏమీకాదు. ఈ హరిజన కూపాలన్నింటిని తీసిపారేసి, ఇండ్ల సౌకర్యాలు కల్గించాలంటే మంత్రివర్గ హృదయం పరివర్తనం కావాలి. ఆ విధంగా మంత్రివర్గం హృదయం పరివర్తనం అయి, చట్టం తెచ్చినట్లయితే వెంటనే ఆ సమస్య పరిష్కారమవటానికి వీలుంటుంది. మనదేశంలో స్థలాలు లేకకాదు. మంత్రుల హృదయాల పరివర్తనం కాకనో, భూస్వాములకు భయపడో, వారిని వ్యతిరేకించి నిలబడలేకనో, ఇట్లా చేయటం జరుగుతోంది. ఇప్పటికయినా ఇతరుల హృదయం పరివర్తనం కావాలని అప్పీలు చేయకుండా, ముందు ప్రభుత్వంయొక్క హృదయం పరివర్తనం చేసుకొని ఇండ్లవసతి కలిగించే విధంగా చట్టం తీసుకురావాలని కోరుతున్నాను.

విద్యా వైద్య సౌకర్యాల గురించి క్లుప్తంగా చెప్పవలసి వుంది. వెనుక బడిన జాతులకు ఏమో చేశామన్నారు. హరిజనులగురించి ఒకటి, రెండు విషయ ములు చెప్పవలసి వుంది. అంటరాని తనాన్ని పోగొట్టటానికి చట్టాలు చేశారు అని అంటున్నారు. మహాత్మా గాంధినుండి అనేక సంఘసంస్కర్తలవరకు అంట రానితనం పనికిరాదనే ఆందోళన ప్రచారము సాగించినమాట నిజమే. అయితే అది అమలులోనికి రావాలంటే ఈ చట్టంవల్ల, హృదయ పరివర్తనంవల్ల జరుగు తోందనేది అంత ఆశాజనకంగా లేదు. హరిజనులకు, అంటరానివారికి భూము లిచ్చి వారిని వాళ్ళ కాళ్ళమీద నిలబడేటట్లుచేసి వాళ్ళకు కావలసిన విద్యా వైద్య సౌకర్యాలు కలుగచేసినపుడే ఈ అంటరానితనం ఆచరణలో లేకుండా పోవటానికి వీలుంటుంది. ఈ లోపల ఎన్ని ధర్మోపన్యాసాలు చేసినా, అదే రీతిగా సాగుతుంది. హరిజనులకు విద్యాసౌకర్యాలు కలుగచేశామని ప్రభుత్వము వారు అంటున్నారు. కొంతవరకు చేసినమాట నిజమే. తెలంగాణా లెక్కలు నా దగ్గరలేవుకాని ఆంధ్రప్రాంతంలో, నా దగ్గర వున్న లెక్కలబట్టిచూస్తే, మొత్తం 30,000 మంది కళాశాలలో చదువుతుంటే వారిలో 1,500 మంది

షెడ్యూల్డు కాస్టువారు. ఆంధ్రప్రాంతంలో 100 కి 13½ వున్నప్పుడు; వారిలో 100 కి 5 మంది మాత్రమే కళాశాలలలో వుంటున్నారు. ఉండవలసినదానిలో మూడోవంతు మాత్రమే వుంటున్నారని మంత్రిగారు గుర్తించాలి. యిక హైస్కూల్సులో చూచినట్లయితే 4 వ ఫారం తరువాత 7½% చొప్పున హరిజనులు వుంటున్నారు. ప్రొఫెషనల్ కాలేజీలలో రిజర్వేషన్ బట్టి 100 కి 14 వుండవలసినా, చదువుతున్నవారు నూటికి ఏడుగురు మాత్రమే వుంటున్నారు. టెక్నికల్ స్కూల్సులో కాని లేదా టెక్నికల్ కాలేజీలలో కాని నూటికి 5,7 మించి లేరని చెబుతున్నాము. మనం ఏదోచేస్తున్నాం కాస్తో కూస్తో మెరుగవుతోందంటే సంతృప్తికాదు. అంటరాని తనాన్ని సమూలంగా నాశనం చేయాలంటే ఇతర పై కులస్తులకన్నా, ఇతర వెనుకబడిన కులస్తులకన్నా 'అంటబడే' కులాలకన్నా వీళ్లు ముందుకు రావాలంటే, చదువురావటం కొంత ఆలస్యమైనా, ఎక్కువగా వారు చదువుకొనే సదుపాయాలు కల్పించినప్పుడే సాధ్యం అవుతుంది. ఆ రీతిగా చేసినప్పుడే మంత్రివర్గం తన కర్తవ్యాన్ని నెరవేర్చినట్టవుతుంది.

ఇక గిరిజనుల విషయం వుంది. వారు హరిజనులకంటే పదిరెట్లు వెనుకబడి వున్నారు. గిరిజనుల సంక్షేమం అనే పేరుతో కేంద్రప్రభుత్వం ఇచ్చే డబ్బు రోడ్లక్రింద, చిన్నచిన్న కార్యక్రమముల క్రింద ఖర్చు అవుతోంది కాని, వారి చదువుకొరకు, వారి ఆరోగ్యంకొరకు, అభివృద్ధికొరకు ఇచ్చేది చాలా తక్కువగా వుంది. ఈరోజు యింతకంటే వివరాలకు వెళ్ళదలచుకోలేదు.

భూసంస్కరణల గురించి చాలామంది సోదరులు అన్ని పార్టీలవారు చెప్పారు. ముఖ్యంగా బాధపడే హరిజన M.L.A. లు వాళ్ళ ఆవేదన వెల్లడించారు. ఈ పర్యాయమే కాదు. ప్రతిసంవత్సరము వెల్లడిస్తున్నారు. ఆ ఆవేదన మంత్రివర్గ హృదయానికి పరివర్తనంచేసే దానికి యింకా సరిపోయినట్లుగా కనబడటం లేదు.

కార్మిక డిమాండు తీసి కొందాము. కార్మికులు కోరేది ఏమిటి ? ఈ డిపార్టుమెంటు సక్రమంగా పనిచేస్తున్నదా ? తనకర్తవ్యాన్ని నెరవేరుస్తున్నదా? కార్మికులు మొట్టమొదట కోరేది సెక్యూరిటి ఆఫ్ సర్వీస్. ముందు ఉద్యోగం కావాలి. వున్న ఉద్యోగానికి ప్రమాదం లేకుండా స్థిరత్వం వుండాలి. Trade Union Act ద్వారా Trade Union activitiesలో పాల్గొనే హక్కులు వున్నయి. కాని పాల్గొన్నందుకు విక్టిమైజ్ చేయటం జరుగుతోంది. అది trade union లో పాల్గొన్నారనేపేరు పెట్టకపోయినా trade union కార్యకర్తలందరిని ఏదో ఒక పేరుతో విక్టిమైజు చేయటం జరుగుతోంది. మార్కాపురంలో మోటార్

వర్కర్స్ యూనియన్ పెట్టుకొని, వారు పనిచేసుకొంటే, ఆ యూనియన్ అధ్యక్షుడు యూనియన్‌లో సంబంధం వుండి పనిచేస్తున్నాడని జనాబ్ మస్తాన్ ఖాన్ అనే మోటారు డ్రైవరును తొలగించటం జరిగింది. దానిమీద పిటిషన్ తరువాత పిటిషన్ పెట్టుకొన్నా ప్రభుత్వం అతన్ని చేర్చుకొనేదానికి ఏమీ చర్య తీసుకోవటం లేదు.

అదేవిధముగ విజయవాడలో South Indian Research Laboratories లో పనిచేసేవారు Unions పెట్టుకొని పని చేసే కార్యకర్తలను విక్టిమైజు చేయడం జరిగింది. యూనియన్ కార్యకర్తలను ఆ పదవులలో నుంచి తొలగించడము జరిగితే, దానిమీద పిటిషన్సు పైన పిటిషన్సు ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తూ, ఆఫీసర్ల వద్దకు వెళ్ళినప్పటికినీ, వారిని మరల వారి ఉద్యోగాలలో పెట్టించటానికి ప్రభుత్వము పూనుకోలేదు. ప్రైవేటు పరిశ్రమలలోలాగా పోతున్నది యీ ప్రభుత్వము. విశాఖపట్టణములోని King George Hospital లో పనిచేసేవారు Union Activities జరుపుతున్నారని వారిలో అక్కడ యిదివరకు ఉన్న యూనియన్ కార్యదర్శిని, ఆ హాస్పిటలు నుంచి transfer చేయటానికి పూనుకుంటే దానిమీద సమ్మె రావడము జరిగింది. ఆ సమయములో ఇకముందు ఆ విధముగ చేయమని చెబితే, వారిని తిరిగి తీసుకుంటామని చెప్పి, పనులలోనికి తీసుకుని, మరల కొంత కాలము జరిగిన తరువాత, యీ మధ్యనే వారికి మరల transfer orders పంపించడము జరిగింది. ఈ విధముగ Trade Union కార్యక్రమాలలో పాల్గొంటున్నారని చెప్పి కాకుండా యింకా ఏమైనా వారియందు పొరబాట్లు ఉంటే, అందుకుగాను సంజాయిషీ తీసుకుని ఆ విధముగ చేస్తే అందులో అర్థము ఉన్నది కాని, Trade Union కార్యక్రమాలలో చురుకుగా పనిచేసేవారిని యీ విధముగా transfer లు చేస్తూ బాధించడము జరుగుతూంటే, Trade Unions Act ను ఎందుకు యీ విధముగ ఉల్లంఘింపచేస్తున్నారని అడగవలసి ఉంటుంది. Trade Unions Act ఒక్కటే కాదు. అనేక ప్రైవేటు పరిశ్రమలలోను, ప్రభుత్వ పరిశ్రమలలోను కూడ temporary workers అనే పేరుతో, వారు 3, 4, 5 సం.లుగా పని చేస్తున్నప్పటికినీ, వారిని పర్మనెంటు చేయకుండా, యింకా temporary workers అనే పేరుపెట్టి, సర్వీసుకు ఏ గ్యారంటీకూడా లేకుండ చేయడము కన్పిస్తున్నది. వారి యొక్క సర్వీసు చూస్తే, ఎన్ని సం॥ లు పనిచేసినను, టెంపొరరీ అన్నమాటే. Increments అయినా యిస్తున్నారా అంటే అవి లేవు. పోనీ ప్రావిడెంటు ఫండు అయినా ఉన్నదా అంటే, అది కూడ కనబడదు. వారికి increments యివ్వమని, Provident Fund ఏర్పాట్లు చేయమని కోరితే, మీరు యింకా టెంపొరరీ వర్కర్లు గనుక, మీకు అవి యివ్వటానికి వీలులేదు అని చెబుతున్నారు. మామూలుగ Trade Union Demand క్రింద, ఏ వర్కరు

అయినా ఆరు మాసములు పనిచేస్తే, అతనిని పర్మనెంటు చేయవలసి ఉంటుంది. అట్లా పర్మనెంటు చేయకపోతే, ఇక **Trade Union Demand** అనేది ఎక్కడ ఉన్నది ? రాజమండ్రి పేపరు మిల్సు విషయము తీసుకోండి. అది ప్రభుత్వము యొక్క సంస్థ. ఆ సంస్థ విషయములో **Trade Union** కార్యకర్తలు ఏమి అంటున్నారు ? ఒక సంవత్సరము పనిచేసిన వారిని అయినా పర్మనెంటు చేయండి, అని అడిగితే మేము ఆ విధముగ చేయటానికి వీలులేదు, మూడు సం॥ ల సర్వీసు చేస్తే, అప్పుడు చూస్తాము అని మిల్లు అధికార్లు అంటున్నారు. కాని మూడు సంవత్సరముల సర్వీసు దాటకముందే యింకా పది రోజులో, 15 రోజులో ఉన్నదనగా వారిని ఏదోఒక మిషమీద పనిలోనుంచి తొలగించడము, ఆ స్థానములలో యింకొకరిని వేసి, వారిని మరల టెంపొరరీ వర్కర్సు అని చెప్పడము జరుగుతున్నది. ఈ విధముగ టెంపొరరీ వర్కర్లుగానే వారిని వుంచి, పర్మనెంటు చేయకుండా జరుపుకుంటూ వస్తున్నారు. ఈ విధముగ చేయడమువల్ల వారికి సర్వీసు గ్యారంటీ లేకుండా ఉన్నది. ఎన్ని సంవత్సరాలు పనిచేసినా ప్రావిడెంటుఫండు అయినా లేకపోతున్నది. ఈ విధముగ జరిగేది ఒక్క రాజమండ్రీ పేపరు మిల్సులోనే కాదు. **Highways Department** లోని వర్కర్ల విషయము తీసుకోండి. అక్కడ వారికి కూడ ఏలాంటి **facilities** యివ్వకుండా, పర్మనెంటు చేయకుండా, టెంపొరరీ వర్కర్ల క్రిందనే వుంచి పని జరిపించుకుంటూ ఉండడము మనము చూస్తున్నాము.

అంతే కాకుండా ప్రభుత్వము యీనాడు అనేక ప్రాజెక్టులు కట్టిస్తున్నారు. ఈ ప్రాజెక్టులు కట్టేటప్పుడు యీ వర్కర్లకు యిచ్చేవి అన్నీ బండ పనులే కాదు. కొంత అనుభవము గడించిన తరువాత ఏ వర్కరు అయినా కొంత నేర్పరితనము సంపాదించగలుగుతాడు. కాని ప్రాజెక్టులు అన్నీ ఒకే స్థలములో కట్టము గనుక ఒక ప్రాజెక్టును కట్టి పూర్తిచేసిన తరువాత అక్కడ పనిచేసి అనుభవము, నేర్పరితనము సంపాదించుకున్నవారిని కూడ అంతటితో 'మీరు వెళ్ళిపోయి మీ యిష్టమువచ్చిన పని చూచుకోండి' అని చెప్పి, అంతటితో వారిని విడిచిపెట్టటము ప్రభుత్వానికి తెలుసు. ఇప్పుడు మాచ్ ఖండు వద్ద పని పూర్తికావస్తున్నదని, అందులో పనిచేసినవారిని మీ యిష్టమువచ్చిన పని చూచుకోండి, అని వెళ్ళిపొమ్మని అంటె, యిన్ని సంవత్సరాలు అక్కడ పనిచేసి చివరికి నిరుద్యోగులనుచేసి పంపడము, యికమీదట మీ బాధ్యత మాకేమి లేదు అని ప్రభుత్వం చెప్పడము జరుగుతున్నది. ఆ విధముగ నిరుద్యోగులనుచేసి పంపివేయకుండ, అక్కడ కొంత అనుభవముసంపాదించినవారు గనుక వారందరినీ నాగార్జునసాగర్ వద్దకు పంపడమో, లేకపోతే యింకొకచోటనో, వారికి ప్రభుత్వము పని చూపించవలె గాని, నిరుద్యోగులను చేయడము ధర్మముకాదు. అందులో పనిచేసినవారిని పర్మనెంటు యంప్లాయీస్ క్రింద పరిగణించి యింకొక

ప్రాజెక్టులో వుద్యోగాలుయిస్తే, అప్పుడు నిజముగ కార్మికశాఖ, దానియొక్క కర్తవ్యమును నెరవేరుస్తున్నదని చెప్పవచ్చు గాని, పని ఉన్నప్పుడు చూస్తాము, లేనప్పుడు మీగతి మీదే అని చెప్పేది ప్రభుత్వము అవలంబించవలసిన విధానము కానేకాదు. తరువాత కనీస వేతనాలను గురించి ప్రభుత్వము ఎంతవరకు చేసింది అనేది చూడవలసిఉంటుంది. కనీస వేతనాలకు వచ్చేముందు, యింకా అనేక రకాలుగా పనిలోనుంచితొలగించిన విషయములో ప్రయివేటు యజమానులకు ప్రభుత్వమే యీ దారి చూపిస్తూన్నప్పుడు, యీలాంటి విధానము ప్రయివేటు యజమానులు తేలికగానే అవలంబిస్తున్నారు. గుంటూరు రైస్ మిల్లులలోని కార్మికుల విషయము గురించి యిదివరకు అనేకసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకుని రావడము జరిగింది. ఈ మధ్యనే దానినిగురించి Tribunal కు పంపించారట. Tribunal నుంచి award వస్తూనే, మరల వారందరిని employment లో చేర్పించటానికి ప్రభుత్వము తనచేతకాదని, అనేక కారణాలు చెప్పి కూర్చుంటుందేమో చూడవలసియున్నది. అదేవిధముగ కొత్తవలసలో పిటిషన్సుతరువాత పిటిషన్సు పెట్టారు, అక్కడి కార్యకర్త సత్యాగ్రహముచేసి, ఉపవాసము చేసినప్పటికినీ, ప్రభుత్వానికి మాత్రము నేటివరకూ హృదయపరివర్తన కలుగలేదు.

అంతేకాకుండ కనీసవేతనాల సంగతికి వచ్చేటప్పటికి ప్రభుత్వము నిర్ణయించిన వేతనాలే అన్నిజిల్లాలలోనూ అమలుజరపడములేదు. రాజమండ్రి పేపరుమిల్సులో రోజు ఒకటికి యిచ్చేకనీస వేతనాలు, కొంతమందికి ఎనిమిది అణాలు, కొంతమందికి అయిదు అణాలు అని ఉన్నది. దానిని నెలజీతాలను బట్టి యిస్తున్నారు. పదియిచ్చినను నెలకు 30 రూపాయలకుమించి యివ్వడము లేదు. కొత్తగా ప్రభుత్వోద్యోగులలో నూరురూపాయలు జీతము వచ్చేవారికి ఆరురూపాయలు Dearness allowance యిస్తామని చెప్పినప్పుడు ప్రభుత్వ కార్మికులుకూడ మాకుయిప్పటికే జీతాలుతక్కువగాఉన్నవి, యితరపేపరు మిల్సులోగాని యితరపరిశ్రమలలోగాని, యింకాచుట్టుప్రక్కల పసంస్థలలోగాని చూచినప్పటికినీ, వారికి యిచ్చేజీతాలు తక్కువగాఉన్నవి. గనుక కనీసము యీ D. A, అయినా యివ్వమనికోరితే, అదియివ్వమని నిరాకరిస్తూ, ఆఖరుకు మీరు సమ్మెచేసినప్పుడు ప్రభుత్వమే స్వయముగ Labour Commissioner ద్వారా, అక్కడఉండే మిల్లు మేనేజరుద్వారా మేము తప్పకుండ యిస్తాము, మీరు సమ్మె మానివేయండి అనికోరితే, అదివారు లిఖితపూర్వకముగ యిచ్చిన తరువాత, ఆవిధముగ సమ్మెవిరమించినతరువాత, మూడువారములు జరిగినప్పటికినీ, ఇవ్వలేదు. చివరికి conciliation జరిగినప్పుడు 'యీవిషయము ఇండియా ప్రభుత్వానికి వ్రాశాము, వారుయిస్తే యిస్తాము లేకపోతేలేదు' అని చెప్పారు. దీనినిబట్టి ఒక్కవిషయము గుర్తించాలి. ముందువాగ్దానముచేయడము, తరువాత ఢిల్లీప్రభుత్వముయిస్తే యిస్తామని చెప్పడము, పదోసామెత చెప్పినట్లుగా

పాపాలకల్లా భైరవుడు అని చెప్పినట్లుగా ఢిల్లీప్రభుత్వముమీద త్రోసివేస్తే సరిపోతుందని, అనుకుని, యిప్పుడు ప్రభుత్వానికి డబ్బులేదు ఢిల్లీప్రభుత్వము యిస్తేయిస్తాము అనిచెప్పడము, యిది ఏవిధముగ మార్గదర్శకమో చూడండి. ప్రభుత్వమే యీ విధముగ చేస్తున్నప్పుడు, యితరప్రైవేటు యజమానులకు మాత్రము అది ఎట్లా యివ్వటానికి సాధ్యమవుతుందని చెప్పగలుగుతారు. Highways workers కు యిలాంటి D. A. యివ్వడములేదు. అదేవిధముగ P. W. D., Electricity Departments లోని కొన్నివర్గాల workers కు యింత వరకు యివ్వడములేదు. మనము యిప్పుడు తెలంగాణ ప్రాంతములోనికి వచ్చినప్పుడు అక్కడ legal గా, statutory గా Wage Boards లేకపోవచ్చు. సమ్మె జరిగినప్పుడుమాత్రము, 'మీ కోరికలన్నీ నిర్వర్తింపచేస్తాము'. అని చెప్పటము మాత్రము కన్పిస్తున్నది. పరిశ్రమలకు సంబంధించిన పదమూడు items లోను వారు న్యాయమైన జీతాలు యివ్వమని సూచించినప్పటికినీ, దానిని అమలుజరపటానికి నిరాకరించి, అది పరిశీలించటానికి అని ఒక special Committee ని వేశారు. ఆ కమిటీ ఏప్రియల్ నెలలో తన నివేదికను పంపించిందిఅని మంత్రిగారే చెప్పారు. April నెల వెళ్ళిపోయింది, తరువాత మే నెల, జూన్ నెల వెళ్ళిపోయినవి. ఇప్పుడు జులై నెల కూడ వెళ్ళి పోతున్నది. ఈమూడు నెలలుగా యింకా దానినిగురించి వాయిదా వేయడము, ఏవిధమైన నిర్ణయానికి రాకుండా వాయిదాలపైన వాయిదాలు వేయడము, కనీసము కమిటీలు యిచ్చిన రిపోర్టు అయినా యిక్కడ పెట్టి ప్రకటించటానికి అయినా ప్రభుత్వము తయారుకాకుండా,'దీనిని ఆలోచిస్తున్నాము,ప్రకటిస్తాము' అని చెప్పుతూ కాలయాపనచేస్తూ ఉండడం జరుగుతున్నది. అయితే యిలాంటి ఆలోచనకు ఏదైనా అర్థము ఉన్నదా? ఇంకను ఆలోచిస్తున్నామని చెప్పే బదులు Committe వారు చేసిన recommendation ప్రజలందరి ఎదుట పెట్టితే, యీ విషయములో ప్రభుత్వము చేసే ఆలోచనకు అర్థము ఏమిటో తెలుసుకో గల్గుతారు. న్యాయమైన జీతాలు యివ్వమని వారు recommend చేస్తే అడిగిన కొద్ది జీతము అయినా అదనముగ యివ్వమని అంటే, దానికి వ్యతిరేకముగ పోవటానికి చూస్తూ ఉంటే, అది సరియైన విధానము కాదని చెబుతారని భయపడి, కమిటీ రిపోర్టును ప్రకటించకుండ ఉన్నారేమో తప్ప, ఒకవేళ అది ప్రకటించినప్పటికినీ ఏలాంటి అడ్డంకు కూడా ఉండదు. రిపోర్టును ప్రకటించడము మాత్రమే కాదు మేము కోరేది. అందులో ఉండే recommendations అమలు జరపవలెననే కోరుతున్నాము. అదేవిధముగ హైదరాబాదు సికింద్రాబాదు పట్టణములలో cantonment లో ఉన్న జనాభా అంతా చేరి 1951 వ సం. లో 11 లక్షలకు మించి జనాభా ఉన్నది. ఇటీవల 5, 6 సం.లు అయినతరువాత యింకా జనాభా పెరిగిఉంటుంది. ఈ పట్టణమును 'A' grade పట్టణముగ మార్చినట్లయితే కేంద్ర ప్రభుత్వోద్యోగస్థులకు అయినా కొంత Dearness

Allowance అదనముగ చేయటానికి వీలుంటుందని ఆందోళనచేస్తుంటే, దాన్ని గురించి రాష్ట్రప్రభుత్వము కేంద్రప్రభుత్వముతో ఎంత గట్టిగా వాదించిందో, కేంద్రప్రభుత్వముచేత దానిని ఒప్పించటానికి ఏమి చర్యలు తీసుకున్నదో కూడ తెలియడములేదు.

అహమ్మదాబాద్ నగరంలో 1951 జనాభా లెక్కలప్రకారం జనసంఖ్య 8 లక్షలకన్నా కొంచముతక్కువగానే ఉంటుంది. నాలుగేండ్లనాడే bank award ఇచ్చినటువంటి కమిటీ దానిని 'A' grade city క్రింద బొంబై, ఢిల్లీపట్టణాలతో సమానంగా గుర్తించింది. కాని హైదరాబాద్, సికింద్రాబాద్ పట్టణాల్ని ఇంకా గుర్తించకుండా ఉన్నది. ఒకచోట ఒక సూత్రం ఇంకోచోట ఇంకోసూత్రం అవలంబించడం ఏవిధంగా న్యాయం అవుతుందో మంత్రిగారు జాగ్రత్తగా ఆలోచించి, గట్టిచర్య తీసుకోవాలని కోరుతున్నాను.

Motor Transport Workers ను గురించి Tripartite Committee ని వేయడం జరిగింది. ముగ్గురూ కలుసుకొని ఆ recommendations అంగీకరించి అమలు జరపాలని కూడా చెప్పారు. కాని దానిని మోటారు యజమానులు అమలుజరపడంలేదు. మేము చెప్పేది సలహాయేగాని వాళ్ళు అమలుజరపకపోతే మేము చేయగలిగింది ఏమిలేదని అంటున్నారు. అందరూ అంగీకరించినటువంటి దానిని ప్రైవేటు యజమానులు అమలుజరపడానికి నిరాకరిస్తున్నప్పుడు చట్టం తీసుకవచ్చి అమలు జరిపించేందుకు ప్రభుత్వం ఎందుకు వెనుకా ముందు ఆడుతున్నదో అర్థంకావడంలేదు.

పంచాయతీ బోర్డులలో పెట్టినటువంటి కనీసవేతనాల సంగతి చూడండి. అధిక ధరల allowance లతో కలిసి 1-2-25 రూపాయలకన్నా grade మించకూడదన్నారు. 3వ, 4వ, 5వ grade లకు 40 రూపాయలకు మించకూడదంటే అది కనీసవేతనమవుతుందా! అధిక ధరలు allowance లతో కూడా కలిపి 25 రూపాయలు కనీసవేతనం. ఈరకంగా అక్కడ చేయడం జరుగుతోంది.

మామూలుగా menial labour అంటే, తుడిచేవాళ్ళు, తుడ్రించేనేటటువంటివాళ్ళకు కనీస నెలవేతనం 10 రూపాయలని నిర్ణయం జరిగింది. ధరలు ఎక్కువగా ఉండి, జీవనవ్యయం చాలా ఎక్కువగాఉండే హైదరాబాదు నగరంలో అనేకమంది కార్మికులకు రూపాయికిమించి కనీసవేతనం నిర్ణయించలేదు. ఒక్క రూపాయితో ముగ్గురు ఏవిధంగా బ్రతకగలరో అది ఏరకంగా కనీసవేతనం ఎయిందో ప్రభుత్వము జాగ్రత్తగా ఆలోచించాల్సిఉంటుంది.

ఇక provident fund సమస్య. ప్రభుత్వం రాజమండ్రిలోని Paper millsకు provident fund scheme ను వర్తింపచేయడం సాధ్యంకాదని అంటోంది.

ప్రైవేటు పరిశ్రమలోగాని, ఇంకెక్కడగాని provident fund scheme ను అమలు జరిపేదానికి ఇంతవరకు పూనుకోలేదు.

State Insurance Scheme ను ఈ సంవత్సరం కొన్ని పట్టణాలకు వ్యాపింపచేస్తాము అన్నారు. కార్మికులు ఎక్కువగా ఉన్నపట్టణాలకు, కేంద్రాలకు ఈ scheme ను వర్తింపచేసే ప్రయత్నం ఇంతవరకు జరగలేదు. 1960 నాటి కన్నా అన్నిటికి వర్తింపచేస్తారా అంటే, ఆ సూచనలు కూడా లేదు. ఆంధ్ర ప్రాంతంలో ఏ ఒక్క ప్రదేశానికైనా State Insurance Scheme ను extend చేసేందుకు ప్రభుత్వం ఈ సంవత్సరం ఒక్కదమ్మిడీ కూడా కేటాయించలేదు. State Insurance Scheme ను తెచ్చామనే పేరుతప్పితే వాస్తవానికి అది అమలులో లేకుండా పోతోంది.

కార్మికులు, యజమానులే డబ్బు కడుతున్నప్పటికి ఆ డబ్బును ఇతర purposes కోసం వినియోగిస్తున్నారు, తప్పితే కార్మికులయొక్క బాగోగుల కోసము, State Insurance Scheme ను extend చేసే దానికోసము ప్రభుత్వం ఏమాత్రము పూనుకోవడంలేదు. అది ఏవిధంగాకూడా సమర్థనీయం కాదనే చెప్పాల్సి ఉంటుంది.

Maternity benifit విషయం చూస్తే, 1954 లెక్కలప్రకారం ఆంధ్ర దేశంలో 43 వేలమంది కార్మికస్త్రీలు ఉంటే, 189 మందికి మాత్రమే meternity benifit వచ్చింది. స్త్రీలంతా seasonal labourers కాబట్టి వాళ్ళకు వర్తించదు అని చెపుతున్నారు. మేము 8 ఏండ్ల క్రిందటనే చెప్పాము. "Seasonal labour కు సంబంధించి Meternity Benefit Act ను కొంతవరకు సవరణ చేయవచ్చు" అని. Season లో 150 రోజులు పనిచేసినవారికి కూడా ఇది వర్తింపచేయాలని బీహారులో ఉన్నప్పుడు ఆ రకంగా మనంకూడా ఎందుకు చేయకూడదు? అంతకన్న తక్కువగా మనవాళ్ళు చేస్తున్నట్లయితే వరుసగా రెండేండ్లో, మూడేండ్లో పనిచేస్తే వాళ్ళకు ఈ benifit వచ్చేటట్లు ఒక చట్టం తీసుకొని రావచ్చు అని సూచనచేస్తే దానిని గురించి కార్మిక శాఖామంత్రి గారు ఎటువంటిచర్య తీసుకోలేదు. మేము సూచనచేసికూడా 8 ఏండ్లు అయిపోయింది. చట్టాలు, awards అమలు జరిపేదానికోసం ప్రభుత్వం తీసుకొనేచర్యలు చాల విచిత్రంగా ఉంటున్నాయి. నిన్ననో, మొన్ననో మంత్రి గారు సమాధానం చెపుతూ "ఆంధ్రలో Tribunals ఇచ్చినటువంటి awards ను- కాకినాడలో press workers కు ఇచ్చిన award ను, నర్సపూరు తాలూకాలో మోటారు కార్మికుల కిచ్చి దానిని, సామర్లకోటలో ఒకటి, ఇంకా ఒకటిరెండు అవార్డులను అమలు జరపలేకపోయాము. అమలుజరపమని చెప్పినప్పటికికూడా అమలు జరపడంలేదు." అని చెప్పారు. అమలు జరపనందుకు శిక్ష వేస్తామంటు

న్నారు. శిక్ష అంటే fine. చట్టంప్రకారం 100 రూపాయలకన్న ఎక్కువ fine వేసేదానికి వీలులేదు. ఈ రకంగా awards ను ధిక్కరించేటటువంటి వాళ్ళవద్దనుంచి కార్మికులకు నష్ట పరిహారం ఇప్పించేందుకు తగిన చట్టం ఎందుకు తీసుకురాకూడదు ? కార్మికశాఖకు చేయాల్సినపని చేయకుండా యజమానుల తరఫున, భూస్వాముల తరఫున తెలిగ్గా పోలీసులను పంపించేదానికి అవసరమైతే చట్టాలు తెచ్చేదానికి ప్రభుత్వం సిద్ధంగా వుంటుంది. ఇందాక కళా వెంకటరావుగారు "చూడు ఏమిచేస్తానో; గ్రామఉద్యోగుల సంగతి. మా తడాఖా చూడండి" అని అన్నారు. ఈ రకంగా బెదిరించేదానికి సాధ్యమవుతుంది. "ప్రభుత్వానికి ఆశక్తి ఉన్నదా ?" అంటే, ఉన్నది. సైన్యం ఉన్నది. పోలీసులు ఉన్నారు, కనుక బెదిరించేరీతిగా కాకుండా కార్మికులతరఫున చేస్తున్నప్పుడు కార్మికులకు హక్కులు కావలసినప్పుడు ప్రభుత్వము చేయవలసిన రీతిగా చేయడంలేదని మాత్రం చెప్పాల్సి వుంటుంది. Conceliation proceedings వచ్చినపుడు సంవత్సరాల కొలది గడవిపోతోంది. National Tobacoo Corporation విషయంలో 2½ సంవత్సరాలుగా conceliation సమస్య జరుగుతూనేఉన్నది. ఇంతవరకు దానిని గురించి ఇదమిద్ధమని తేలలేదు.

ఫ్యాక్టరీలలో inspections సంవత్సరం సంవత్సరం తగ్గుతూ ఉన్నాయి. "నా దగ్గర ఉన్న లెక్కల ప్రకారం ఆంధ్రప్రాంతానికి సంబంధించి 1954 లో 54 ఫ్యాక్టరీలు inspect చేయలేకపోయాము. 1955 లో 284 ఫ్యాక్టరీలు inspect చేయలేకపోయాము. 1956 లో 363 ఫ్యాక్టరీలు inspect చేయలేకపోయాము" అని అన్నారు. రిపోర్టు హైదరాబాద్ రాష్ట్రమంతకు చెందిన లెక్కలతో కూడుకొన్నది కాబట్టి ప్రత్యేకంగా తెలంగాణాకు సంబంధించిన లెక్కలు దొరకలేదు. కాని 1956 వ సంవత్సరం లెక్కలు చూచినట్లయితే 970 ఫ్యాక్టరీలకు 500 ఫ్యాక్టరీలను inspect చేయలేదు. ఫ్యాక్టరీ చట్టాలు ఉన్నాయి. కార్మిక సంరక్షణ చట్టాలు ఉన్నాయి. వాటిని అమలుజరిపేదానికి, కనీసం inspect చేసేదానికైనా ప్రయత్నించడంలేదు. సంవత్సరానికి ఒకపర్యాయము వెళ్ళి చూచినంత మాత్రాన ఈ లోపల ఎన్నోపర్యాయాలు చట్టాన్ని ధిక్కరించిన వాళ్ళను శిక్షించేపద్ధతి ఏమిఉంటుంది ? ఒకప్రక్కన inspections తగ్గుతున్నాయి. రెండోప్రక్కన accidents పెరుగుతున్నాయి. ఆంధ్రప్రాంతానికి సంబంధించిన వివరాలను చూచినట్లయితే 1954 లో 7 fatal accidents అంటే— మరణాలతోకూడుకొన్నటువంటివి జరిగాయి. Non-fatal accidents అంటే— చావు కాకుండా పూర్తిగా మంచంమీద పడినటువంటివి, ఇంకా ఇతర ప్రమాదాలు మొత్తం 880 ఉన్నాయి. 1956 లో చావులతో కూడిన ప్రమాదాలు 18 జరిగినాయి. ఇతర ప్రమాదాలు 1241 జరిగినాయి.

ఈ విధంగా inspections తక్కువ అవుతున్నాయి. కార్మికులకు సౌకర్యాలు తక్కువవుతున్నాయి. ప్రమాదాలు మాత్రం ఎక్కువ అవుతున్నాయి. దానికి ప్రభుత్వ staff సరిపోకపోతే Trade Unions కు కూడా పరిశీలించే హక్కు ఇవ్వమని పదేపదే కోరుతున్నాను. కాని ప్రభుత్వం దానిని వినిపించుకోకుండా ఉన్నది.

ప్రభుత్వంవారు వీటన్నింతోబాటు Labour Advisory Committee, Minimum Wages Advisory Boards, Employment Exchange Advisory Boards - వీటిని త్వరగా ఏర్పాటు చేసి వాటిద్వారా కార్మిక సమస్యలను పరిష్కరించడానికి, వారి కష్టాలను కొంతవరకైనా తీర్చడానికి పూనుకోవాలని చెబితే "ఆలోచిస్తున్నాము, మొన్ననేకదా ఆంధ్ర ప్రదేశ్ వచ్చినది, పాత ఆంధ్రలో కొంతవుంది, పాత తెలంగాణాలో కొంతవుంది, ఈ రెండింటినీ సమ్మిళితం చేసేటప్పటికి ఆలస్యం జరుగుతుంది" అంటున్నారేకాని అత్యవసరమైన సమస్యలు వచ్చినప్పుడు వెనువెంటనే తగిన చర్యలు తీసికొనుట లేదు. ఇట్లా ఆలస్యం చేయడాన్ని బట్టి కార్మికులమీద ప్రభుత్వానికి దయలేదని తెలుస్తున్నది. కార్మిక సంఘాలు ఏదో తంటాలు పడతాయనే భావం వుండబట్టి యిది యిట్లా జరుగుతున్నది. కార్మికుల సమస్యల విషయమై నేను కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పాను. కార్మికులకు ఇండ్ల సౌకర్యాలు కలుగజేయడానికి "మా దగ్గర డబ్బు లే"దంటారు ప్రభుత్వంవారు. "కేంద్ర ప్రభుత్వంవారు subsidy యిస్తామంటున్నారు. అది యజమానుల యొక్క యిష్టా యిష్టాలపై ఆధారపడి ఉంటుంది. మేము చేయగలిగింది ఏమీ లేదు" అని మంత్రిగారు చెప్పడం జరుగుతున్నది. గ్రామ సీమలోనున్న కార్మికులను గురించి చాల మంది చెప్పారు. నేను కూడ ఇదివరకు మనవి చేశాను. పట్టణాలలో నున్న కార్మికుల విషయం వచ్చినప్పుడు కూడ వారి కష్ట సుఖాలను గురించి ఆలోచించి పని చేయడం లేదు. ఈవిధంగా సాగినంత కాలం కార్మిక లోకంలో సామరస్యం వచ్చి, వారు ఉత్పత్తిని ఎక్కువ చేయడానికి ప్రయత్నిస్తారనీ, ఎక్కువగా ఉత్పత్తి చేస్తారనీ అనుకోడం చాలా పొరపాటు. ఇదేరకంగా కార్మికులు తినడానికి కడుపునిండా తిండి లేకుండా ఏదో కొన ఊపిరితో బ్రతికేటట్లు చేసినట్లయితే వారు చేసే పనికూడా అమాత్రంగానే ఉంటుంది. కళా వెంకటరావుగారు గ్రామోద్యోగులను బెదిరించినట్లుగా కార్మిక మంత్రిగారు కార్మికులను కూడా బెదిరిస్తామనవచ్చు. జైళ్లకు పంపవచ్చు. ఏమి చేసినా చేయగలరు, కాని ఉత్పత్తి పెరగడం మాత్రం అసంభవమే అవుతుంది. కార్మిక సంఘాలన్నీ కూడ దేశాభివృద్ధికొరకు సర్వ విధాలా తోడ్పడి పని చేస్తున్నారు. ఇట్లా కడుపులో కాలుతున్నంతసేపూ ఎక్కువగా పని చేయడం సాధ్యంకాదు. ఎక్కువ పని చేయమని మనం వారికి చెప్పడం సాధ్యంకాదు, చెప్పినా వినిపించుకొనే

వారూ ఉండరు. ఈ విషయం మంత్రిగారికి మనవి చేస్తున్నాను. దీనిని గురించి ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకొంటుందని ఆశిస్తూ నేను ముగిస్తున్నాను.

డి. సంజీవయ్య : అధ్యక్షా ! ఈ రెండు పద్దులమీద రెండు రోజులుగా జరిగిన చర్చలలో గౌ. సభ్యులు 35 మంది పాల్గొన్నారు. వేమయ్యగారితో చర్చ ప్రారంభమయి కూర్మయ్యగారితోసహా సుందరయ్యగారితో అంతమైంది. నేను వీటిని ప్రతిపాదించిన సందర్భంలో ప్రప్రథమంగా చేసిన సూచనలన్నింటినీ దృష్టిలో పెట్టుకొని వాటిని విమర్శించడమే కాకుండా, నిర్మాణాత్మకమైన సూచనలు, సలహాలు ప్రభుత్వానికి చెప్పారు. వారందరికీ నేను ధన్యవాదా లర్పిస్తున్నాను. గౌ. సభ్యులు అనేకసూచనలు చేశారు, సలహాలు చెప్పారు. ఈ సూచనలు, సలహాలు ఎంతవరకూ ఆచరణయోగ్యము అనేటువంటి విషయాన్ని పరిశీలనచేసినతరువాతగాని చెప్పడం సాధ్యంకాదు. ఈ సూచనలన్నీ సమగ్రంగా పరిశీలింపబడతాయి. వీటిలో ఏది ముందుగా చేయాలి. ఏది వెనుక చేయాలి అనే విషయాన్ని ఆలోచించుకోవలసిన అగత్యం ఉన్నది. ప్రభుత్వం ఏదైనా కార్యక్రమాన్ని రూపొందించేటప్పుడు అందులో అత్యవసరమైనదేది, మొట్ట మొదటగా తలపెట్టవలసిన కార్యక్రమమేమిటి, ఆ తరువాత నిదానంగా, తాపీగా, కొంచెం ఆలస్యంగా చేయవలసిన కార్యక్రమం ఏమిటి అని నిర్ణ యించుకొన్న తరువాతనే కార్యక్రమాన్ని అమలు చేస్తుంది. కాని అన్ని కార్యక్రమాలూ, ఒకేసారి, ఒకక్షణంలో ప్రారంభించడం ఈ ప్రభుత్వానికి సాధ్యంకాదు. మరే ప్రభుత్వానికి కూడా సాధ్యంకాదని మాత్రం సభ్యులకు వినయపూర్వకంగా విన్నవిస్తున్నాను.

కార్మిక సంఘాలను గురించి విశేషంగా విమర్శలు వచ్చినాయి. వీటి conciliation లో ఆలస్యం జరుగుతున్నదంటున్నారు. ఆలస్యం జరుగుతున్న మాట వాస్తవమే. కార్యక్రమాన్ని త్వరితగతిని నడపడానికి రాజీప్రయత్నా లలో జరిగే విలంబనను లేకుండాచేయడానికి ప్రభుత్వం సర్వవిధాలా కృషి చేస్తుందని నేను మనవి చేస్తున్నాను. Case ఏదయినా Industrial Tribunal కు వెళ్ళి, Tribunal award యిచ్చిన తరువాత ఆ award ను implement చేసే సందర్భంలోకూడా ప్రభుత్వం సరైన శ్రద్ధ చూపడంలేదు అనే విమర్శ సరై నటువంటిది కాదని నేను మనవిచేస్తున్నాను. దాదాపు 10 కేసుల సందర్భంలో మేనేజిమెంటుపై prosecution పెట్టి వారిమీద కఠినమైన చర్యలు తీసికొంటు న్నాము. అంతేకాదు, ఈపట్టణంలో ఉండే Taj Glass Factory management మీదనే prosecution పెట్టినాము. కరీంనగర్ జిల్లాలోని పెద్దపల్లె అనే పట్టణ ములో ఒక యజమాని తన కార్మికులకు ఇవ్వవలసిన 18 వేల రూపాయలు యివ్వకపోతే, అది award పూర్వకంగా వచ్చినకారణంచేత ఇవ్వవలసిన ధనా న్నివ్వకపోతే prosecution పెట్టడమే కాకుండా Revenue Recovery Act

క్రింద ఆ 18 వేల రూపాయలు ఖచ్చితంగా వసూలుచేసి కార్మికులకు యివ్వాలని కలెక్టరుకు ఉత్తరువులు ఇచ్చినాము. ఇదేకాదు, ఈ విధంగా అనేకచోట్ల అనేక మేనేజమెంటులమీద ఖచ్చితమైన, కఠినమైన చర్యలు తీసుకొంటున్నాము. వారిపై ప్రభుత్వానికున్న అధికారాలన్నింటిని సద్వినియోగం చేస్తున్నాము. కార్మికులయొక్క సంక్షేమంకోసమై ప్రభుత్వం ఏమీ శ్రద్ధచూపడంలేదు అనే విమర్శను మాత్రం నేను ఒప్పుకోను.

శ్రీ పి. సత్యనారాయణ (సామర్లకోట) : సామర్లకోట award 8 మాసాల నుంచి అమలు జరగడంలేదు.

శ్రీ డి. సంజీవయ్య : సామర్లకోట award విషయము ఒక రోజున ప్రశ్నోత్తరాల సమయంలో వచ్చింది. ఆ రోజుననే మనవి చేశాను. Labour Commissioner, మిగతా ఉద్యోగస్థులు రాజీప్రయత్నాలు చేయడానికి ప్రయత్నాలు చేసినారు. కాని రాజీప్రయత్నం విఫలమైనది. విఫలమైన తరువాత ప్రాసిక్యూషనే శరణ్యం. అందువల్ల prosecute చేస్తున్నాము. ఈ విషయంలో ఇంతకంటె చేయవలసినదేమీ లేదని మనవిచేస్తున్నాను. యజమానులపై ప్రాసిక్యూషన్ పెట్టి, కేసులు పెట్టి వారిని జైళ్ళకు పంపించినంత మాత్రాన కార్మికులకు కలిగే లాభమేమిటని నేను ప్రశ్నిస్తున్నాను. ఈనాడు కార్మిక సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కార్మికుల, యజమానుల మధ్య సామరస్యాన్ని సమకూర్చి వారికీ, వీరికీ సరైన సంబంధ బాంధవ్యాలను ఏర్పాటు చేసి అందరూ భాగస్వాములుగా ఉండాలనే విషయాన్ని వారి దృష్టికి తీసుకురావాలి. అప్పుడే దేశంలో ఉత్పత్తి పెరుగుతుంది. కార్మికుల సంక్షేమం జరుగుతుంది. యజమానులకు కూడా లాభాలు రావడానికి అవకాశాలుంటాయి. యజమానుల మీద ప్రాసిక్యూషన్ పెట్టి వారిని జైళ్ళకు పంపించినంతమాత్రాన దేశానికి గాని, కార్మికులకుగాని లాభంకల్గుతుందని నేను అనుకోవడం లేదు.

శ్రీ టి. ఆంజయ్య (ఆరమూరు) : Workers (కార్మికుల) ను జైళ్ళకు పంపించడంవల్ల లాభము కల్గుతుందా ? ఒక్కసారైనా యజమానులను జైళ్ళకు పంపిస్తే ప్రభుత్వపాలసీ మంచిదిగా వుంటుంది.

శ్రీ డి. సంజీవయ్య : Workers ను జైళ్ళకు పంపించినట్లు నాకు జ్ఞాపకం లేదు. యజమానులకూ కార్మికులకూమధ్య వివాదం వచ్చినప్పుడు ఆ కారణాన్ని పురస్కరించుకొని కార్మికులను జైళ్ళకు పంపించినట్లు నాకు జ్ఞాపకం లేదు. కాని, కార్మికులు వారి విధ్యుక్తధర్మాన్ని విస్మరించి సరైన మార్గంలో కాకుండా, తప్పుదారిన, పెడమార్గాల నవలంబించినట్లయితే ప్రభుత్వం తప్పకుండా వారిమీద కేసులు పెడుతుంది, జైళ్ళకు పంపుతుంది.

వారికి తగిన శిక్షలు వేసేటట్లు చేస్తుంది. అదే ప్రభుత్వం యొక్క విధ్యుక్త ధర్మమని చెబుతున్నాను.

శ్రీ పి. సుందరయ్య : ప్రభుత్వం యిచ్చే awards నన్నింటిని ధిక్కరించే యజమానులపై దయాదాక్షిణ్యాలు చూపడం, కార్మికులవిషయం వచ్చేటప్పటికి వీరిపై కఠినచర్యలు తీసుకోవడం, ప్రభుత్వం యొక్క విధానం అనుకోవలసి ఉంటుందా ?

శ్రీ డి. సంజీవయ్య : యజమానులయినా, కార్మికులయినా, మరి యితరు లెవరైనా గాని అక్రమప్రవర్తనలో ఉన్నట్లయితే, వారు అవలంబించే పద్ధతులు సరైనవి కాకుంటే, అవి దేశశాంతికి భంగం కలిగించేవిగా ఉన్నట్లయితే, దేశాభివృద్ధికోసం దోహదం యిచ్చేవి కాకపోతే, కఠినచర్యలు తీసుకోవలసిన అగత్యం, బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఇంతవరకూ యజమానులపైన ఎక్కడైనా ఒక్కచర్య తీసుకున్నారా ? తీసుకోకపోతే, ఆ యజమానులు న్యాయముగా సంచరిస్తున్నారని అర్థమా ?

శ్రీ డి. సంజీవయ్య : శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఇప్పుడే శాసనసభా భవనంలో ప్రవేశించినట్లున్నారు. మొదటినుంచీ వారు ఇక్కడ ఉన్నట్లయితే ఈ ప్రశ్నకు తావు వుండేదికాదనుకొంటున్నాను. ఈ సందర్భములో నేను యజమానులకూ, కార్మికులకూ కూడ "సరైన మార్గంలో నడవండి" అని హెచ్చరిక చేస్తున్నాను. యజమానులు అధిక లాభాలను సంపాదిస్తున్నారని కార్మికసంఘాలవారు చెబుతున్నారు. ఒకచోట నాకు ఒకవిషయం తెలిసింది. కార్మికులకు సంవత్సరానికి యిస్తుండే జీతం 9 లక్షలు అయితే, అక్కడవుండే గుమాస్తాలకూ, supervisory staff కూ 28 లక్షల రూపాయలు ఇస్తున్నారని తెలిసింది. ఇది ఏమి న్యాయం, ఏమి ధర్మం ? నిజంగా కష్టపడి, చెమటోడ్చి, రెక్కలు విరిగేటట్లు, ఉదయంనుంచి, సాయంత్రంవరకూ కష్టపడి పనిచేసేవారికి 9 లక్షలూ, ఊరికే పంకాలక్రింద సోఫాలలోనూ, కుర్చీలలోనూ కూర్చొని కాగితాలు వ్రాసుకొనేవారికి 28 లక్షలు యివ్వడం న్యాయం కాదనినేనుకూడా అనుకొంటున్నాను. ఈ విషయం నా దృష్టికి వచ్చింది. ఏ చర్యలు తీసుకోవాలి ; ఏ చట్టం క్రింద ఎంత అధికారంఉంది ; ప్రభుత్వానికి Labour Commissioner గారికి, Factory Chief Engineer గారికి ఏమి అధికారాలున్నవో ఆలోచనచేయాలి. అధికారంలో అక్రమమని చెప్పబడుతున్న విషయాన్ని సక్రమంగా చేయడానికి ప్రయత్నిస్తామని మనవిచేస్తున్నాను. అంతేకాదు, యజమానులు ఒక చిన్న విషయాన్ని గుర్తించాలి. కార్మికరంగంలో కృషిచేసి, పరిశ్రమరంగంలో కూడా అశేషమైన అనుభవాన్ని గడించిన పెద్దలుచెప్పిన ఒక

చిన్న వాక్యం ఉంది. "The best pay master, is the best profit earner" అని. ఎవరయితే ఎక్కువ జీతాలు కార్మికులకు యిస్తారో, వారు అధికలాభాలు సంపాదించగలుగుతారు. కార్మికులు సంతృప్తికరంగా ఉన్నట్లయితే, వారికి యిచ్చే జీతాలవల్ల కడుపునిండా అన్నందొరుకుతుంటే, అప్పుడే వారు హృదయ పూర్వకంగా పనిచేస్తారు. చాలీచాలని జీతాలు యిస్తుంటే 8 గం.లు పనిచేసినా 4 గం. లలో ఎంతపని చేస్తారో అంతవరకే చేయగలుగుతారు. మనస్సులో అసంతృప్తి, ఆకలిబాధ ఉంటాయి - యింకా ఎన్నో బాధలు యిటువంటివే ఉంటాయి. కనుక అటువంటి బాధలు కార్మికులకు ఎప్పుడైతే యజమానులు లేకుండా చేస్తారో, కార్మికులు కూడా సరియైన పద్ధతిలో పనిచేయడానికి ప్రయత్నిస్తారు. వీరు సరిగా పనిచేసినట్లయితే యజమానులకు అధిక లాభాలు వస్తాయి. ఈ సందర్భంలో యింకొక చిన్న విషయము మనవిచేయవలసిన అగత్యం ఉంది. కార్మికవర్గంలో జన్మించి కార్మికులలో ఒకరుకాకుండా కష్టంయేమిటో తెలియకుండా, ప్రతిపక్ష సభ్యులు చెప్పినట్లు సోఫాల్లో, ఫాన్‌ల క్రింద కూర్చొని హాయిగా కాలాన్నిగడిపేవారు, వినోదాలతోను, విహారాల తోను వుండేవారు కార్మికనాయకులు అవుతూ, కార్మికులను కొన్నిచోట్ల పెడదారిని పెడుతున్నారు. ఇది మాత్రం చాలా శోచనీయమైన విషయం. ఈవిధంగా జరుగకుండా చేయవలసియున్నది. ఇందుకుగాను, కార్మికవర్గ నాయకులే గాక, కార్మికవర్గంలో ఉండే అందరూ సర్వవిధాలుగా తోడ్పడవలసి యున్నది. ప్రభుత్వం తరఫున కూడా వారికి ఏవిధంగానైనా సహాయం చేయడానికి అవకాశం వుంటే, దాన్ని పరిశీలించి, అటువంటి సహాయం కూడా కల్పించడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది.

ఇక రాజమండ్రి పేపర్ మిల్ సంగతి, మార్కాపురం మోటారు కార్మికుల సమాచారంకూడా చెప్పారు. అంతేగాకుండా యివన్ని చాలా detailed గా శ్రీ సుందరయ్యగారు చెప్పారు.

శ్రీ పి. సుందరయ్య : అవన్నీ ఉదాహరణకు చెప్పాను, point స్పష్టం చేయటం కోసం. అదంతా పూర్తి list కాదు.

శ్రీ డి. సంజీవయ్య : అదే నేను చెప్పినట్లుగా ఉదాహరణగా చెప్పారు. "Taj Glass Factory management మీద ప్రాసిక్యూషన్ పెట్టాము. లేక కరీంనగర్‌లో యింకొకాయన మీద కలెక్టరు నోటీసు యిచ్చి రికవరీచేశారు. చాలా ప్రాసిక్యూషన్సు పెట్టాం, చాలా రికవరీస్ చేశాం" యివన్ని నేనూ అలాగే ఉదాహరణగా చెప్పాను. తరువాత రాజమండ్రి పేపర్ మిల్లులో మొట్టమొదట D. A., యిస్తానన్నారనీ,అందువలన మొదటఅనుకున్న strike ను విరమించి, పని ప్రారంభించారని, అది వ్రాతమూలకంగా యిచ్చారని చెబుతున్నారు. అదినిజమే

అయివుండవచ్చు. యిప్పుడు ఆ 6 రూ॥లు యివ్వలేదని చెబుతున్నారు. ఈ 6 రూ॥లు హెచ్చించే సందర్భంలో ఇందుకుగాను కేంద్రప్రభుత్వంనుంచి కొంత సహాయం వస్తుందనే ఆశతో యిదిమనం హెచ్చించాం, కాని రాజమండ్రి పేపర్ మిల్‌లో పనిచేసే కార్మికులకు యిదివర్తించదు. ఈ విషయం కేంద్ర ప్రభుత్వం చెబుతున్నప్పుడు, రాష్ట్రప్రభుత్వం దాన్నిభరించేస్థితిలో లేనప్పుడు ఏమిచేయాలో శ్రీ సుందరయ్యగారు ఒకసలహాయిస్తే బాగుంటుంది అనుకొం టున్నాను. ఇంకా అనేకవిషయాలు ఉన్నవి.

శ్రీ జి. వెంకటస్వామి (సిరుపూరు - రిజర్వుడు) :Point of information Sir, ఇప్పుడు మంత్రిగారు 6 రూ॥ల విషయంగురించి చెప్పారు. అగ్రికల్చర్ డిపార్టుమెంటు, తదితర డిపార్టుమెంట్సులో పనిచేసే కార్మికులకుకూడా 6 రూ॥లు యివ్వడంలేదు. అందుకేదైనా మంత్రిగారు ప్రయత్నంచేస్తారా ?

శ్రీ డి. సంజీవయ్య : గౌరవసభ్యులు ఒకసారి నన్నుకలుసుకొని ఆ విషయంచెప్పారు. నేను తిమ్మారెడ్డిగారితోను, యితరులతోను కలసిమాట్లాడి నాను. ప్రయత్నాలు జరుగుతున్నవి.

అంతేకాకుండా బలిదియా సహకార యూనియన్ అని ఈ ఊరిలో ఒకటియున్నది. పాకీ పనిచేసేవారు, వీధులు ఊడ్చేవారు, చాలాతక్కువ జీతాలు పుచ్చుకొనేవారు అందులో ఉన్నారు. వారికికూడా 6 రూ॥లు యివ్వడంలేదని చెప్పారు, అది పరిశీలనచేస్తున్నాం. ఈతక్కువజీతాలవారికే ముందుసహాయం చేయవలెనని ప్రభుత్వ ఉద్దేశం. నేను ఈ బల్దియా సహకార యూనియన్‌కు ఒకసారివెళ్లాను. వారు "100 రూ॥లు తీసుకొనేవారికి 106 రూ॥లు యిస్తున్నారు. 94 రూ॥లు తీసుకొనేవారికి 6 రు॥లు ఎక్కువ చేసి. 100 రు॥లు యిస్తున్నారు, మాకుమాత్రం అదివర్తింపజేయడంలేదని" చెప్పారు. నిజమే. ఎంతో నికృష్టమైన జీవితంగడుపుతూ వున్నారు. పెద్దపెద్ద పట్టణాలలో, మేడల్లో నివసించేవారు ఆరోగ్యంగా వుండాలంటే, ఈపాకీవారు చాలా అవసరం,

[*Mr. Speaker in the Chair*]

నగరపారిశుధ్యానికి వారు అత్యవసరం. అటువంటివారిలో 80 రూ॥లు తీసుకొంటున్నవారికి 86 రు॥లు యివ్వవలెను. వారివిషయంగురించి నేను స్థానిక స్వపరిపాలనాశాఖా మాత్యులు బ్రహ్మానందరెడ్డిగారితో మాట్లాడినాను. ఈవిషయం ప్రభుత్వపరిశీలనలో యున్నది. త్వరలోనే ఒకనిర్ణయం తీసుకోగల మనే ఆశ నాకు ఉన్నది.

ఇంకా labour కు సంబంధించిన అనేకవిషయాలు అనేకమంది సభ్యులు చెప్పారు. ఈ "స్టేట్ ఎంప్లాయిస్ యిన్స్యూరెన్సు స్కీము" వల్ల ప్రస్తుతం

అమల్లోఉన్న పట్టణాలలో 35 వేల మందికి లాభంకలుగుతున్నది. ఈ సంవత్సరం యింకా 56 పట్టణాలలో ప్రవేశపెట్టినట్లయితే యింకా 14 వేలమంది కార్మికులకు దీనివల్ల లాభంకలుగుతుంది. కాని ధనాభావంచేత దానిని విరమించాలి.

శ్రీ పి. సుందరయ్య : ఇప్పుడు State Insurance Corporation లో మన ప్రాంతాన్నుంచి వెళ్ళిన దానిలోనుంచి, అక్కడ వున్ననిల్వనుబట్టి extend చేయడానికి ఏమాత్రం వీలులేదా ?

